ఉపనిషద్వ్యాం రత్నావళి

3828

199

శ్రీరస్తు.

శ్రీసద్గురవేనమః.

శ్రీరామచంద్ర హనుమంత సంవాదరూపంబగు

ఉపనిషత్సార రత్నావళి.

తాత్పర్యసహితము, వేదాంతగ్రంథము.

Vakulabharan Paradesi

ఇది,

శ్రీమాన్ పాకల. శేషాచలాహ్వయ సద్గురు

ప్రియశిష్యులగు,

అపరోక్షానుభవి - వకుళాభరణ పరదేశి

వారిచే రచింపంబడి, 38163

చెన్నపట్టణం

బ్రాహ్మో ఆర్ఫన్ అసైలం ముద్రాక్షరశాలలో

1896 - సంవత్సరం.

మొదటి కూర్పు 1000 కాపీలు.

ముద్రింపంబడి

ఆల్ రైట్సు రిజస్టరు చేయబడి

ప్రకటింపంబడియె.

MADRAS.
THE BRAHMO ORPHAN ASYLUM PRESS
1896.
First Edition 1000 Copies.

దీనివెల ౮ - అణాలు.

శ్రీ

వేదాంతగ్రంథములు.

ప్రకటనపత్రిక.

౧. సచ్చిదానందబోధామృతము అను రాజహంస పరమహంస సంవాదము. ఇది శ్రీభాగవతమునందలి పింగళా యను వేశ్యామణి చరిత్ర. ఇది మిగుల ఆశ్చర్యకరమైనది, వచనకావ్యము. ఇందు శృంగారరసము, భక్తి, వైరాగ్యయోగ, జ్ఞానమార్గంబులు విశదముగాచెప్పబడియున్నది. దీనివెల ౮ - అణాలు, పోష్టేజిచార్జి ౧ - అణా.

౨. పరమాత్మలక్షణబోధిని- టీకాతాత్పర్యసహిత పద్యకావ్యము, ఇందు పరబ్రహ్మమునకుగల సత్యజ్ఞానానందాది ౧౦౮ - లక్షణములు చెప్పబడియున్నవి దీనివెల ౬ - అణాలు పోష్టేజిచార్జి ౧ - అణా

౩ బ్రహ్మజ్ఞాన[illegible] సుగుణాకరమహారాజా చరిత్ర-వచనకావ్యము. ఇది అతివినోదముగానుండును. ఇందు భార్యబిడ్డలను విడిచిపెట్టి కాషాయవస్త్రములు ధరించు బాహ్యసన్యాసముకంటె మనస్సన్యాసమే గొప్పగాచెప్పబడియున్నది. దీనివెల ౬ - అణాలు పోష్టేజిచార్జి ½ - అణా.

౪. ఉపనిషత్సారరత్నావళియను శ్రీరామచంద్రహనుమంత సంవాదము, వేదాంతము. ఇందులో అనేక ఉపనిషత్తులు తాత్పర్యతోడ చేర్చియున్నవి. దీనివెల ౮-అణాలు పోష్టేజిచార్జి ½-అణా

౫. శ్రీవేంకటశైలనాయక శతకము. దీనివెల పోష్టేజితో ౨ - అణాలు.

☞ మావద్దనుండు ఈరిజిష్టరుడు గ్రంథములున్ను, ఇంకా తమకు కావలసిన వేరే ఇతరులగ్రంథములున్ను మాకువ్రాసిన వాల్యూపేయబిల్ పోష్టుద్వారా పంపుచున్నాము.

ఇట్లు, గ్రంథకర్త,

☞ అపరోక్షానుభవి - వకుళాభరణ పరదేశి.

(౭౭) నెంబరు గల గృహము, ముల్లాసాహేబు వీధి,

పెద్దనాయనిపేట, చెన్నపట్టణం.

విషయసూచిక.

శుద్ధపత్రిక.

పుట.	పఙ్క్తి.	తప్పులు	ఒప్పులు.
౧	౧౧	శ్యామంగం,	శ్యామాంగం.
౧	౧౨	సుసరయీతీరే,	సుసరయూతీరే.
౧౧	౧౪	గిరిగాచనం,	గిరికాంచనం.
౧౯	౮	మృతస్సమృత్యుః,	మృతోస్సమృత్యుః.
౩౫	౨౭	సంబధమగు,	సంబంధమగు.
౪౮	౧౪	ఎరుగుచు,	ఎగురుచు.

ఓం.

"సర్వంఖల్విదం బ్రహ్మ"

అవతారిక.

శ్లో॥ ఆత్మానాత్మా-వివేకేన-పునస్సంసార-నిర్వృతిః । తద్వినా-జన్మకోట్యాపి-బంధచ్ఛేదో-నసిధ్యతి ॥ అనునట్లు ఆత్మానాత్మా వివేకము లేనివారు కోటిజన్మములకైనను మోక్షము చెందజాలరు కాబట్టి (అంతస్థమాత్మాన-మజంనదృష్ట్వా-భ్రమంతి-మూఢా-గిరిగహ్వరేషు) అనునట్లు ఈశరీరమిట్టిదనియు ఈశరీరమునందుండు ఆత్మను ఇట్టిదనియు విచారించి (అయమాత్మా-బ్రహ్మ, ఆత్మా-నారాయణః పరః) అను శ్రుతులరీతిగా ఆత్మయే పరబ్రహ్మమని దెలిసి ఆత్మానుభవమును బొందనివారు వనవాసము చేసి తలక్రిందులుగా నిలిచి అన్నాహారము లేక తపస్సుచేసి ఎంతకష్టపడినను ముక్తిబొందజాలరు. (అజ్ఞానాం-భావనార్థాయ-ప్రతిమాః-పరికల్పితాః) అనునట్లు ఆత్మజ్ఞానములేనివారికే విగ్రహారాధన చెప్పబడియున్నదిగాని కేవల ఆత్మజ్ఞానులుకు విగ్రహారాధనతో పనిలేదు. (దేహో-దేవాలయః-ప్రోక్తో। జీవో దేవ-స్సనాతనః । త్యజేదజ్ఞాన-నిర్మాల్యం । సోహంభావేన-పూజయేత్) అనునట్లు ఈదేహమే దేవాలయముగాను, ఇందు వాసము చేయు ఆత్మయే పరబ్రహ్మముగాను దెలిసి, ఎవ్వరు బ్రహ్మాత్మ ఐక్యానుభవమును పొందుచున్నారో వారే పునర్జన్మము లేనివారై నిత్యముక్తిం బొందుదురుగాని తక్కినవారు ఎంతకష్టపడినను ముక్తిజెందజాలరు. గాన ప్రియసహోదరులారా! నాయందు మీరందరు కృపయుంచి అతిప్రీతితోడ ఈగ్రంథంబును కడవరకు జదివి అక్కడక్కడ కనబడుచుండు ఉపనిషద్వాక్యంబులయొక్క అభిప్రాయంబులం దెలిసి కేవల బ్రహ్మాద్వైత జ్ఞానానంద భరితులగుదురని కోరి ప్రార్థించుచున్నాడను.

ఇట్లు,

సజ్జన విధేయుండు,

గ్రంథకర్త

☞ అపరోక్షానుభవి - వకుళాభరణ పరదేశి,

(22) కవాటసంఖ్య, ముల్లాసాహేబు వీధి, చెన్నపట్టణము.

శ్రీరస్తు.

శ్రీరామజయం.

శ్రీసద్గురవేనమః

తాత్పర్యసహితంబగు

ఉపనిషత్సార రత్నావళి.

అను,

శ్రీరామచంద్ర హనుమంత సంవాదము.

వేదాంతము.

శ్రీరామచంద్ర స్తుతి.

శ్లో॥ శ్రీరామం త్రిజగద్గురుం సురవరం సీతా మనోనాయకం।
శ్యామంగం శశికోటికాంతి వదనం చంచత్కలా కౌస్తుభం।
సౌమ్యం సత్యగుణోత్తమం సుసరయూతీరే వసంతం ప్రభుం।
త్రాతారం సకలార్థసిద్ధి సహితం వందే రఘూణాంపతిం॥

శ్రీ ఆంజనేయ ధ్యానము.

శ్లో॥ ఆంజనేయ మతిపాటలాననం కాంచనాద్రి కమనీయ విగ్రహం।
పారిజాత తరుమూలవాసినం భావయామి పవమాన నందనం॥

శ్రీమదనంత నిగమాంతవేద్య సత్యజ్ఞానానంద నిత్యనిర్మల శ్రీరామచంద్ర పరబ్రహ్మంబును మద్గురుస్వామిని మనంబునం దలంచి శ్రీరామచంద్ర హనుమంత సంవాదరూపంబున వేదసారంబగు ఉపనిషత్తులను తాత్పర్యంబు తోడ ఎల్లవారికి సులభముగా దెలియునట్లు ఈగ్రంథంబునం బొందుపఱచి ఉపనిషత్సార రత్నావళి యనం బేరిడి దీనిం బ్రకటింపఁజేసితి. ఇది శ్రీరామచంద్ర సద్గురుకటాక్షంబులవలన ఆచంద్రార్కంబై వెలయుఁగావుత,

తారక-పైంగల-భిక్షుక-తురీయాతీత-అధ్యాత్మ-తారాసార - యాజ్ఞవల్క్య-శాట్యాయనీ- ముక్తికోపనిషత్తులు - ౧౯-యిన్ని శుక్లయజుర్వేదంబున ముఖ్యంబులు.

3. కఠవల్లీ-తైత్తిరీయ-బ్రహ్మ-కైవల్య-శ్వేతాశ్వతర-గర్భ - నారాయణ-అమృతబిందు-అమృతనాద-కాలాగ్నిరుద్ర-క్షురికా - సర్వసార-శుకరహస్య-తేజోబిందు-ధ్యానబిందు-బ్రహ్మవిద్యా-యోగతత్వ-దక్షిణామూర్తి-స్కంద-శారీరక-యోగశిఖా - ఏకాక్షర-అక్ష్య - అవధూత-కఠ-రుద్రహృదయ-యోగకుండలినీ-పంచబ్రహ్మ - ప్రాణాగ్నిహోత్ర-వరాహ-కలిసంతరణ-సరస్వతీరహస్యములనెడు - ౩౨ - ఉపనిషత్తులు కృష్ణయజుర్వేదంబున ముఖ్యంబులు.

4. కేన-ఛాందోగ్య-అరుణి-మైత్రాయణీ-మైత్రేయీ - వజ్రసూచీ-యోగచూడామణి-వాసుదేవ-మహా-సన్న్యాస-అవ్యక్త-కుండికా- సావిత్రీ-రుద్రాక్షజాబాల-దర్శన-జాబాలీ-ఉపనిషత్తులు ౧౬-న్ను సామవేదమునందు ముఖ్యములు.

5. ప్రశ్న-ముండక-మాండూక్య-అధర్వశిర - అథర్వశిఖ - బృహజ్జాబాల-నృసింహతాపినీ-నారదపరివ్రాజక-సీతా-శరభ-మహానారాయణ-రామరహస్య-రామతాపినీ-శాండిల్య-పరమహంసపరివ్రాజక - అన్నపూర్ణ-సూర్య-ఆత్మ-పాశుపత-పరబ్రహ్మ-త్రిపురాతాపన-దేవీ-భావనా-భస్మజాబాల-గణపతి-మహావాక్య-గోపాలతపన-కృష్ణ-హయగ్రీవ - దత్తాత్రేయ-గారుడములవి, ౩౧ ఉపనిషత్తులు అథర్వణవేదమునందు ముఖ్యములు.

ఇందులో మాండూక్యము మాత్రము గురుముఖంబున తాత్పర్యముతోడ జదివినవాడు తడలేక నిజమోక్షముం జెందును.

శ్రుతి॥ తిలేషు-తైలవద్వేదే-వేదాంత-స్సుప్రతిష్ఠితః॥ ముక్తికోపనిషత్.

తాత్ప॥ నువ్వులయందు నూనె ఉండునట్లు వేదములందు కడపటి జ్ఞానకాండంబున బ్రహ్మజ్ఞానమును పృథముగా బోధించు వాక్యములే వేదాంతములనియు ఉపనిషత్తులనియు చెప్పబడును.

ఉపనిషత్తు అనుశబ్దమునకు, అజ్ఞానబీజమగు సంసారవృక్షమును నిర్మూలముగా ఖండించి, బ్రహ్మలక్షణమును తదైక్యజ్ఞానమునున్ను బోధించి, జననమరణములు లేకజేయునదని వ్యుత్పత్తి అర్థము.

శ్లో॥ ఉపనీయే మహాత్మానాం బ్రహ్మాపాస్తి ద్వయంసతః।
నిహంత్యవిద్యాం తజ్జాంచ తస్మాదుపనిషన్మతా॥

తాత్ప॥ బ్రహ్మమిట్టిదని తెలియపరచి అజ్ఞానమును పారద్రోలి బ్రహ్మైక్యమును బోధించునదే ఉపనిషత్తనబడును. కాబట్టి ఆ ఉపనిషత్తుల సారమును సంగ్రహించి చెప్పి బ్రహ్మజ్ఞానమును బోధించెదను జాగ్రతగా వినుమని ఇట్లనియె.

శ్రుతి॥ అధ్యారోపాప-వాదత స్వరూపం-నిశ్చయీకర్తుం-శక్యతే। తస్మాత్సదా-విచారయే-జ్జగజ్జీవ-పరమాత్మనః॥ పైంగలోపనిషత్తు.

తాత్ప॥ వేదాంతవిచారణయందు అధ్యారోపయుక్తి, అపవాదయుక్తి అని, రెండుయుక్తులుగలవు. అధ్యారోపము బంధమును, అపవాదము మోక్షమును పొందజేయును. ఇవి విచారించుటవల్లనే తననిజస్వరూపంబెరింగి ముక్తుడగుచున్నాడుగాన, జగత్తు, జీవుడు, బ్రహ్మము వీనిలక్షణంబులబోధించు ఈరెండుయుక్తులున్ను సదా విచారించుచుండవలయును.

అధ్యారోపయుక్తి.

రజ్జువు సర్పముగాదోచునట్లు ఒకవస్తువు మరియొకవస్తువుగాదోచుట అధ్యారోపమనబడును. అట్లు శుద్ధనిర్గుణ పరబ్రహ్మమందు లేని

మాయాశక్తి యొకటిగలదని, దానివలన జగత్తు, జీవేశ్వరులు గలిగినవనియు చెప్పుట అధ్యారోప మనబడును. అది జాగ్రత్తగా వినుమని యుక్తిసిరెను.

బ్రహ్మలక్షణము.

శ్రుతి॥ ఏక మేవా ద్వితీయం బ్రహ్మ॥ ఛాందోగ్యోపనిషత్తు.

తాత్ప॥ సజాతీయ విజాతీయ స్వగతభేదములు లేనిదే పరబ్రహ్మము. ఒకజాతియందే నానాభేదములుగా తోచుట సజాతీయ భేదమనబడును. ఎట్లనగా ఒక్క మనుష్యజాతియందే బ్రాహ్మణ క్షత్రియ వైశ్య శూద్రాది భేదములుగా తోచుట. విజాతీయమనగా ఒకజాతికిని మఱియొకజాతికిని గల భేదములు. ఎట్లనగా మనుష్యులకును మృగములకును, దేవతలకును మనుష్యులకును, జీవజంతువులకును చెట్లకును గల వేఱువేఱు భేదములు. స్వగతభేదమనగా ఒకవస్తువునందే గల భేదములు. ఎట్లనగా ఒక్క దేహమునందే తల చేతులు కాళ్లు కన్నులు మొదలగునట్టి భేదములుగా తోచుట. ఇట్టి త్రివిధభేదములు లేనిదే పరబ్రహ్మము అనగా బ్రహ్మవిష్ణు మహేశ్వరాది దేవతలున్ను బ్రాహ్మణ క్షత్రియ వైశ్య శూద్రాది మానవులున్ను పశుపక్షి క్రిమికీటక వృక్షలతాదులున్నుగాక, కన్ను ముక్కు చెవులు ముఖము మొదలగు అవయవములులేక, నిరాకారమై నిర్వికారమైయుండునదే పరబ్రహ్మము.

శ్రుతి॥ సత్యం జ్ఞాన మనంతం బ్రహ్మ॥

తాత్ప॥ సత్యజ్ఞానానందమయమే పరబ్రహ్మము.

శ్రుతి॥ అశబ్ద మస్పర్శ-మరూప-మవ్యయం - తథా-రసం - నిత్య-
మగంధవచ్చ-యత్। అనాద్యనంతం-మహతః పరం-ధ్రువం-
తదేవ-నిత్యత్వమలం-నిరామయం॥ పైంగళోపనిషత్తు.

తాత్ప॥ ఆపరబ్రహ్మము శబ్దస్పర్శ రూపరస గంధంబులు లేనిది. నాశములేనిది. ఆద్యంతములేనిది. సత్యమైనది. మాయాజ్ఞానము లేనిది. ధ్రువమైనది. నిర్మలమైనది. నిరామయమైనది.

శ్రుతి॥ అజాత-మభూత-మప్రతిష్ఠిత-మప్రాణ-మముఖ-మశ్రోత్ర-మవాగమనో-తేజస్క-మచక్షుష్క-మనామ - మగోత్ర - మశిర-మపాణిపాద-మస్నిగ్ధ-మలోహిత - మప్రమేయ-మహ్రస్వ-మదీర్ఘ-మణ్వనల్ప-మపార - మనిర్దేశ్యం॥ సుబాలోపనిషత్తు.॥

తా॥ ఆపరబ్రహ్మము పుట్టుకలేనిది. ఒకరిచేత ప్రతిష్ఠింపబడిన విగ్రహాదులవంటిది కాదు. ప్రాణవాయువు ముఖము చెవులు నోరు మనస్సు బుద్ధి నేత్రములు పేరు మొదలైనవి లేనిది. కులగోత్రములు శిరస్సు కరచరణములు మొదలైన అవయవములు లేనిది. ఎరుపు తెలుపు మొదలగు పంచవర్ణములు గానిది. పొడుగుపొట్టి లావు సన్నము గొప్ప కొంచెము అణువు మహత్తు మొదలగు గుణములు లేనిది. ఎల్లలేనిది. అట్టిది ఇట్టిదని ఎంచి చెప్పరానిది.

శ్రుతి॥ పరిపూర్ణ-మనాద్యంత-మప్రమేయ-మవిక్రియం - సద్ఘనం-చిద్ఘనం-నిత్య-మానందఘన-మవ్యయం - ప్రత్యగేకరసం-పూర్ణ-మనంతం-సర్వతోముఖం-అహేయ-మనుపాదేయ మనాశ్రయం-నిర్గుణం-నిష్క్రియం-సూక్ష్మం-నిర్వికల్పనిరంజనం-అనిరూప్యస్వరూపం-యన్మనోవాచామగోచరం-సత్యం-బుధం-స్వతస్సిద్ధం శుద్ధమనీదృశం-ఏకమేవాద్వితీయం-బ్రహ్మ-నేహనా-నాస్తికించన ॥అధ్యాత్మోపనిషత్తు.॥

తా॥ ఆపరబ్రహ్మము పరిపూర్ణమైనది. ఆద్యంతములు లేనిది. అప్రమేయమైనది. నిర్వికారమైనది. చిద్రూపమైనది. నిత్యమైనది. ఆనందమైనది. నాశములేనిది. ప్రత్యగాత్మగానున్నది. అఖండజ్ఞానస్వరూపమైనది. అంతములేనిది. సర్వపరిపూర్ణమైనది. సర్వోత్కృష్టమైనది. నిరాధారమైనది. శుద్ధనిష్క్రియమైనది. నిర్వ్యాపారమైనది. అతిసూక్ష్మమైనది. నిర్వికల్పమైనది. నిరంజనమైనది. ఇట్టిదట్టిదని నిరూపింపరానిది. మనోవాక్కులకందరానిది. స్వరూపమైనది. తనకుతానే యుండునది. పరిశుద్ధమైనది. కేవలజ్ఞానాకారమైనది. తనకు సమాన

గుణ వస్తువులేనిది. ఒక్కటియైనది. తనకురెండవపదార్థములేనిది. తన కన్యముగా అణుప్రమాణమగువస్తువైనను లేనిది.

శ్రుతి॥ చైతన్యం-బ్రహ్మ.॥ నిరాలంబోపనిషత్తు.

తాత్ప॥ నిర్విశేష శుద్ధ జ్ఞానమే పరబ్రహ్మము.

శ్రుతి॥ తతఃపవిత్రం-పరమేశ్వరాఖ్యం-అద్వైతరూపం-విమలాంబ
రాభం. ॥పైంగలోపనిషత్తు.॥

తాత్ప॥ ఆపరబ్రహ్మము పరమపావనమైనది. సర్వోత్కృష్టమైనది తనకురెండవపదార్థములేనిది. ఒక్కటియైవెలుగుచున్నది. ఆకాశమువలె రూపములేనిది. అనియిట్లు చెప్పినంతనే ఆంజనేయుండు శ్రీరామచంద్ర పరబ్రహ్మముంజూచి స్వామీ! పరబ్రహ్మమునకు నామరూపములు లేదని చెప్పుచున్నారే (పరబ్రహ్మము) అనిచెప్పుటయే ఒకనామము గానున్నదే అనియడుగగా, వాని సూక్ష్మబుద్ధికి శ్రీరాములవారు సంతోషించి ఓఆంజనేయా పరబ్రహ్మమనునామము, మనోవాక్కులచే ఇట్టిదట్టిదని చెప్పుటకశక్యమగు సృష్టికిలోబడినట్టి వస్తువులకు గలిగిన నామము వంటిదిగాదు. అయితే లోకులకంటికి కనబడనట్టి దేవునికి బదులుగా ఒకవిగ్రహమునుచూపి దేవుడొక్కడున్నాడను జ్ఞప్తిని పుట్టించునట్లు, సృష్టికిపూర్వము రూపనామములులేని నాశరహితమగు వస్తువు ఒకటి తనకుతానే స్వతస్సిద్ధముగానుండెను అని, శిష్యునికి బోధించుటకు గాను ఆవస్తువునకు పరబ్రహ్మమను నామము, ఉపచారవార్తగ చెప్పబడినది సుమా.

శ్రుతి॥ సృష్టేఃపురా-నామరూప-వివర్జితం-జగత్.॥

తాత్ప॥ సృష్టికిపూర్వము ఈప్రపంచము నామరూపములేనిదిగ నుండెను.

శ్రుతి॥ సదేవ-సోమ్య-ఇదమగ్ర-ఆసీత్॥ ఛాందోగ్యోపనిషత్తు.

తాత్ప॥ సృష్టికిమునుపు ఈప్రపంచము నామరూపములులేనిదై కేవల నిర్విశేష చిన్మాత్ర పరబ్రహ్మముగానుండెను.

శ్రుతి॥ తస్మిన్-మరు-శుక్తికా-స్థాణు-స్ఫటికాదౌ-జలరౌప్య-పురుష-రేఖాదివత్ । లోహిత-శుక్ల-కృష్ణమయీ - గుణసామ్యా-నిర్వాచ్యా-మూలప్రకృతి-రాసీత్ ॥ పైంగలోపనిషత్తు.

తాత్ప॥ ఎండమావులందు జలము, శుక్తియందు రజతము, స్థాణువునందు పురుషుడు, స్ఫటికమునందు నానావిధ వర్ణములు, లేకున్నను భ్రమవలన ఉన్నట్లుతోచురీతిని శుద్ధనిర్గుణ నిరాకార నిర్వికార పరబ్రహ్మమునందు మూలప్రకృతియనెడు లేనిమాయ ఒకటిగలిగెను. ఆమూలప్రకృతి ఎరుపు నలుపు తెలుపు అను మూడువర్ణములతోడ మరల మూడురూపులుగలదై మూడుశక్తులాయెను. తెలుపువర్ణము మాయాశక్తి, ఎరుపువర్ణము అవిద్యాశక్తి, నలుపువర్ణము ఆవరణవిక్షేపశక్తులనబడును.

శ్రుతి॥ సత్వోద్రిక్తా-వ్యక్తావరణ - శక్తిరాసీత్ । తత్ ప్రతిబింబం-యత్-తదీశ్వర-చైతన్యమాసీత్ । సస్వాధీన-మాయ-స్సర్వజ్ఞః। సృష్టి-స్థితి-లయానా-మాదికర్తా -జగదంకుర-రూపో-భవతి॥ పైంగలోపనిషత్తు.

తాత్ప॥ మాయాశక్తి సత్వగుణప్రధానగానుండును. దానియందు పరబ్రహ్మము ప్రతిబింబించుటవలన గలిగిన ప్రతిబింబమే ఈశ్వరుడనబడును. ఇతడు ఆమాయను స్వాధీనము చేసుకొని బ్రహ్మవిష్ణుమహేశ్వరరూపములతోడ ప్రపంచమును సృష్టి స్థితి సంహారములుచేయుచుండును.

శ్రుతి॥ బ్రహ్మణో-రవ్యక్తః-అవ్యక్తాత్ - మహాత్ - మహతోహంకారః-అహంకారాత్ -పంచతన్మాత్రాణి-పంచతన్మాత్రేభ్యో-పంచమహాభూతాని-పంచమహా-భూతేభ్యోఖిలం - జగత్ ॥ త్రిశిఖిబ్రాహ్మణోపనిషత్తు.

తాత్ప॥ బ్రహ్మమునుండి మాయ, మాయవలన అవ్యక్తము, దానివలన అహంకారముఅనబడు ఆవరణ విక్షేపశక్తులు, దానినుండి శబ్ద

స్పర్శరూప రసగంధములనెడు పంచతన్మాత్రలు, వానివలన సూక్ష్మము లైన ఆకాశ వాయు అగ్ని జలము పృథివి అను పంచభూతములును, దానివలన స్థూలములైను ఆకాశాది పంచభూతములు, ఆపంచభూత ములవలన ప్రపంచము బుట్టెను. మాయవలనగలిగిన ప్రపంచము మా యాశక్తి లయించిపోవునప్పుడు దానితోడ లయించిపోవును, మరల ఆమాయాశక్తి తోచునప్పుడు దానితోడ ప్రపంచము మరల కలుగు చుండును. ఇట్లు పలుమార్లు మాయాశక్తి తోచితోచి లయించుచుం డునట్లు ప్రపంచమున్ను పలుమార్లు తోచితోచి లయించుచుండును.

అపవాదయుక్తి.

కారణమువినా కార్యము లేదనియు, కారణమే కార్యముగా తోచు చున్నదనియు చెప్పుట అపవాదయుక్తి యనబడును.

ఎట్లనగా కారణమగు మట్టియే నానావిధ నామరూపములతో వేరువేరువస్తువులుగా కుండలుచట్లుగా తోచుచున్నదిగాని సూక్ష్మబుద్ధి ని విచారించిచూడగా మట్టినివినా కుండలుచట్లు వేరుగాలేవని యెరుం గుట అపవాదయుక్తి అనబడును.

శ్రుతి॥ బ్రహ్మాద్యం-స్థావరాంతం-పశ్యంతి-జ్ఞానచక్షుషా। తమేకమే వ-పశ్యంతి-పరిశుభ్రం-విభుం-ద్విజాః। యస్మిన్-భావాః-ప్రలీయంతే-లీనాశ్చావ్యక్తతాం-యయుః। పశ్యంతి-వ్యక్తతాం-భూయోజాయం తే-బుద్బుదా ఇవ॥ సుబాలోపనిషత్తు,

తాత్ప॥ ఆంజనేయా! సకలనదులున్ను సాగరంబులోబడి కలసి భేదములేక ఏకమైపోవునట్లు బ్రహ్మాదిస్థావరపర్యంత సకలచరాచర జగత్తు ఏపరబ్రహ్మమునందుండి కలిగెనో, ఆపరబ్రహ్మమునందే మరల ప్రళయంబున లయించిపోవును. మరల సముద్రమునందు అలలు బు గ్గలు బుట్టినట్లు ఆపరబ్రహ్మమునందుండియే సకలచరాచర జగత్తు పు ట్టుచుండును. కాబట్టి సముద్రజలమే అలలు బుగ్గలుగా తోచునట్లు

పరబ్రహ్మమొక్కటియే ఈప్రకారము నానావిధ రూపనామములతోడ సకలచరాచర జగత్తుగా తోచుచుండునేగాని బ్రహ్మమునకంటె ప్రపంచము వేరుగాలేదనుచు జ్ఞానులు ప్రపంచము సర్వమును బ్రహ్మముగా భావింతురు. ఐతే, అలలు బుగ్గలు ఎన్నిమార్లు నానారూపములుగా తోచుచు మరల మాపులేక లయించుచున్నను సముద్రజలముమాత్రము ఏవికారములేక ఒక్కరీతిగానే యుండునట్లు, బ్రహ్మాది సకలప్రపంచము నామరూపములతో తోచుచు మరల నామరూపములు లేక లయించుచున్నను బ్రహ్మముమాత్రము ఏవికారములులేక ఏకరీతిగానే సత్యముగానుండును.

వేదాంతవిచారణ.

శ్లో॥ నానాశాస్త్ర-పఠేల్లోకే-నానాదేవంచ-పూజనం। ఆత్మజ్ఞానం వినా-పార్థ-సర్వకర్మ-నిరర్థకం॥ ఆచారక్రియాలీ కోటిదానం-గిరిగాహనం-ఆత్మతత్త్వంవినానాస్తి-ముక్తిర్నాస్తి-గురుర్వినా॥ కోటియజ్ఞం-కృతంయేన-కోటిగోహాయ-దానకం-గజదానం సహస్రంచ-ముక్తిః-జ్ఞానంవినా-నహి॥ గురుగీతలు.

తాత్ప. ఓ ఆంజనేయా! సకలశాస్త్రములు చదివి పండితుడని పేరెత్తినప్పటికిన్ని, బ్రహ్మవిష్ణుమహేశ్వరాది సకలదేవతలను పూజించినప్పటికిన్ని ఆత్మజ్ఞానములేనియెడల పైజెప్పినవన్నియు నిష్ప్రయోజనమే. వర్ణాశ్రమాచారములు తప్పక నడుచుటవల్లను, మేరుపర్వతమంతబంగారు కోటిసారులు దానమిచ్చుటవల్లను, ఆత్మజ్ఞానము లేనట్టియెడల నిష్ఫలంబె, కోటియజ్ఞములు చేసినప్పటికిన్ని, గోవులు గుర్రములు ఏనుగులు కోట్లు కోట్లుగా దానమిచ్చుటవల్లను ముక్తి లేదు గురుకటాక్షములేక ఆత్మజ్ఞానము లభింపదు. ఆత్మజ్ఞానములేక ముక్తిలభింపదు. శరీరమిట్టిదని శరీరలక్షణమును విచారించి తెలిసుకొనియెడల ఆత్మ ఇట్టిదని ఆత్మజ్ఞానము కలుగజాలదు కాబట్టి శరీరలక్షణమును ఇట్టిదని చెప్పుచున్నాను శ్రద్ధతోవినుమని యిట్లనియె.

శరీరలక్షణము.

శ్రు॥ సాంఖ్యం-దేహవిచారణాచ॥ బ్రహ్మాయామిళము,

తాత్ప॥ దేహమిట్టిదనియు దేహి ఇట్టివాడనియు తెలియుట సాంఖ్యవిచారణ అనబడును.

జ్ఞానేంద్రియంబులైదు కర్మేంద్రియంబులైదు పంచతన్మాత్రలు పంచప్రాణములు అంతఃకరణ చతుష్టయం మొత్తం ౨౪ తత్వములుగూడినదే శరీరము. ఇందువసించు ఆత్మ, దేహి. ఇతడే ౨౫-వ-తత్వము

1. శ్రోత్రేంద్రియము అనగా చెవులు. ఇది నానావిధ శబ్దములును వినుచుండును.

2. త్వగింద్రియము అనగా దేహచర్మము. ఇది శీతం ఉష్ణం మృదువు కఠినం అను నాలుగువిధములగు స్పర్శములను ఎరుగుచుండును.

3. చక్షురింద్రియము అనగా నేత్రములు. ఇది తెలుపు నలుపు ఎరుపు పసుపు పచ్చ మిశ్రవర్ణము పొడుగు పొట్టి లావు సన్నము అనెడి పదిరూపంబులను ఎరుగుచుండును.

4. జిహ్వేంద్రియము అనగా నాలుక. ఇది ఉప్పు పులుసు తీపు చేదు కారము వగరు అనెడి ఆరురసములను ఎరుగుచుండును.

5. ఘ్రాణేంద్రియము అనగా ముక్కు. ఇది సుగంధ దుర్గంధములను ఎరుగుచుండును.

ఈ అయిదు ఇంద్రియంబులున్ను ఒక్కొక్కటొక్క ఒక్కొక్క విషయమును ఎరుగుచుండుటవలన వీనిని జ్ఞానేంద్రియంబులనబడును,

1. వాగింద్రియము అనగా నోరు. ఇది మాట్లాడుచుండును.

2. పాణీంద్రియము అనగా చేతులు. ఇది ఇచ్చుట పుచ్చుకొనుట మొదలగు కార్యములను చేయును.

3. పాదేంద్రియము అనగా కాళ్లు. ఇది నడుచుట కూర్చుండుట నిలుచుట మొదలగుకార్యములను చేయుచుండును.

4. గుహ్యేంద్రియము అనగా స్త్రీపురుషులయొక్క మర్మస్థానము. ఇది మూత్రమువిడుచుట శుక్లశోణితములను విడుచుట సంభోగించుట మొదలగుకార్యములను చేయును.

5. పాయ్వింద్రియము అనగా గుదము. ఇది మలవిసర్జనము చేయును.

ఈ అయిదున్ను ఒక్కొక్కటిన్ని ఒక్కొక్క కార్యమును చేయుచుండుటవలన కర్మేంద్రియంబు లనబడును.

1. మనస్సు, ఇది సంకల్పవికల్పములును చేయుచుండును. ఒకటిని తలచుట మరల మరచుట, ఇవియే సంకల్ప వికల్పములు.

2. బుద్ధి, ఇది కార్యాకార్యములను చేయుటకై నిశ్చయించుచుండును.

3. చిత్తము, ఇది శరీరేంద్రియములకు చపలముగలిగించి ఆయాయింద్రియములగుండా వానివాని కార్యములు చేయించును.

4. అహంకారము, ఇది కార్యాకార్యములందు యోచన చేయుటనునాని అహంభావయుతేతి నేనునేను అని అహంకరించి పుణ్యాపాపకార్యములు చేయుచుండును.

ఈ నాలుగున్ను శరీరములోపల ఉండుకొని శరీరముబయిట నుండు జ్ఞానేంద్రియ కర్మేంద్రియములను వానివాని ప్రవృత్తులయందు ప్రవేశంపచేయుచున్నవిగాన అంతరింద్రియము లనబడును.

1. ప్రాణవాయువు, ఇది హృదయస్థానమందుండుకొని ముక్కురంధ్రములగుండా ఉచ్ఛ్వాస నిశ్వాసములుగా సంచరించుచు అన్నమును జీర్ణముచేయించును.

2. అపానవాయువు, ఇది గుదస్థానమందుండుకొని మలమూత్రములు బయటికి త్రోసి మరల గుదద్వారమును బిగించుచుండును.

3. ఉదానవాయువు, ఇది కంఠస్థానమందుండుచు అన్నమును మ్రింగునట్లు కక్కునట్లుచేసి, అన్నరసము నరములకు వ్యాపింపజేయును.

4. వ్యానవాయువు, ఇది దేహమునందు సర్వసంధులందుండుకొని మనము భుజించు అన్నమును పిప్పి వేరు రసము వేరుగా చేయుచుండును మరియు దేహమున స్పర్శమును ఎరిగించును.

5. సమానవాయువు, ఇది నాభిస్థానమందుండుకొని ఆకలిదప్పులు పుట్టించుచు అన్నరసమును రక్తరూపముగా సకల రోమములకును నాళ్లకును సమముగా వ్యాపించునట్లు చేయును.

ఈ అయిదున్ను ఈ దేహమందుండుటవల్లనే ఒకడు జీవించుచున్నాడుగాన వీనిని పంచప్రాణములనబడును.

1 శబ్దము, ఇది ఆకాశముయొక్క తన్మాత్ర. కర్ణములందు బోలుగా ఆకాశముండుటవలన అక్కడ ఆకాశతన్మాత్రయగు శబ్దము పుట్టుచుండును.

2 స్పర్శము, ఇది వాయువుయొక్క తన్మాత్ర. దేహచర్మమునందు ఎల్లెడ వాయువు వ్యాపించియుండుటవలన స్పర్శగుణమును శరీరము ఎరుగుచుండును.

3 రూపము, ఇది అగ్నియొక్క తన్మాత్ర. నేత్రేంద్రియమున అగ్ని వ్యాపించియుండుటవలన దశవిధ రూపములను నేత్రము ఎరుగుచుండును

4 రసము, ఇది జలతన్మాత్ర. నాలుకయందు జలము సంబంధించియుండుటవలన నాలుక షడ్రసములను ఎరుగుచుండును.

5. గంధము, ఇది పృథివియొక్క తన్మాత్ర. ముక్కునందు పృథివి సంబంధముండుటవలన సుగంధదుర్గంధముల ముక్కు ఎరుగుచుండును. ఈ ౨౪-తత్వములున్ను ఆత్మను ఎరుగజాలవు, కావున జడములనబడును. ఆత్మ జ్ఞానస్వరూపుడగుటవలన చిత్తు అనబడును. ఇట్లు ౨౪ - తత్వములతో గూడిన యీశరీరము మూడువిధములు, ఎట్లనగా

శరీరత్రయము.

స్థూల సూక్ష్మ కారణములని శరీరములు మూడువిధములు. కాలు చేతులు, తల, కన్ను, ముక్కు మొదలగు అవయవములతోఁగూడిన ఈమాంసశరీరము చేతితో పట్టుటకు కఠినముగా మృదువుగా పొడుగుగా పొట్టిగా లావుగా సన్నముగా తోఁచుటవలన స్థూలశరీరమనఁబడును. జ్ఞానేంద్రియంబులైదు కర్మేంద్రియములైదు పంచప్రాణములు మనస్సు, బుద్ధి అనెడి-౧౭-అవయవములతోఁగూడినదే సూక్ష్మశరీరము లేక, లింగశరీరమనబడును. కంటికి తెలియక చేతులతో పట్టుటకసాధ్యపడక ఈస్థూలశరీరములోపల నుండునదే సూక్ష్మశరీరము. అజ్ఞానమే కారణశరీరము. (శీర్యతే-శరీరం) జీర్ణించిపోవును గనుక శరీరములనియు, (దహ్యతే-దేహః) దహింపబడుచున్నది గనుక దేహమనియు చెప్పబడును. అన్నములేకుంటే స్థూలశరీరము జీర్ణించిపోవును, మరియు వ్యాధులవలన జీర్ణించిపోవును, మరియు ముసలితనమున జీర్ణించిపోవును, ఇంతేగాక ప్రాణము వెళ్లిన తర్వాత ఈస్థూలశరీరము శ్మశానాగ్నిలో దహించిపోవును, లేకుంటే తాపత్రయములనెడు దుఃఖాగ్నిలో దహించిపోవును.—రాగ ద్వేష కామ క్రోధములు నానాట విశేషించుటచేత సూక్ష్మశరీరము వృద్ధిఁజెందును, ఆరాగద్వేషాదులు నానాట తగ్గిపోవుటచేత సూక్ష్మశరీరము శీర్ణించిపోవును. ఈరాగద్వేషాదులు సూక్ష్మశరీరవికారములనబడును.—అజ్ఞానమువలన నేను నాదియనెడు అభిమానము నానాట విశేషించుటవలన కారణశరీరము వృద్ధిబొందును, అభిమానము నానాట ఉడుగుటవలన కారణశరీరము జీర్ణించును. సూక్ష్మ కారణశరీరములు రెండున్ను జ్ఞానాగ్నిచేత రూపులేక దహించిపోవును. ఐతే మాంసమయమగు స్థూలశరీరము ప్రత్యక్షముగా కనబడుచున్నది, సూక్ష్మశరీరము కనబడుటలేదు, కాబట్టి అదిఉన్నదని ఎట్లు చెప్పవచ్చుననగా, నిద్ర మరణము మూర్ఛలు

సంభవించు సమయమున స్థూలశరీరమునందు, నేత్రములు కర్ణములు మొదలగు ఇంద్రియములుండినప్పటికిన్ని ఆనేత్రములు చూచుటలేదు, ఆకర్ణములు వినుటలేదు, ఇట్లుఒక్కొక్క ఇంద్రియమున్ను దానిదాని కార్యములు చేయుటలేదు. కాబట్టి స్థూలశరీరము సకలకార్యములు చేయుచున్నదని చెప్పగూడదు. ఈస్థూలశరీరములోపల సూక్ష్మశరీరము ఒకటి ఉండియే సమస్తకార్యములను చేయుచున్నది. ఐతే ఈసూక్ష్మశరీరము తనంతటకార్యములను చేయుటలేదు, అగ్ని కట్టెలందు వ్యాపించి సకలము భస్మముచేయునట్లు సూక్ష్మశరీరము స్థూలశరీరమునందు వ్యాపించి సకలకార్యములను చేయుచున్నది. అగ్నిలేని కట్టెలు ఏప్రకారము ఒకపదార్థమును దహించజాలదో అట్లు సూక్ష్మశరీరము వెళ్లిపోయినవెనుక స్థూలశరీరము ఏకార్యమునున్ను చేయజాలదు. కాబట్టి స్థూలశరీరముకంటెను వేరుగా దీనిలోపల సూక్ష్మశరీరమొకటి యున్నదిసుమా. స్థూలశరీరమందుండు నేత్రములందు సూక్ష్మమగు నేత్రేంద్రియముండుటవల్లనే, స్థూలశరీరనేత్రములు సర్వమును చూచుచుండును, ఆసూక్ష్మనేత్రేంద్రియము లేనియెడల ఈస్థూలశరీరనేత్రములు దేనిన్ని చూడజాలదు. స్థూలశరీరమందుండు కర్ణములందు సూక్ష్మమగు కర్ణేంద్రియము ఒకటియుండుటవల్లనే స్థూలశరీరకర్ణములు సకలశబ్దములను వినుచుండును, ఆసూక్ష్మమగు కర్ణేంద్రియము లేనియెడల స్థూలశరీర కర్ణములు శబ్దములను వినజాలదు. ఈప్రకారము ఒక్కొక్క సూక్ష్మేంద్రియము వ్యాపించియుండుటవల్లనే స్థూలశరీరమునందలి సర్వేంద్రియములు తమతమకార్యములను చేయుచుండును. సూక్ష్మేంద్రియములు లేనియెడల స్థూలశరీరమునందలి ఇంద్రియములు ఏకార్యములను చేయజాలదు సుమా. కాబట్టి ఈస్థూలశరీరముకంటెను వేరుగా దీనిలోపల సూక్ష్మశరీరమొకటి యున్నది సుమా. ఈస్థూలసూక్ష్మములు రెండున్ను కార్యరూపములుగానున్నది. పొగవచ్చుటచే అగ్నిని చూడకున్నను కారణమగు అగ్ని ఉండినందువల్లనే దానికా

ర్యములు పోగ వచ్చుచున్నదని నిశ్చయించుమన్నట్లు కార్యరూపములగు స్థూలసూక్ష్మ శరీరములు కలుగుటకు కారణమొకటి కలదని నిశ్చయింపవచ్చును. అదే అజ్ఞానస్వరూపమగు కారణశరీరము. నేను అజ్ఞానిని అనుటవలన అజ్ఞానము ప్రత్యక్షముగానున్నది సుమా. అయజ్ఞానమే కారణశరీర మనబడును. దీనివల్లనే స్థూలసూక్ష్మ శరీరములుగలుగుచు, జననమరణములు గలుగుచుండును. ఎట్లనగా (శ్లో॥ అజ్ఞానా దవివేకః। అవివేకా దభిమానః। అభిమానా ద్రాగాదయః। రాగా దయం కర్మాణి। కర్మణా శరీర పరిగ్రహః॥) అజ్ఞానము వలన అవివేకము, అవివేకము వలన నేనునాదియనెడి అభిమానము, అభిమానమువలన కామక్రోధాదులు, కామక్రోధాదులవలన అనేక కర్మములు చేయుచు కర్మవశమున ఈజీవాత్మ జననమరణములను బొందుచు పురల పూర్వకర్మవశమున బుట్టుచు చచ్చుచు ఇట్లు అనేకజన్మములెత్తుచు దుఃఖించుచుండును, కాబట్టి కారణశరీరము నశించకుండిన ముక్తిలేదు.

శ్రుతి॥ తదావిద్యాక-బ్రహ్మజ్ఞానాగ్నినా-కర్మబంధం-నిర్దహేంత॥
పైంగలోపనిషత్తు.

తాత్ప॥ అయితే బ్రహ్మజ్ఞానాగ్నివలన అజ్ఞానమున్ను సకలకర్మములున్ను నశించి, జీవుడు ముక్తిబొందును అని చెప్పగా ఆంజనేయుండు శ్రీరామచంద్రునిం జూచి స్వామీ జ్ఞానమనగానేమి అజ్ఞానమనగానేమి అనియడుగగా శ్రీరామచంద్రుండు చెప్పనారంభించెను.

జ్ఞానాజ్ఞానములు.

శ్రుతి॥ చైతన్యంవినా-కించిన్నాస్తీతి-సాక్షాత్కారానుభవః-జ్ఞానం
నానాత్మ-భేదకల్పితం-జ్ఞాన-మజ్ఞానం॥ నిరాలంబోపనిషత్తు

తాత్ప॥ దేహత్రయమునకు వేరై సాక్షిగానుండు ఆత్మయే తానని యుండనవల్ల ఎరుగబడిన దేహేంద్రియాది నానావిధనామరూప ప్రపంచంబు దృశ్యంబులనియు జడములనియు, సర్వప్రపంచంబును ఎరుగు

మందదేహు జ్ఞానానందస్వరూపుండగు తాను ప్రత్యక్ అనియు, మఱియు సముద్ర జలమునందు బుట్టిన తరంగంబులు ఆసముద్ర జలంబునకంటెను వేఱుగాలేనట్లు ప్రపంచంబు సర్వంబును తనయందు కల్పితంబులగుట వలన తనకంటె వేఱుగాలేదనియు, అయినను కల్పితంబులగుటవలన స్వప్నసమానంబగుటచేతను ప్రపంచంబు అసత్యంబనియు, ఆత్మస్వరూపుండగు తాను సచ్చిదానంద పరబ్రహ్మమనియు, ఎఱింగి సకలసందేహములు నశించి, నిష్కాముండై ఆత్మధ్యానపరుండై నిర్వికల్పుండై ఇతరులతోబలు కక, సకలకృత్యములను మఱచి, కేవలసాక్షిమాత్రుండై ఆనందానుభవం డగు జ్ఞానవంతుడను అట్టి ఆత్మస్వరూపుడగు తానే పరబ్రహ్మమని తెలియక, దేహమే తానని తలంచి దేహాభిమానముగలవాడై, సకలచరా చర ప్రపంచంబును తనకంటెను వేఱుగా భావించి, కామక్రోధ ఈర్ష్యా అసూయాదులైన దుర్గుణములు కలవాడై, జీవహింస వ్యభిచారాది పాప కార్యములు చేయుచు, దారాపుత్రాదులనెడి ఈషణత్రయములోనగు లకోని తాపత్రయముచే దుఃఖించుచు తనకుజననమరణములు గలవని భ్రమించుచుండుటే అజ్ఞానము, దీనివలన జననమరణములు తప్పక గలుగును సుమా. ఓ ఆంజనేయా! ఆత్మస్వరూపమిట్టిదని చెప్పుచు న్నాను వినుమని యిట్లనియె.

ఆత్మలక్షణము.

శ్రుతి॥ అశరీరం-శరీరేషు। అనవస్థే-ష్వవస్థితం॥ కఠోపనిషత్తు.

తాత్ప॥ ఓ ఆంజనేయా! ఈశరీరమునందు ఆత్మ, తనకు శరీరము లేక నాశరహితుడై వర్తించుచున్నాడు.

శ్రుతి॥ అకాయ-మశరీరో-మృతః॥ బృహదారణ్యోపనిషత్తు.

తాత్ప॥ ఈశరీరమునందుండు ఆత్మ, నాశములేనివాడు, తనకుశరీ రము లేనివాడు.

శ్రుతి॥ అయమాత్మా-బ్రహ్మ॥ బృహదారణ్యోపనిషత్తు.

తాత్ప॥ ఈదేహమునందు వసించు ఈఆత్మయే పరబ్రహ్మము

శ్రుతి॥ అణోరణీయాన్-మహతో-మహీయాన్ । ఆత్మాస్య-జంతోర్నిహితో-గుహాయాం॥ కఠోపనిషత్తు.

తాత్ప॥ ఈలోకమున చీమలకంటెను మిక్కిలిసూక్ష్మమైన జంతువులయొక్కయు, ఏనుగువంటి లేక మహామేరుపర్వతమువంటి మిగుల గొప్పజంతువులయొక్కయు శరీరములందు ఆత్మ వసించుచున్నాను.

శ్రుతి॥ యదేవేహ-తదముత్ర-యదన్విహ । మృత్యోః-స-మృత్యు-మాప్నోతి। య-ఇహ-నానేవ-పశ్యతి॥ కఠోపనిషత్తు.

తాత్ప॥ ఈలోకమున ఈశరీరమందుండు ఈఆత్మయే, అపరలోకమునందలి పరబ్రహ్మముగానున్నది. అపరలోకమునందలి పరబ్రహ్మమే, ఈలోకమునందు ఈశరీరమునందు ఆత్మస్వరూపముగా వసించియున్నది. ఒక్క ఆత్మయే పలురీతులసాక్షి... ఈశరీరములోని మహాకాశమువలెను చెప్పబడునట్లు సర్వవ్యాపకమగు పరబ్రహ్మము ఈదేహమునందు వసించుటవలన దేహసాక్షిచేత ఆత్మయనబడుచున్నది. కాబట్టి ఆత్మవేరు పరబ్రహ్మమువేరు అని భేదముగా తలచువారు జననమరణ దుఃఖసాగరమునమునిగి దుఃఖించుచుందురు.

శ్రుతి॥ ఏకో-వశీ-సర్వభూతాంతరాత్మా। ఏకం-బీజం - బహుధా - యఃకరోతి॥ కఠోపనిషత్తు.

తాత్ప॥ సూక్ష్మమగు వటవృక్షబీజమునుండి అనేక కొమ్మలు రెమ్మలు పూలుపిందెలు కాయలుపండ్లు ఆకులు మొదలగువానితోడ గొప్పవృక్షముగలిగినను అవిత్తనములోని సత్తే అన్నింటియందు వ్యాపించియుండునట్లు పరబ్రహ్మమగు ఆత్మ తనవలనగలిగిన సకలచరాచర ప్రపంచమునందంతట తాను ఒక్కడై వ్యాపించియున్నాడు.

శ్రుతి॥ అగ్నిర్యథైకో-భువనం ప్రవిష్టో। రూపంరూపం-ప్రతిరూపో-బభూవ । ఏకస్తథా-సర్వభూతాంతరాత్మా-రూపంరూపం-ప్రతిరూపో-బహిశ్చ॥ కఠోపనిషత్తు

తాత్ప॥ ఒకవత్తియందు వెలుగుచుండెడు దీపమునుండి అనేక వత్తులు వెలిగించినప్పుడు, ఆ ఒక్క దీపమే ఆవత్తులందు వ్యాపించి అనేకదీపములుగా దోచునట్లు ఒక్క ఆత్మయే అనేకదేహములందు వ్యాపించి అనేక ఆత్మలుగా దోచుచున్నాడు.

శ్రుతి॥ వాయుర్యథైకో-భువనం-ప్రవిష్టో। రూపంరూపం-ప్రతిరూపో-బభూవ। ఏకస్తథా-సర్వభూతాంతరాత్మా । రూపం రూపం ప్రతిరూపో-బహిశ్చ॥ కఠోపనిషత్తు.

తాత్ప॥ ఒక్కవాయువే ప్రపంచమందంతట వ్యాపించి మలయమారుతమనియు ప్రాణవాయువనియు సుడిగాలియనియు నానావిధములుగా దోచునట్లు, ఒక్క ఆత్మయే పిపీలికాది బ్రహ్మపర్యంత సకల శరీరములందు వ్యాపించి అనేక ఆత్మలుగా దోచుచుండును.

శ్రుతి॥ తదేతత్-బ్రహ్మ-పూర్వమనపర-మనంతర-మబాహ్యం॥ బృహదారణ్యోపనిషత్తు.

తాత్ప॥ ఈప్రపంచంబున ముందు వెనుక కుడిదిక్కున ఎడమదిక్కున లోపల వెలుపల క్రింద మీద సర్వత్ర పరిపూర్ణముగా ఆత్మ నిండియున్నాడు.

శ్రుతి॥ సవా-ఏష-మహానజ-ఆత్మాజరో-మరో-మృతో- భయో-బ్రహ్మాభయం-వై । బ్రహ్మాభవతి॥ బృహదారణ్యోపనిషత్తు.

తాత్ప॥ ఈశరీరమునకే బాల్యయౌవన కౌమార వార్ధక్యాది అవస్థలు గలవుగాని, ఆత్మ పుట్టుకలేనివాడు, బాల్యయౌవన కౌమార వార్ధక్యములు లేనివాడు. మరణములేనివాడు, నాశములేనివాడు, భయములేనివాడు, ఇతడే పరబ్రహ్మము.

శ్రుతి॥ నజాయతే-మ్రియతేవా-విపశ్చి-న్నాయం। కుతశ్చిన్న-బభూవ-కశ్చిత్ । అజో-నిత్యో-శాశ్వతోయం-పురాణో-నహన్యతే-హన్యమానే-శరీరే॥ కఠోపనిషత్తు.

తాత్ప॥ ఈ ఆత్మ చావుపుట్టుకలు లేనివాడు. ఇతడే సర్వసాక్షి. ఈఆత్మ ఒకరివలన పుట్టబడినవాడుకాడు. ఒకరివలన చంపబడువాడుకాడు. పునర్జన్మములులేనివాడు,నిత్యమైనవాడు,శాశ్వతుడు, ఆదిమధ్యాంతములులేనివాడు. ఈశరీరము నశించిపోవును, ఆత్మ ఎప్పటికిని నాశములేనివాడు.

శ్రుతి॥ హంతాచేన్మన్యతే - హంతుం । హతశ్చేన్మన్యతే-హతం ।
ఉభౌతౌ-విజానతో। నాయంహంతి-నహన్యతే॥ కఠోపనిషత్తు.

తాత్ప॥ చావుపుట్టుకలులేని పరబ్రహ్మమగు ఈఆత్మ ఒకరిచేత చంపబడడు. తానున్ను ఒకరిని చంపడు. ఎందువల్లననగా కాళ్లు చేతులు మొదలగు అవయవములు లేనివాడుగనుక ఒకరిని చంపజాలడు, రూపనామములు లేనివాడుగనుక తానున్ను ఒకరిచేత చంపబడడు. మూఢులుమాత్రము ఆత్మ చచ్చుచున్నాడనియు పుట్టుచున్నాడనియు తలంతురు.

ఆత్మకు చిత్తులక్షణము.

శ్రుతి॥ కతమ-ఆత్మేతి-యోయం-విజ్ఞానమయః॥ బృహదారణ్యోపనిషత్తు.

తాత్ప॥ ఆత్మ ఎట్టిదనగా సకలజీవజంతువుల హృదయంబున ఎది వసించుచు (అహం అహం) నేను నేను అనుచును, నాకన్ను నాముక్కు నాచెవులు నాధనము నాశరీరము నాభార్య నాబిడ్డలు అనుచు దేహాదిప్రపంచము సర్వమును ఎది ఎరుగుచున్నదో అజ్ఞానస్వరూపమే ఆత్మ, లేక చిత్తు అనబడును. చిత్తు అనగా జ్ఞానస్వరూపుడనుట.

శ్రుతి॥ ఏన-రూపం-రసం-గంధం-శబ్దాన్-స్పర్శాంచ-మైథునాన్।
ఏతేనైవ-విజానాతి-కిమత్ర-పరిశిష్యతే - ఏతద్వై - తత్॥
కఠోపనిషత్తు.

తాత్ప॥ ఈశరీరమందు ఏది ఉండుచు నేత్రములద్వారా సకలరూపములను నాసికద్వారా గంధమును నాలుకద్వారా రుచులును కర్ణములద్వారా శబ్దములును చర్మముద్వారా స్పర్శమును ఉపస్థద్వారా సంభోగసుఖమును ఎరుగుచున్నదో జ్ఞానస్వరూపమగు వస్తువే ఆత్మ యనబడును.

శ్రుతి॥ యస్సర్వేషు భూతేషు-తిష్ఠన్-సర్వేభ్యో-భూతేభ్యోంతరోయం। సర్వాణి-భూతాని-నవిదుః॥ బృహదారణ్యోపనిషత్తు.

తాత్ప॥ ఏది సకలభూతములందు వ్యాపించియున్నను ఆభూతములవలన దానినెరుగుటకు సాధ్యపడదో, జ్ఞానస్వరూపమగు వస్తువే ఆత్మ. అనగా పంచభూతములకు ఒకటినియెరిగెడి జ్ఞానము లేనందున అవి జడములనబడును, జ్ఞానస్వరూపుడగుచు సర్వమును ఎరుగుచుండు ఆత్మ చిత్తు అనబడును.

శ్రుతి॥ యః ప్రాణే-తిష్ఠన్-ప్రాణాదంతరోయం-ప్రాణో-న వేద। యోవాచి-తిష్ఠన్-వాచోంతరోయం-వాఙ్న వేద। యశ్చక్షుషి-తిష్ఠన్-చక్షురంతరోయం-చక్షుర్న వేద। ఇత్యాది॥ బృహదారణ్యోపనిషత్తు.

తాత్ప॥ ఒకగదియందుండు దీపముయొక్క ప్రకాశము ఆగదియంతయు నిండియుండునట్లు ఈశరీరమందున జ్ఞానజ్యోతియగు ఆత్మ నివసించియుండుటవలన దానిప్రకాశము దేహేంద్రియంబులందు అంతట వ్యాపించియుండును. ఏఆత్మప్రకాశము ప్రాణవాయువునందువ్యాపించియుండుటవలన ఆప్రాణవాయువు ముక్కురంధ్రములగుండా ఉచ్ఛ్వాసనిశ్వాసములుగా తిరుగుచుండునో, ఆయాత్మ ప్రాణవాయువుకంటెను వేరుగానున్నది. జ్ఞానస్వరూపమగు ఆత్మను జ్ఞానములేనట్టి జడమగు ప్రాణవాయువు ఎరుగజాలదు. ఆత్మప్రకాశము వాక్కునందు వ్యాపించియుండుటవలన వాక్కు మాట్లాడుచుండును. ఆత్మ

వాక్కుకంటెను వేరుగానున్నది. జ్ఞానస్వరూపమగు ఆత్మను జ్ఞానములేనట్టి వాగింద్రియము ఎరుగజాలదు. ఆత్మప్రకాశము నేత్రములందు వ్యాపించుటవలన నేత్రములు సకల రూపములను జూచుచుండును, అయితే ఆత్మ నేత్రములకంటె వేరుగానున్నది. జ్ఞానస్వరూపమగు ఆత్మను జ్ఞానములేనట్టి నేత్రములు ఎరుగజాలదు. ఆత్మప్రకాశము కర్ణములందు వ్యాపించుటవలన కర్ణములు శబ్దములను వినుచుండును. అయితే ఆత్మ కర్ణములకంటెను వేరుగానున్నది, జ్ఞానస్వరూపమగు ఆత్మను జ్ఞానములేనట్టి కర్ణములు ఎరుగజాలదు. ఆత్మప్రకాశము మనస్సునందు వ్యాపించియుండుటవలన మనస్సు సంకల్పవికల్పములు చేయుచుండును. అయితే ఆత్మ మనస్సుకంటెను వేరుగానున్నది. జ్ఞానస్వరూపమగు ఆత్మను జ్ఞానములేనట్టి మనస్సు ఎరుగజాలదు. ఆత్మప్రకాశము దేహచర్మమునందు వ్యాపించియుండుటవల్లనే చర్మము స్పర్శము నెరుగుచుండును. అయితే ఆత్మ దేహచర్మమునకంటెను వేరుగానున్నది. జ్ఞానస్వరూపమగు ఆత్మను జ్ఞానములేనట్టి చర్మము ఎరుగజాలదు. ఆత్మప్రకాశము బుద్ధియందు వ్యాపించియుండుటవలన బుద్ధి సకలకార్యములను నిశ్చయించుచుండును. అయితే ఆత్మ బుద్ధికంటెను వేరుగానున్నది. జ్ఞానస్వరూపమగు ఆత్మను జ్ఞానములేనట్టి జడమగు బుద్ధి ఎరుగజాలదు. ఆత్మప్రకాశము శుక్లమునందు వ్యాపించుటవలన శుక్లము పిండోత్పత్తిని చేయుచుండును. అయితే ఆత్మ శుక్లముకంటెను వేరుగానున్నది. జ్ఞానస్వరూపమగు ఆత్మను జ్ఞానములేనట్టి జడమగు శుక్లము ఎరుగజాలదు.

శ్రు॥ యేనేదం-సర్వం-విజానాతి-తం-కేన-విజానీయాత్। విజ్ఞాతారమరే-కేన-విజానీయాత్॥ బృహదారణ్యోపనిషత్తు.

తాత్ప॥ ఈశరీరమునందు జ్ఞానస్వరూపమగు ఆత్మ వసించుటవల్లనే లోకమునందలి సకలజనులు నానావిధ నామరూపములతోడి ప్రపంచమును ఎరిగి చూచున్నారు. ఇట్టి జ్ఞానస్వరూపమగు ఆత్మను

ఇట్టిదని ఎరుగుటకు మరియొక జ్ఞానస్వరూపమగు వస్తువు ఉన్నదనుట అసత్యమే. అనగా ఆత్మయే పరబ్రహ్మమనియు దానికంటెను శ్రేష్ఠమైన వస్తువు మరియొకటి లేదనియు అభిప్రాయము.

ఆత్మకు సత్తులక్షణము.

శ్రుతి॥ స్వప్నాంతం-జాగరితాంతం-చోభౌ-యేనానుపశ్యతి । మహాంతం-విభుమాత్మానం-మత్వాధీరో - నశోచతి॥ కఠోపనిషత్తు.

తాత్ప॥ లోకమునందు ఒకానొకడు తనశరీరమునందు ఆత్మవసించుచుండుటవల్లనే జాగ్రత స్వప్నములందలి నానావిధ నామరూపజగత్తును ఎరిగి చూచుచున్నాడు. మరల నిద్రయందు గాఢాంధకారము ఎరిగి, మరల మేలుకొన్నతోడనే వాడు నేను సుఖముగా నిద్రించితిననియు నిద్రయందు ప్రపంచము భ్రాంతిగా కనబడలేదనియు అయితే నిద్రచీకటిగానుండెననియు ఎరిగి చెప్పుచున్నాడు, ఇట్లు జాగ్రత్ స్వప్న సుషుప్తి అనెడి మూడవస్థలందును జ్ఞానస్వరూపుడగు ఆత్మ సత్యముగా నాశములేక సాక్షిగానుండినందువల్లనే ఆయా అవస్థలు ఇట్టిదని ఎరిగి చెప్పుచున్నాడుగాని లేనన్న చెప్పఁగాలఁడు. సత్తు అనగా త్రికాలములందును నాశములేక ఉండునది. ఆత్మ మూడవస్థలందును నాశరహితుడై ఉండుటవల్లనే జాగ్రతావస్థయందు కనబడు ప్రపంచము స్వప్నావస్థయందు కనబడలేదనియు, స్వప్నమునందు కనబడు ప్రపంచమున్ను దానియందలి వ్యాపారములున్ను జాగ్రతావస్థయందు కనబడలేదనియు, మరియు ఈరెండవస్థలందు కనబడు ప్రపంచములున్ను దానియందలి వ్యాపారములున్ను నిద్రయందు భ్రాంతిగా కనపడక శూన్యముగా గాఢాంధకారముగానున్నదనియు ఎరిగిచెప్పుచున్నాడు గాన, ఆత్మ త్రికాలములందును నాశములేనివాడగుచు సత్తు అనబడుచున్నాడు, ఒక అవస్థయందుకనబడు ప్రపంచము

మరియొక అవస్థయందు కనబడకపోవుటచేత ప్రపంచము అసత్తు అనబడును.

ఆత్మకు ఆనందలక్షణము.

శ్రుతి॥ తదేతత్-ప్రేయః-పుత్రాత్-ప్రేయో-విత్తాత్-ప్రేయో। ఆత్మాన మేవ-ప్రియముపాసీత॥ బృహదారణ్యోపనిషత్తు.

తాత్ప॥ ఓ ఆంజనేయా! లోకమునందు ఆనందమే ఎల్లవారికి ప్రియముగానుండును గాని దుఃఖము అప్రియముగానుండును. మరియు ఆనందముగానుండునట్టిది దానితోగూడినవారికిన్ని ఆనందమును కలుగజేయును, దుఃఖముగానుండునట్టిది దానితోగూడినవారికిన్ని దుఃఖమే కలుగజేయును. ధనము భార్య పుత్రులు మొదలైనవి ఆనందమయమైనవిగా నుండుటవల్లనే లోకులకు వానియందు ప్రియముగానున్నది. అయినను ఒకయింటి మట్టు నిప్పంటుకొని రగులుచుండగా అప్పట్లో ఆయింటివాడు తనకు ప్రియములైన భార్యబిడ్డలు ధనము మొదలైనవాటిని కాపాడుటకు ప్రయత్నించుచుండును. అట్లు ప్రయత్నించుచుండునప్పుడు తనకు అపాయముగలుగునట్టుండెనా పైచెప్పినవానినన్నిటిని విడిచిపెట్టి తన్ను కాపాడుకొనుటకై ప్రయత్నించును. కాబట్టి అన్నిటికంటెను ఆత్మస్వరూపుడగు తానే తనకు మిక్కిలి ప్రియముగానున్నాడుగాన ఆత్మ పరమానందరూపు డగుచున్నాడు.

శ్రుతి॥ ఏషాస్య-పరమఆనంద। ఏతస్యైవా-నందస్యాన్యాని-భూతాని-మాత్రాముప-జీవంతి॥ బృహదారణ్యోపనిషత్తు.

తాత్ప॥ ఈ ఆనందరూపుడగు ఆత్మ దేహమునందుండుటవల్లనే సకలజంతువులున్ను జీవించి సంచరించుచుండును.

ఆత్మకు నిత్యలక్షణము.

శ్రుతి॥ అశబ్ద-మస్పర్శ-మరూప-మవ్యయం-తథారసం- నిత్యమగంధంచ-యత్। అనాద్యనంతం-మహతః పరం-నిచాయతం-మృత్యుముఖాత్-ప్రముచ్యతే॥ కఠోపనిషత్తు.

తాత్ప॥ ఆత్మ శబ్దములేనిది అనగా శబ్దగుణమును గలిగినటువంటి ఆకాశము ఆత్మకాదు. ఆత్మ స్పర్శములేనిది అనగా స్పర్శగుణము గలిగినటువంటి వాయువు ఆత్మకాజాలదు. ఆత్మ రూపములేనిది అనగా రూపగుణముగలిగినటువంటి అగ్ని ఆత్మకాదు. ఆత్మ రసములేనిది అనగా రసగుణముగలిగినట్టి జలము ఆత్మకాదు. ఆత్మ గంధములేనిది అనగా గంధముగుణముగలిగిన పృథివి ఆత్మకానేరదు. ఆత్మ నిత్యమైనది అనగా శరీరములరీతిగా వృద్ధిక్షయము గలిగినదికాదు. సదా ఏకరీతిగానుండునది. ఆదిమధ్యాంతములులేనిది. ఇంతపొడుగు ఇంతపొట్టి ఇంతలావు ఇంతసన్నము అని, కొలతకు లోబడునదిగాదు. స్థూలమైనవస్తువులు ఆత్మకాదు. ఆత్మ బుద్ధికంటెను వేరుగానున్నది. రూపనామములేక సదా జ్ఞానమాత్రమై సత్తుగానున్నది. ఆత్మ అణువుకాదు, మహత్తుకాదు. ఇట్టి ఆత్మను ఎవరెరుంగుచున్నారో వారే జననమరణములులేనివారై నిత్యానందమగు మోక్షమును జెందుదురు.

ఆత్మకు నిర్మలలక్షణము.

శ్రుతి॥ సూర్యో-యథా-సర్వలోకస్య-చక్షు-ర్నలిప్యతే।చాక్షుషై-
ర్బాహ్యదోషైః। ఏకస్తథా-సర్వభూతాంతరాత్మా- నలిప్య
తే-లోకదుఃఖేన-బాహ్యః॥ కఠోపనిషత్తు.

తాత్ప॥ సూర్యుడు ప్రకాశించుచుండగా వాని కిరణములు సుగంధంబులగు పుష్పాదులందును దుర్గంధవస్తువులందును వ్యాపించియున్నను, ఆవస్తువులయొక్క సుగంధదుర్గంధములు ఆ సూర్యుని జెందనట్లు సకలజంతువుల హృదయములందు వసించుచుండు ఆత్మకు ఆయాజంతువులు చేయు పుణ్యపాపములు అంటజాలవు. ఆత్మ పుణ్యపాపములేని నిర్దోషుడగుటవలన నిర్మలుడగుచున్నాడు.

ఆత్మకు స్వయంప్రకాశలక్షణము.

శ్రుతి॥ నతత్ర-సూర్యోభాతి-నచంద్రతారకం-నేమావిద్యుతో-భాతి।
కుతోయమగ్నిః- తమేవ-భాంత-మనుభాతిసర్వం - తస్య
భాసా-సర్వమిదం-విభాతి॥ కఠోపనిషత్తు.

శాస్త్ర॥ తేజోవంతములైన సూర్యచంద్ర అగ్ని నక్షత్రాదులు, స్వయంప్రకాశ పరబ్రహ్మమగు ఆత్మ సత్తామాత్రముచేతనే ప్రకాశించుచున్నవిగాన అవి ఆత్మను ప్రకాశింపచేయజాలవు. అగ్నియొక్క చేరికవలన కట్టెలు అయగ్నిరూపమునుజెంది ఇతరపదార్థములను కాల్చునట్లు ఆత్మసత్తామాత్రముచేతనే సూర్యచంద్రాదులున్ను తేజోవంతంబులై ఇతరపదార్థములను ప్రకాశింపచేయుచున్నది. కాబట్టి ఆత్మను ప్రకాశింపజేయు వస్తువు ఏదిన్ని లేదు. ఆత్మ తనకుతానే సహజముగా జ్ఞానప్రకాశముగానున్నది.

శ్రుతి॥ అస్తమిత-ఆదిత్యే-యాజ్ఞవల్క్య-చంద్రమస్యస్తమితే। శాంతేగ్నౌ-శాంతాయాం-వాచి। కింజ్యోతి-రేవాయం-పురుషః।
ఇత్యాత్మైవాస్య-జ్యోతిర్భవతి॥ బృహదారణ్యోపనిషత్తు.

తా॥ సూర్యచంద్ర దీపప్రకాశములులేనట్టి చీకటి సమయంబున నీకు నీదేహమున్నదనియు ఈప్రపంచమున్నదనియు చీకటి తోచుచున్నదనియు ఏజ్యోతిప్రకాశమువలన నీవు ఎరుగుచున్నావో అదే స్వయంజ్యోతియనియు ఆత్మయనియు చెప్పబడును. ఈశరీరంబున ఆత్మలేనియెడల సూర్యచంద్రులు ప్రకాశించుచున్నను, నీవునీదేహమును ఎరుగజాలవు, ప్రపంచమున్ను ఎరుగజాలవు, సూర్యచంద్రాదులున్నవనియు ఎరుగజాలవు, నీదేహమునందుఆత్మ వసించుటవల్లనే సర్వము ఎరుగుచున్నావు కాబట్టి అట్టి ఆత్మయొక్క ప్రకాశమువల్లనే సూర్యచంద్రాదులున్ను ప్రపంచము సర్వమున్ను కనబడుచుండును. లేకున్న కనబడవు. కాబట్టి ఆత్మ పరంజ్యోతియనియు స్వయంప్రకాశమనియు చెప్పబడును.

జపతపాదులు నిష్ఫలంబులనుట.

శ్రుతి॥ విహాయ-శాస్త్రజాలాని-యత్సత్యం-తదుపాస్యతాం। అనంతక్షే-శౌచంచ-జపోయజ్ఞస్తథైవచ-తీర్థయాత్రాభిగమనం యావత్-తత్వం-నవిందతి॥ పైంగలోపనిషత్తు.

తాత్ప॥ నానావిధ శాస్త్రములు చదువవలయుననెడి భ్రాంతిని విడిచిపెట్టి తత్వవివేకముచేసి ఆత్మయే సత్యమగు పరబ్రహ్మమని తెలిసి ఆత్మానుసంధానమే చేయుచుండవలయును. స్నాన సంధ్య జపతప హోమ నేమ యాగ తీర్థయాత్రాది సకలసత్కర్మములు చేయుటవలన తత్వజ్ఞానముకలుగనేరదు, ఆత్మానుభవము గలుగనేరదు.

శ్రుతి॥ అధీత్య-చతురో-వేదాన్-సర్వశాస్త్రా-ణ్యనేకశః। బ్రహ్మతత్వం-నజానాతి-దర్వీ-పాకరసం-యథా॥ ముక్తికోపనిషత్తు.

తాత్ప॥ మధురమైన పదార్థములను వంటజేసి అందులో అపక కాడ వేసిపెట్టినప్పటికిన్ని ఆయపకకాడ ఆపదార్థములయొక్క రుచిని ఎరుగనేరనట్లు సకలశాస్త్రములుచదివి పండితుడైనను గురుకటాక్షమువలన వేదాంత శ్రవణమనన నిధిధ్యాసనములుగలవాడై తత్వజ్ఞానసంపన్నుడై ఆత్మానుభవమును జెందనియెడల, వాడు వ్యర్థుడగుచున్నాడు,

శ్రుతి॥ బహుశాస్త్ర-కథాకంథా-రోమంథేన-వృథైవ-కిం। అన్వేష్టవ్యం-ప్రయత్నేన-మారుతే-జ్యోతిరాంతరం॥ ముక్తికోపనిషత్తు.

తాత్ప॥ ఆంజనేయా సకలశాస్త్రములు చదివినందువలన ప్రయోజనములేదు, ముక్తిబొందనేరవు. ఈదేహమునందు వసించు పరబ్రహ్మమగు ఆత్మను అంతరంగదృష్టివలన దర్శించినయెడల ముక్తిబొందగలవు.

శ్రుతి॥ నైవమాత్మా-ప్రవచన-శతేనాపి-లభ్యతే। నబహుశ్రుతేన-నబుద్ధిజ్ఞానశ్రుతేన- నమేధయా-నవేదైర్నయజ్ఞై-ర్నతపోభిరుగ్రై-ర్నసాంఖ్యై-ర్నయోగై- ర్నాశ్రమై-ర్నాన్యై- రాత్మాన-ముపలభంతే॥ సుబాలోపనిషత్తు.

తాత్ప॥ ఈ ఆత్మానుభవము మాటలచేతను నిస్సారమగు శ్రవణముచేతను బుద్ధిచాతుర్యముచేతను యాగముచేతను వేదశాస్త్రాధ్యయనాదులవ

ల్లను తపస్సు చేయుటవల్లను సాంఖ్య తారాది యోగములచేతను వర్ణా శ్రమధర్మములు తప్పక అనుష్ఠించుటచేతను గలుగజాలదు.

శ్రుతి॥ అమృతేన-తృప్తస్య-పయసా-కింప్రయోజనం। ఏవం-స్వాత్మానం-జ్ఞాత్వా-వేదైః-ప్రయోజనం-కింభవతి॥ పైంగలోపనిషత్తు.

తాత్ప॥ అమృతపానముచేసినవానికి జలపానము చేయుటవలన ఫలములేనట్లు వేదాంతవిచారణచే ఆత్మానుభవము బొందిన వానికి వేదములతో పనిలేదు.

శ్రుతి॥ అత్యంతమలినో-దేహో-దేహీచాత్యంత-నిర్మలః। ఉభయోరంతరం-జ్ఞాత్వా-కస్యశౌచం-విధీయతే॥ ముక్తికోపనిషత్తు.

తాత్ప॥ తల్లిదండ్రులయొక్క శుక్లశోణితమువలన వచ్చిన ఈ మాంసశరీరము అశుద్ధము. ఇందువసించు ఆత్మనిర్మలమైనవాడు. గనుక ఈరెండుతత్వములను విచారించిన జ్ఞాని దేనికి శౌచము చేయును. అనగా అశుద్ధమైన దేహమునకే స్నానశౌచాదులు చేయవలయును గాని పరిశుద్ధుడగు ఆత్మకు స్నానశౌచాదులతో పనిలేదు, ఈ శౌచాదులవలన ఆత్మ పరిశుద్ధుడగుచున్నాడనుట వృథా భ్రమగానున్నది.

శ్రుతి॥ స్వస్వరూపస్య-విజ్ఞానాత్-నాధికం-తీర్థముచ్యతే॥ జ్ఞానవాసిష్ఠము.

తాత్ప॥ ఆత్మానుభవజ్ఞానమను తీర్థమునందు స్నానముచేసినవారే ముక్తిబొందుదురుగాని ఇతరులు బొందజాలరు.

శ్రుతి॥ ఉత్తిష్ఠ-జాగ్రత-ప్రాప్య-వరాన్-నిబోధత। క్షురస్య-ధారా-నిశితా-దురత్యయా-దుర్గం-పదం-తత్కవయో-వదంతి॥ కఠోపనిషత్తు.

తాత్ప॥ అజ్ఞానమనెడి మహాచీకటిలో నిద్రించు ఓ జనులారా! లెవండి, జాగ్రత్తనుబొందండి, నిజగురుకటాక్షమువలన ఆత్మానాత్మావివేక

ముముక్షువులకు వేదాంతవిచారణచేసి ఆత్మానుభవజ్ఞానమును పొందవచ్చును, గురుకటాక్షములేనివారికి ఆజ్ఞానము పట్టాకత్తులమీద నడచునట్లు బహుకష్టముగానుండును. అని చెప్పియున్నది. పంచకోశమయంబగు ఈశరీరమున ఆత్మవసించుచున్నాడు కాబట్టి పంచకోశములు ఇట్టివని తెలియకున్న ఆత్మ ఇట్టిదని తెలియజాలదు. పంచకోశముల లక్షణము చెప్పుచున్నాను వినుమని యిట్లనిరి.

పంచకోశవివేకము.

శ్రుతి॥ అంతశ్శరీరే-నిహితో-గుహాయాం॥ అథ్యాత్మోపనిషత్తు.

తాత్ప॥ ఈ ఆత్మ, పంచకోశంబులుగానుండెడు ఈ శరీరంబున వసించుచున్నాడుగాన పంచకోశములను పలానిదని తెలియనియెడల ఆత్మస్వరూపమిట్టిదని తెలియజాలదుగాన పంచకోశముల లక్షణంబులను చెప్పుచున్నాను శ్రద్ధతో వినుమని యిట్లనిరి. ఓ అంజనేయా ఈశరీరము అయిదుకోశములుగానున్నది అవి ఎవి అనగా అన్నమయము, ప్రాణమయము, మనోమయము, విజ్ఞానమయము, ఆనందమయములనబడును. కత్తిని ఒరయు, చింతపండును చింతగుల్లయు, తంబురను గవిసెనయు కప్పుకొని వాటిని కనబడకజేయునట్లు, ఆత్మను ఈకోశములు కప్పుకొని కనబడకుండా జేయును. అయితే జ్ఞానస్వరూపుడగు ఆత్మను అజ్ఞానస్వరూపములగు ఈ కోశములు ఎట్లు కనబడకుండా చేయుచున్నదనగా సూర్యకిరణములవలన గలిగిన మేఘములు సూర్యుని కప్పుకొని కనబడకుండా జేయునట్లున్ను అగ్నివలన కలిగిన ధూమము ఆయగ్నిని కప్పుకొని కనబడకుండాజేయునట్లున్ను ఆత్మ సత్తువలనగలిగిన ఈకోశములు ఆత్మనుకప్పుకొని కనబడకుండా జేయుచుండును, ఐతే కత్తిని ఒరయున్ను చింతపండును దాని గుల్లయున్ను కప్పుకొని ఒక్కటిగాతోచుచుండినను పరీక్షించి చూచునప్పుడు కత్తి వేరు ఒర వేరుగాను, చింతపండు వేరు దానిగుల్ల వేరుగా

ను తోచుచున్నట్లు ఆత్మను ఈపంచకోశములు కప్పుకొని ఒక్కటిగా తోచుచున్నను తత్వవివేకమువలన ఆత్మవేరు పంచకోశములు వేరుగా తోచును అని శ్రీరామచంద్రుండు చెప్పగా శ్రీఆంజనేయుండు స్వామీ రామచంద్రా పంచకోశములకంటెను వేరుగానుండు ఆత్మకు ఆపంచకోశములతోడ కూటమి యెట్లుగలిగెను అనియడుగగా శ్రీరామచంద్రుండు చెప్పుచున్నాడు, ఓ ఆంజనేయా అన్యోన్య అధ్యాసమువలనే గలిగెను. ఈ వస్తువుయొక్క ధర్మము ఆవస్తువునందును ఆవస్తువుయొక్క ధర్మము ఈవస్తువునందును తోచుట అధ్యాసమనబడును. అట్టి అధ్యాసమువలన ఆత్మకును పంచకోశములకున్ను కూటమిగలిగెను, ఎట్లనగా.

శ్రుతి॥ అన్నరసేనైవ-భూత్వాన్న-రసేనాభివృద్ధిం-ప్రాప్యాన్న-రసమయ-పృథివ్యాం-యద్విలీయతే - సోన్నమయః - కోశః॥
పైంగలోపనిషత్తు.

తాత్ప॥ మనము భుజించు అన్నరసమే శుక్లశోణితంబులగుచు స్త్రీపురుషులు సంభోగింపగా అవి ఒక్కటిగాకలిసి తల్లిగర్భమందు నిలిచి పిండరూపమై పిమ్మట నానాట మాంసము నెత్తురు నరములు ఎముకలు రోమములు చర్మము మొదలగు సప్తధాతువులుగలిగి దశమాసములు నిండినంతనే శిరస్సు నేత్రములు మొదలగు అవయవములతోడ శిశురూపముగా తల్లిగర్భమునుండి జన్మించి నానాట అన్నరసముచేత వృద్ధిజెంది కడపట కొన్నాళ్లకు క్షీణించి మట్టితోడ మట్టిగా లయించిపోయెడు స్తంభమువలె స్థూలముగానుండు మాంసశరీరమే అన్నమయకోశమనబడును. దీనికిని ఆత్మకున్ను కూటమి ఎట్లువచ్చెననగా, నేను బ్రాహ్మణుడను నేనుశూద్రుడను నేనుపురుషుడను నేను స్త్రీని అనెడు జాతిభేదములున్ను నేను బ్రహ్మచారిని నేనుగృహస్థుడను నేనుసన్యాసిని అనెడు ఆశ్రమభేదములున్ను నేనుబాలుడను నేనువృద్ధుడను అను వయోభేదములున్ను నేనుశ్రోత్రియుని నేనుచావగల

ను నేను పెరుగుచున్నాను నేను చిక్కిపోతిని అను షడ్వికారములున్ను
నేను భారద్వాజగోత్రుడను నేను కాశ్యపగోత్రుడను ఇది మొదలగు గో
త్రభేదములున్ను నేను రాముడను నేను గోవిందుడను అను నామభేద
ములున్ను నేను ఎఱ్ఱనివాడను నేను నల్లనివాడను అను వర్ణభేదములున్ను
నేను పొట్టివాడను నేను పొడుగువాడను అను రూపభేదములున్ను నేను
శైవుండను నేను వైష్ణవుండను నేను స్మార్తుండను అను మతభేదములు
న్ను నేను పౌరాణికుడను నేను దీక్షితుడను నేను అవధానిని అను వేష
భేదములున్ను ఇది మొదలైనవి స్థూలశరీరమగు అన్నమయ కోశమున
కుగల ధర్మములే గాని ఈకోశమునకంటె వేరుగానుండు సాక్షిస్వరూ
పుడగు ఆత్మకు ఎంతమాత్రమున్ను లేవు, అయితే భ్రాంతివలన ఆత్మస్వ
రూపుడగు తనకు గలిగినట్లున్ను, (నా దేహము లెస్సగానున్నదని) అనుటవ
లన ఆత్మయొక్క సత్యజ్ఞానానందలక్షణము దేహమునందున తోచుచు
న్నదిగాన ఆత్మకున్ను అన్నమయకోశమునకున్ను కూటమి గలిగెను.

శ్రుతి॥ కర్మేంద్రియైః-స్సహ-ప్రాణాది-పంచకం । ప్రాణమయ-కో
శః॥ పైంగలోపనిషత్తు.

తాత్ప॥ వాక్కు పాణి పాదము ఉపస్థ గుదము అను కర్మేంద్రి
యములైదున్ను, ప్రాణ అపాన ఉదాన వ్యాన సమానములనైదు
పంచప్రాణములున్ను గూడి ప్రాణమయకోశమనబడును, దీనికిన్ని ఆ
త్మకున్ను కూటమి ఎట్లుగలిగెననగా నేను ఆకలిచేత తపించుచున్నాను,
నాకునిండా దప్పిగానున్నది, నేను బలశాలిని నేను క్రియావంతుడను నే
ను వాచాలకుడను నేను దాతను నేను భూసంచారిని నేను మలమూత్రము
లువిడుచుచున్నాను నేను సంభోగించుచున్నాను నేను మూగవాడను
నేను చేయిలేనివాడను నేను కాళ్లులేనివాడను నేను నపుంసకుడను ఇది
మొదలగు ధర్మములు, కర్మేంద్రియములు ప్రాణవాయువున్ను గూడిన
ప్రాణమయకోశ ధర్మములేగాని, ఈకోశమునకంటెను వేరుగానుండు
సాక్షిస్వరూపుడగు ఆత్మకు ఎంతమాత్రమున్ను లేవు, అయితే ఆత్మస్వరూ

భుజగుతనకు ఈధర్మములు గలిగినట్లున్ను (నాప్రాణము తెప్పగానున్నదని) అనుటవలన ఆత్మయొక్క సత్యజ్ఞానానందలక్షణములు ప్రాణమునందును గలిగినట్లు తోచుటవలన ఆత్మకున్ను ప్రాణమయకోశమునకున్ను కూటమిగలిగెను.

శ్రుతి॥ జ్ఞానేంద్రియైస్సహ-మనః-మనోమయకోశః॥ పైంగలోపనిషత్తు.

తాత్ప॥ చెవులు దేహచర్మము నేత్రములు మొదలగు జ్ఞానేంద్రియములయిదున్ను మనస్సున్ను గూడి మనోమయకోశమనబడును దీనికిన్ని ఆత్మకున్ను కూటమి ఎట్లు కలిగెననగా నేను సంకల్పవికల్పములు గలవాడను నేనుదుఃఖిని నేను మోహిని కామిని నేను ద్వేషిని నేను రాగిని నేనువినుచున్నాను నేనుచూచుచున్నాను నేనుతాకుచున్నాను నేనురుచిచూచుచున్నాను నేనువాసనచూచుచున్నాను నేనుచెవిటివాడను నేనుగ్రుడ్డివాడను నేనుముక్కులేనివాడను నేనునాలికలేనివాడను ఇవిమొదలగువికారములు, జ్ఞానేంద్రియములున్ను సంకల్పవికల్ప రాగ ద్వేష కామక్రోధాది రూపములుగానుండు మనస్సున్ను గూడిన మనోమయకోశముయొక్క ధర్మములేగాని, ఈకోశమునకంటెను వేరుగానుండు సాక్షిస్వరూపుడగు ఆత్మకు ఈధర్మములు ఎంతమాత్రమున్ను లేవు. ఆత్మస్వరూపుడగు తనకు ఈధర్మములు గలిగినట్లున్ను (నామనస్సు తెప్పగానున్నదని) అనుటవలన ఆత్మయొక్క సత్యజ్ఞానానంద లక్షణములు మనస్సునందును గలిగినట్లు తోచుటవలన ఆత్మకున్ను మనోమయకోశమునకున్ను కూటమి గలిగెను.

శ్రుతి॥ జ్ఞానేంద్రియైస్సహ-బుద్ధిర్విజ్ఞాన-మయకోశః॥ పైంగలోపనిషత్తు.

తాత్ప॥ జ్ఞానేంద్రియంబులైదున్ను బుద్ధిన్ని గూడి విజ్ఞానమయకోశమనబడును. దీనికిన్ని ఆత్మకున్ను కూటమి ఎట్లుకలిగెననగా నేనుసకలకార్యములను నిశ్చయించువాడను నేనుఊహాపోహలు గలవాడను

నేను చదువుండను నేనుఏకసంతగ్రాహిని నేనుద్విసంతగ్రాహిని నేను శ్రోత్రియుండను నేను విరక్తుండను నేనుపండితుండను. నేనుస్వర్గాది దేవలోకములకు పోవువాడను ఇవిమొదలగు ధర్మములు, జ్ఞానేంద్రియంబులున్ను నిశ్చయవృత్తిగల బుద్ధిన్ని గూడిన విజ్ఞానమయకోశమునకు గల ధర్మములేగాని, ఈకోశమునకంటె వేరుగానుండు సాక్షిస్వరూపుడగు ఆత్మకు ఎంతమాత్రమున్ను లేవు. అయితే ఆత్మస్వరూపుడగు తనకు ఈధర్మములు గలిగినట్లున్ను (నాబుద్ధి నిండా జ్ఞానముతోడనున్నదని) అనుటవలన ఆత్మయొక్క సత్యజ్ఞానానందాది లక్షణములు బుద్ధియందున్ను భ్రాంతిచే దోచుటవలన ఆత్మకున్ను విజ్ఞానమయకోశమునకున్ను కూటమి కలిగెను.

శ్రుతి॥ ఏతత్-కోశత్రయం-లింగశరీరం॥ పైంగలోపనిషత్తు.

తాత్ప॥ ప్రాణమయ మనోమయ విజ్ఞానమయములనెడు ఈమూడుకోశములు గూడి సూక్ష్మశరీరము లేక లింగశరీరమనబడును, మరణించినతర్వాత ఈలింగశరీరముతోడనే జీవుడు స్వర్గాది లోకాంతరములకుం బోవుచు మరల తల్లిగర్భంబు నస్థూలశరీరంబునం జొచ్చి పుట్టుచు చచ్చుచుండును. కాబట్టి ఈలింగశరీరము భంగముకాకుండిన ముక్తిలేదు. ఐతే అజ్ఞానమనెడి కారణశరీరము నశింపకుండినయెడల లింగశరీరము భంగము కాజాలదుగాన అజ్ఞానమనెడి కారణశరీరము నశింపజేయవలయు. దానినశింప జేసినయెడల లింగశరీరము నశించి జీవుడు ముక్తిజెందగలడు.

శ్రుతి॥ స్వరూపాజ్ఞాన-మానందమయ-కోశః॥ పైంగలోపనిషత్తు.

తాత్ప॥ అజ్ఞానమున్ను ప్రియ మోద ప్రమోదములనెడి త్రివిధ సంతోషములున్ను గూడి ఆనందమయకోశమనబడును. ఇదే కారణశరీరము. తనకు ఇష్టమైన వస్తువును చూచినంతనే కలుగు సంతోషము ప్రియమనబడును. ఆవస్తువు తనచేతికి లభించినమాత్రమున గలుగు సంతోషము మోదమనబడును. ఆవస్తువు భుజించినతర్వాత గలిగిన సం

తోషము ప్రమోదమన బడును. ఈ ఆనందమయకోశమునకున్ను ఆత్మకున్ను కూటమి ఎట్లుగలిగెననగా నేను అనుభవించువాడను నేనుసంతోషముగలవాడను నేనుసుఖిని సాత్వికుడను రాజసుండను నేను తామసుండను నేనుఅజ్ఞానిని నేనుమూఢుడను నేనుఅసంతుష్టిని నేను అవివేకిని నేనుభ్రమగలవాడను ఇవిమొదలగుధర్మములు, అజ్ఞానము ప్రియ మోద ప్రమోదములున్ను గూడిన ఆనందమయ కోశముయొక్క ధర్మములేగాని దీనికంటెను వేరుగానుండు సాక్షియగు ఆత్మకు ఇవి ఎంతమాత్రమున్ను లేవు, అయితే ఈ ఆనందమయకోశధర్మములు వి ఆత్మస్వరూపుడగు తనకు గలిగినట్లున్ను (నాఅజ్ఞానము లెస్సగానున్నది) అనుటవలన ఆత్మయొక్క సల్లక్షణము ఈఆనందమయకోశమునందును గలిగినట్లు భ్రాంతిచే దోచుటవలన ఆత్మకున్ను ఆనందమయ కోశమునకున్ను కూటమి కలిగెను. ఓ ఆంజనేయా ఇట్లు పంచకోశములయొక్కధర్మములు ఆత్మయందును ఆత్మయొక్క సత్యజ్ఞానానంద లక్షణములు పంచకోశములందున్ను తోచుచుండినను ఈపంచకోశములకంటె ఆత్మ వేరుగానున్నది. ఎట్లనగా ఒకడు నాఆవు నాదూడ నాభార్య నాబిడ్డ నాకొయ్య అనిచెప్పినప్పుడు ఎట్లు ఆయావు దూడ మొదలగువానికంటెను వాడు వేరుగానుండుచు చెప్పుచున్నాడో అట్లు నాశరీరము నాప్రాణము నామనస్సు నాబుద్ధి నాఅజ్ఞానము అని తన్ను సంబంధించుకొని తోచెడి ఈపంచకోశములకంటెను ఆత్మస్వరూపుడగు తాను వేరుగానేయున్నాడు, మరియు ఒకనియొక్క ఆవు దూడ చిక్కిపోయినను లేక బలిసియున్నను లేక వానిపెండ్లాము గుణవంతురాలుగానున్నను లేక మూర్ఖురాలుగానున్నను దానియొక్క గుణములు వానికిఅంటనట్లు అన్నమయకోశ సంబంధములగు జాతికుల గోత్రరూపనామాది వికారమున్ను ప్రాణమయకోశసంబంధమగు ఆకలిదప్పి మొదలగువికారములు, మనోమయకోశసంబంధమగుసంకల్పవికల్పాది వికారములున్ను విజ్ఞానమయకోశ సంబంధమగు కర్తృత్వాది వికారము

లున్ను ఆనందమయకోశ పంచకములగు శుక్త్యాది వికారములున్ను ఈకోశములకంటె వేరుగా సాక్షిగానుండు ఆత్మస్వరూపమును తెలియ లేవు. కాను నిర్వికార సత్యజ్ఞానానంద స్వరూపుడని అభిప్రాయము. అయితే అవి యూడ పిండ బ్రహ్మాండములయినవి తనతో కూడక వేరుగా బాహ్యవస్తువులుగానున్నవి కాబట్టి కావున తన వళువునే తాను వేరే తన పిండాండము వేరే అనియూ ఎరుగవచ్చును, అట్లుగాక ఆత్మపం చకోశములతోడ కలిసికొని ఒక్కటిగానున్నది కాబట్టి పంచకోశము లకంటెను వేరుగానున్నదనేటి జ్ఞానము ఎట్లు గలుగునంటే, జలము ఉష్ణము రెండున్ను గలిసి, ఉండినప్పటికిన్ని చేతితో అంటిచూచి బుద్ధిచేత ఉష్ణము వేరు జలము వేరు అని యెరుగునట్లున్ను గోడయందు వ్రాయబడిన చిత్రములు గోడతో కలిసికొని ఒక్కటిగా తోచుచున్న ప్పటికిన్ని బుద్ధిచేత గోడ వేరు చిత్రము వేరు అని యెరుగునట్లు ఆత్మపంచ కోశములతోడ కలిసికొని ఏకముగా తోచుచున్నను బుద్ధిచేత ఆత్మవే రు పంచకోశములు వేరు అని యెరుగవచ్చును. అంజనేయా ఇదివరకు పంచకోశములను ఒక వస్తువుగా నుంచుకొనికొని వీనికంటెను ఆత్మ వేరు నున్నదని ఆత్మను ఎరుగుటకుగాను చెప్పితిని, అయితే యథార్థముగా విచారించిచూడగా త్రాటియందు ఆరోపించబడిన సర్పము త్రాటి కంటెను వేరుగా లేనిరీతిని ఆత్మయందు ఆరోపించబడిన పంచ కోశములు ఆత్మకంటెను వేరుగా లేదునుమా. అయితే ఆత్మకంటె పంచ కోశములు వేరుగాలేదని యెరిగినప్పటికిన్ని నా చేయి నా కాలు నా దేహ ము నా ప్రాణము నా మనస్సు నా బుద్ధి అని వేరువేరుగా వ్యవహారమున్న దిగాని లేకపోలేదు, అయితే మట్టివలన గలిగిన కుండలు చట్టి మొదల గునవి ఆ మట్టికంటెను వేరుగా నానావిధ నామరూపములతో వేరువేరు గా తోచుచుండినను సూక్ష్మబుద్ధిచేత మట్టికంటెను వేరుగా అవి ఒక పదార్థముగా లేనవి ఎరిగినరీతి ఆత్మయందు ఆరోపించబడిన పంచకో శములున్ను వ్యవహారమునందు వేరువేరుగా తోచుచున్నప్పటికిన్ని

అధిష్ఠానమగు ఆత్మకంటెను వేరైనవస్తువులుగా లేదనియు సూక్ష్మబుద్ధి చేత ఎరుగవచ్చును. ఇట్లు ఎరుగుటే పంచకోశవ్యతిరిక్తజ్ఞానము అన బడును. ఈజ్ఞానవిచారణవలన ఫలమేదంటివా ఆత్మ అవస్థాత్రయ ములందును అనుస్యూతుడై యున్నాడనియు, పంచకోశములు అవస్థా త్రయములందును అనుస్యూతములై యుండలేదనియు మరియు పంచకో శములున్ను వానివికారములున్ను తోచుచుండినప్పటికిన్ని అవి ఆత్మ స్వరూపుడగు తనకంటె వేరుగాలేదనియు ఎరుగవలయును. ఇట్లు ఎరిగి నప్పటికిన్ని నేనుతిన్నాను, నేనుఅనుభవించినాను, నేనుజలముత్రాగితిని అని వ్యవహారములున్న దేగాని పోలేదు. అయినను ఎండమావులందు జలము లేదనిఎరిగినప్పటికిన్ని ఆఎండమావులందు జలముమాత్రముఉం డునట్లు కనబడుచుండును, అట్లు ఆత్మస్వరూపుడగు తనకంటెను వేరు గా పంచకోశములున్ను వానివికారములున్ను ఒకపదార్థముగాలేదని యెరిగినప్పటికిన్ని భ్రాంతిచే ఆత్మకంటెను ఈపంచకోశములు వేరు గానుంచునట్లు తోచుచుండును. అట్లు తోచుచున్నను బంగారమే నానావిధ నామరూపములతో నానావిధ భూషణములుగాతోచున ట్లున్ను, మట్టియె కుండలుచట్లుగా తోచునట్లున్ను, ఆత్మస్వరూపుడ గు తానే పంచకోశములుగాను, నానావిధ నామరూపములుగాను తో చుచున్నాడేగాని యథార్థముగా విచారించిచూడగా (ఆత్మనో-నా న్యత్కించన-కించన, ఆత్మైవేద-మమృతం-సర్వం, నేహనా-నాస్తి-కిం చన.) అనెడి బృహదారణ్యోపనిషత్తు రీతిగా ఆత్మస్వరూపుడగు తన కంటెను వేరుగా ఏపదార్థమున్ను లేదనియు, మరియు రజ్జుసర్ప భ్రాంతిరీతిని పంచకోశములున్ను సర్వ ప్రపంచమున్ను ఆత్మస్వరూ పుడగు తనయందు భ్రాంతిచే వేరువేరుగా తోచుటవలన అవి కల్పి తంబులనియు అసత్యంబులనియు, ఆత్మస్వరూపుడగు తాను సత్యజ్ఞానా నంద నిత్యనిర్మల నిర్వికార [illegible] సర్వపరిపూర్ణ కేవలసాక్షిమా త్ర పరబ్రహ్మమనియు ఎరిగి [illegible] ఆనందించువాడే, ముక్తుడని అభిప్రాయము.

జీవ లక్షణము.

శ్రుతి॥ గుహాంప్రవిష్టౌ-పరమే-పరార్ధ్యే। ఛాయాతపౌ-బ్రహ్మవిదో వదంతి॥ కఠోపనిషత్తు.

తాత్ప॥ ఎండయు, ప్రతిబింబమగు నీడయు వలె పరబ్రహ్మమగు ఆత్మయు ప్రతిబింబమగు జీవుడున్ను ఏరిద్దరు ఈదేహమున వసించుచున్నారు.

శ్రుతి॥ ఏకధా-బహుధాచైవ-దృశ్యతే-జలచంద్రవత్॥ త్రిపురాతాపిన్యుపనిషత్తు.

తాత్ప॥ ఒక్కచంద్రుడే అనేకనీళ్లకుండలందు ప్రతిబింబించి అనేక చంద్రులుగా తోచునట్లు, పరబ్రహ్మమగు ఆత్మ ఒక్కడే నానాజంతువులయొక్క శరీరంబులలోపల నానా అంతఃకరణములందు ప్రతిబింబించి అనేక జీవులుగా తోచుచుండును.

శ్రుతి॥ అంతఃకరణ-ప్రతిబింబ-చైతన్యం-యత్-తదేవావస్థా-త్రయ-భాగ్భవతి॥ పైంగలోపనిషత్తు.

తాత్ప॥ అంతఃకరణము బాహ్యసంచారము చేయుటవలన మనస్సని చెప్పబడును, అంతస్సంచారము చేయుటవలన బుద్ధి అనబడును. అంతఃకరణ ప్రతిబింబమే జీవుడనబడును. ఈజీవుడు జాగ్రత స్వప్న సుషుప్తులనెడి అవస్థాత్రయములకు లోబడినవాడగుచు ఆయా అవస్థలందలి విషయంబు లనుభవింపుచుండును. అయితే ఆత్మ ఈఅవస్థాత్రయములకు లోబడనివాడై సాక్షిమాత్రుడుగానుండును. అద్దము జడపదార్థము, దానియందలి ప్రతిబింబమున్ను కల్పితమగుచు జడపదార్థమగుచున్నది. అట్లు అంతఃకరణము జడపదార్థము, దానియందలి ప్రతిబింబమున్ను కల్పితమగుచు జడపదార్థమగుచున్నదో కాబట్టి జీవుడు (చేతనుడు అని) అనగా జ్ఞానస్వరూపుడనుచు నిత్యుడనుచు ఎట్లుచెప్పవచ్చుననగా (తస్యభాసా-సర్వమిదంవిభాతి.) కఠోపనిషత్తురీతిని

అగ్నిసంబంధమగు కట్టెలున్ను అయగ్నిరూపమునుబొంది అగ్నిరీతిగానే ఇతరపదార్థములను దహించునట్లు అంతఃకరణమున్ను దానియందలి ప్రతిబింబమున్ను జ్ఞానస్వరూపుడగు ఆత్మను ఆశ్రయించి ఒక్కటిగా సంబంధించియుండుటవలన ఆప్రతిబింబమునకు ఆత్మరీతిగా (చేతనత్వము) అనగా నామనస్సు నాదేహము (అవి ఎరిగెడి జ్ఞానము గలుగుట వలన, అది చేతనుడన్నియు జీవుడనియు చెప్పబడును. ఆత్మయొక్క సంబంధములేనియెడల అంతఃకరణమున్ను దానియందలి ప్రతిబింబమున్ను జ్ఞానములేనట్టి జడపదార్థములుగానుండును. కాబట్టి (ఆత్మేంద్రియ-మనోయుక్తం-భోక్తేత్యాహు ర్మనీషిణః) అను కఠోపనిషత్తు రీతిగా ఆత్మ అంతఃకరణము ప్రతిబింబము ఈమూడున్ను చేరి మొత్తమునకు జీవుడని చెప్పబడును. ఐతే యథార్థముగా విచారించి చూడగా అంతఃకరణ ప్రతిబింబమే జీవుడగుచున్నాడు.

శ్రుతి॥ సదావివేక-ప్రకృతిసంగత్యా-తత్ర-మువ్యతే॥ నానాయోని-శతంగత్వా-శేతేసౌ-వాసనావశాత్ । విమోక్షాత్-సంచరత్యేవ-మత్స్యః-కూలద్వయం-యథా॥ త్రిశిఖిబ్రాహ్మణోపనిషత్.

శ్రుతి॥ కర్మేంద్రియాణి-జ్ఞానేంద్రియాణి - తత్త్వద్వివయాః - ప్రాణాః । సంస్కృత్య-కామకర్మాన్వితా-విద్యాభూత-వేష్టితో-జీవో। దేహాంతరం-ప్రాప్య-లోకాంతరం-గచ్ఛతి । ప్రాక్కర్మ-ఫలపాకేన-ఆవర్తాంతర-కీటవత్ । విశ్రాంతిం-నైవగచ్ఛతి॥ పైంగలోపనిషత్.

శాత్వ॥ అయితే ఆకాశచంద్రునివలె జలచంద్రుడున్ను కదలక మెదలకుండినను జలము కదలుటవలన జలచంద్రుడున్ను కదలుచుండును. అట్లు నిర్వికార పరబ్రహ్మమగు ఆత్మయొక్క ప్రతిబింబమగు జీవుడున్ను నిర్వికారుడుగా ఉండినప్పటికిన్ని ఈజీవుడు మాయామోహితుడై అజ్ఞానియగుచు, సంకల్పవికల్పములు కర్తృత్వాది వికార

ములు గలిగి పాదరసమువలె చలించెడు అంతఃకరణముతో గూడుకొని నేను నాదేహము నాభార్య అనెడి దేహాభిమాన-అహంకార మమకార, కామ క్రోధ లోభ మోహ మద మత్సరాది గుణములుగలవాడై స్థూలశరీరముద్వారా అనేక కర్మములఁజేయుచు, తత్ఫలంబులనుభవింపుచు మరణించినతర్వాత సూక్ష్మశరీరముతో గూడుకొని సూక్ష్మరూపియగుచు స్వర్గనరకాదులంజేరి సుఖదుఃఖము లనుభవింపుచు మరల కర్మశేషంబునకుగాను పూర్వకర్మము ననుసరించి నానాయోనులందు పుట్టుచు మరల చచ్చుచు, ఇట్లు ఒకగుంటయందు చిక్కుకొని ఆగుంటను విడిచి బయటికి పోవుటకు శక్తిలేక ఈ గట్టునకును ఆగట్టునకును తిరుగుచు అల్లాడుచుండు చేపపిల్ల రీతిని, మరియు సుడినీటిలోదగలుకొని దానితప్పించుకొనిపోవుటకు శక్తిలేక చుట్టిచుట్టి తిరుగుచుండు కీటకమురీతిగాను, ఈ జీవుడు జనన మరణ దుఃఖసాగరమున మునిగి దానిదాటి తప్పించుకొని పోవుటకు శక్తిలేక అల్లాడుచుండును.

శ్రుతి॥ సత్కర్మ-పరిపాకతో-బహూనాం - జన్మనామంతే - నృణాం-మోక్షేచ్ఛా-జాయతే । తదా-సద్గురుమాశ్రిత్య - చిరకాలసేవయా-బంధాత్ - మోక్షం-కశ్చిత్ - ప్రయచ్ఛతి॥
పైంగలోపనిషత్.

తాత్ప॥ ఇట్లు అనేకజన్మములందు జేసిన పుణ్యవిశేషంబువలన మానవజన్మమెత్తి మోక్షముంబొందవలయుననెడి కోరికిగలవాడై సద్గురువు నాశ్రయించి వారికి చతుర్విధ శుశ్రూషలుచేయుచు వేదాంతశ్రవణముచేసి అందువలన ఆత్మానాత్మ వివేకముగలవాడై, తాను పరబ్రహ్మము ఆత్మయొక్క ప్రతిబింబమనియు, తనకు ఈ జీవస్వరూపము కల్పితంబనియు, నిర్వికార పరబ్రహ్మము ఆత్మ స్వరూపమే తననిజస్వరూపంబనియు తెలిసి, తానే పరబ్రహ్మమని నిశ్చయించి నిర్వికారుడై అహంకార మమకారములులేనివాడై ఉపశాంత చిత్తుడై సదా

ఆత్మధ్యానముంజేయుచు తదాకారముగానుండుచు (ప్రజ్ఞానఘన-ఏవై తేభ్యో-భూతేభ్య-స్సముత్థాయ-తాన్యేవాను-వినశ్యతి॥) అని యాజ్ఞవల్క్యుడు మైత్రేయి అనెడు స్త్రీకి బోధించిన శ్రుతిప్రకారము, ప్రారబ్ధకర్మము నశించినతోడనే దేహమున్ను జీవోపాధిన్ని నశించి, (బ్రహ్మవేద-బ్రహ్మైవ-భవతి) అను శ్రుతిరీతిగా ఘటాకాశమహాకాశములు కలిసి ఏకమైనట్లు అఖండ సచ్చిదానంద పరబ్రహ్మమునందు ఐక్యమగుచు నిత్యముక్తుడగుచున్నాడు.

శ్రుతి॥ ఏకో-బహూనాం-యోవిదధాతి కామాన్॥ కఠోపనిషత్తు.

తాత్ప॥ ఓ ఆంజనేయా! పరబ్రహ్మమగు ఆత్మ ఒక్కడే సకల జీవసాక్షిగానుండుచు వారివారి యిష్టానుసారముగా ఫలమునిచ్చుచున్నాడు. అనగా బ్రహ్మమేతాను తానేబ్రహ్మము అని అఖండభావముగల జ్ఞానులకు తనలో ఐక్యమును కలిగించుచున్నాడు. బ్రహ్మము వేరు తాను వేరు అని భేదభావముగలవారికి అపరబ్రహ్మముతనలో ఐక్యము గలిగించక వేరుగానే భేదరూపములుగలవాడుగానే తోచుచున్నాడు.

ఐక్యబోధ.

శ్రుతి॥ అవ్యక్త-లేశాజ్ఞానాచ్ఛాదిత-పారమార్థిక-జీవస్య। తత్త్వమస్యాది-వాక్యాని - బ్రహ్మైకతాం-జగుః॥ పైంగలోపనిషత్తు.

తాత్ప॥ ఓ ఆంజనేయా! ఈలోకమునందు వసించు మనుష్యులు మొదలుకొని సకలమైనజంతువులున్ను జీవులు అనియే చెప్పబడును. పరబ్రహ్మముయొక్క ప్రతిబింబమగు ఈజీవుడు అవ్యక్తశక్తి యనబడు అజ్ఞానముచే కప్పబడియున్నాడు. ఇట్టిజీవుడు బ్రహ్మైక్యమును బోధించునట్టి తత్త్వమస్యాది మహావాక్య విచారణచేయుటవలన జననమరణములులేనివాడై బ్రహ్మైక్యమను ముక్తిని బొందునుగాని ఇతరములైన

న వానివలన పొందబడలేదు. (తత్త్వమసి) అనగా జీవుడవగు నీవు అపరబ్రహ్మమే అగుచున్నావు అనియర్థము.

శ్రుతి॥ పరజీవోపాధీ-మాయావిద్యే-విహాయ। తత్త్వంపద-లక్ష్యం-
ప్రత్యగభిన్నం-బ్రహ్మ-తత్త్వమసీతి॥ పైంగలోపనిషత్తు.

తాత్ప॥ మాయాప్రతిబింబమగు ఈశ్వరునికి అధిష్ఠానమై సాక్షిగానుండు చైతన్యమే పరమాత్మ అనబడును. అంతఃకరణ ప్రతిబింబమగు జీవునకు అధిష్ఠానమై సాక్షిగానుండు చైతన్యమే ప్రత్యగాత్మ అనబడును. ఒక్క ఆకాశమే ఘటోపాధివలన ఘటాకాశమనియు మఠోపాధివలన మఠాకాశమనియు గృహోపాధివలన గృహాకాశమనియు గోపురోపాధివలన గోపురాకాశమనియు నానావిధములుగా చెప్పబడునట్లు, పరబ్రహ్మమగు ఆత్మ ఒక్కడే ఈజీవజంతువుల శరీరమందు వసించుటవలన ప్రత్యగాత్మయనియు, బ్రహ్మరుద్రేంద్రాది దేవతాశరీరములందు వసించుటవలన పరమాత్మయనియు చెప్పబడును. మహాకాశమే ఘటాకాశమైనట్లున్ను ఘటాకాశమే మహాకాశమైనట్లున్ను ప్రత్యగాత్మయే పరమాత్మగాను పరమాత్మయే ప్రత్యగాత్మగాను సమరసైక్యమును బొందుచుండును. ఈరెంటికిన్ని సత్యజ్ఞానానంద లక్షణములు సహజములుగాన ఇది ఏకమేగాని ఎంతమాత్రమున్ను భేదములేదు. అయితే. మేఘజలమునందు ప్రతిబింబించిన ఆకాశమున్ను ఘటజలమునందు ప్రతిబింబించిన ఆకాశమున్ను కల్పితంబులగుటవలన వీటికి ఐక్యముగలుగబోలదు. అట్లు మాయయందు ప్రతిబింబించిన ఈశ్వరుడున్ను అంతఃకరణమునందు ప్రతిబింబించిన జీవులున్ను ప్రతిబింబములగుచు మిథ్యాస్వరూపంబులగుటవలన ఈరెంటికిన్ని ఐక్యము గలుగబోలదు. కాబట్టి ఓ అంజనేయా! నీకు జీవస్వరూపంబు కల్పితంబు, ఆత్మస్వరూపమే నీనిజస్వరూపముగాన నీవుజీవుడవను భ్రాంతిని విడిచిపెట్టి నీవు ప్రత్యగాత్ముడవనియు ప్రత్యగాత్మస్వరూపుడవగు నీవే పరమాత్మ అనియు, సమరసైక్య భావమును బొందుము.

శ్రుతి॥ మాయావిద్యే-విహాయైవ-ఉపాధీ-పరజీవయోః। అఖండ-
సచ్చిదానందం-పరం-బ్రహ్మ-విలక్ష్యతే॥ అధ్యాత్మోపనిషత్తు.

తాత్ప॥ ఓ ఆంజనేయా! మాయాప్రతిబింబమగు ఈశ్వరునికిన్ని అంతఃకరణ ప్రతిబింబమగు జీవునకున్ను జననమరణ సుఖదుఃఖాది సకలవికారములున్ను ఉపాధులున్ను గలవుగాని, ప్రత్యగాత్మ పరమాత్మలకు ఏవికారములున్ను లేక, అఖండ సచ్చిదానంద మయములుగానున్నవిగాన, నీవు జీవుడవను భ్రాంతిని విడిచి ప్రత్యగాత్మ వనుచు నిశ్చయించి ప్రత్యగాత్మస్వరూపుడవగు నీవే పరమాత్మ అనియు ఐక్య భావమును బొందుము.

శ్రుతి॥ తత్త్వమసి-త్వంతదసి-త్వంబ్రహ్మాసి। అహంబ్రహ్మాస్మి-ఇత్యనుసం
ధానంకుర్యాత్॥ పైంగళోపనిషత్తు.

తాత్ప॥ ఆత్మస్వరూపుడవగు నీవే బ్రహ్మము, ఆపరబ్రహ్మమే నీవు, కాబట్టి సకల తలంపులుమాని ఆత్మస్వరూపుడగు నేనే బ్రహ్మమని సదా ఆత్మానుసంధానము చేయుచుండుము.

శ్రుతి॥ త్వమేవాహం-నభేదోస్తి-పూర్ణత్వాత్-పరమాత్మనః॥ మం
డలబ్రాహ్మణోపనిషత్తు.

తాత్ప॥ ఓ ఆంజనేయా! నీవే నేను, నేనే నీవు, మనమిద్దరమున్ను సర్వపరిపూర్ణ పరబ్రహ్మమగు ఆత్మస్వరూపులమే. మనమిద్దరమున్ను ఏకపరబ్రహ్మమే. మనకిద్దరికిని సత్యముగా ఏయొక్క భేదమున్ను లేదు.

ఓంకార నిర్ణయం.

శ్రుతి॥ సర్వేవేదా-యత్పదమామనంతి। తపాంసి-సర్వాణిచ-యద్వ
దంతి। యదిచ్ఛంతో-బ్రహ్మచర్యం-చరంతి। తత్తేపదం-
సంగ్రహేణ-బ్రవీమ్య-మిత్యేతత్॥ కఠోపనిషత్తు.

తాత్ప॥ ఋగ్యజుస్సామాది వేదములున్ను సకల ఉపనిషత్తులున్ను ఏపరబ్రహ్మమును ప్రతిపాదించుచున్నవో, సకలమైన తపస్సులున్ను

యేపరబ్రహ్మమునుగురించిచెప్పబడియున్నదో, మరియు ఏపరబ్రహ్మపదమును గోరినవారగుచు లోకులు గురుకులవాసముచేయుచున్నారో అటువంటి పరబ్రహ్మపదమును నీకు సంగ్రహించి చెప్పుచున్నాను. అదియే ఓంకారము.

శ్రుతి॥ అష్టాంగంచ-చతుష్పాదం-త్రిస్థానం-పంచదైవతం । ఓంకారం-యో-నజానాతి । నభవేత్-బ్రాహ్మణస్తు-సః॥

తాత్ప॥ ఎనిమిది అంగములు, నాలుగు పాదములు, మూడుస్థానములు, అయిదు దేవతలున్ను గూడినదే ఓంకారము అనబడును. ఈశ్వరతత్త్వమందు మాయాప్రతిబింబము మహాకారణ మనబడును. ఈశ్వరునియొక్క స్థూల సూక్ష్మకారణములనెడి శరీరములు మూడున్ను మాయాప్రతిబింబమగు మహాకారణశరీరమున్ను గూడి ఈనాలుగు శరీరములున్ను ఈశ్వరసంబంధములైనవి. జీవతత్త్వమందు అంతఃకరణ ప్రతిబింబమే మహాకారణమనబడును. జీవునియొక్క స్థూల సూక్ష్మ కారణములనెడి శరీరములు మూడున్ను అంతఃకరణ ప్రతిబింబమగు మహాకారణశరీరమున్ను గూడి ఈనాలుగు శరీరములున్ను జీవసంబంధములైనవి. ఈజీవేశ్వరులయొక్క శరీరములు మొత్తము ఎనిమిదిన్ని, ఎనిమిది అంగములనబడును.

త్రిస్థానములు.

1-హకారము-శివస్థానము	1-సూర్యుడు	1-నాదము	1అకారము
2-సకారము-శక్తిస్థానము	2-చంద్రుడు	2-కళ	2ఉకారము
3-బిందువు-శివశక్తి-ఐక్యస్థానము	3-అగ్ని	[illegible]	3[illegible]

ఇవియన్నియును త్రిస్థానములనబడును.

చతుష్పాదములు.

1-భ్రూమధ్యము 2-కంఠము 3-హృదయము 4-నాభి=
1-జాగ్రత 2-స్వప్నము 3-సుషుప్తి 4-తుర్యము=

1-అవిద్యాపాదము 2-సువిద్యాపాదము 3-ఆనందపాదము 4-తురీయపాదము=

ఇవియన్నియు చతుష్పాదములనబడును.

పంచదైవతములు.

1 - బ్రహ్మ, విష్ణు, రుద్ర, మహేశ్వర, సదాశివులు=ఈ [అయిదున్ను పంచభూత అధిదైవతములు.

2 - పృధివి, అప్పు, తేజస్సు వాయువు, ఆకాశము=ఈ [అయిదున్ను పంచభూతములు.

3 - న మ, శి వా, య=ఈ అయి [దున్ను పంచాక్షరములు.

4 - ప్రాణము అపాన వ్యాన ఉదాన సమానములు=ఈ (అయిదున్ను పంచప్రాణములు.

ఇవియన్నియు పంచదైవతములనబడును.

ఓ ఆంజనేయా! పైజెప్పినవన్నియుగూడిఓంకారమని చెప్పబడును. ఇవియన్నియు దేహమందే యున్నవిగాన దేహమే ఓంకారము సుమా.

ఓంకార షోడశకళలు.

మరియు ఈ ఓంకారము ౧౬ విధములుగా భాగింపబడుచున్నవి. ఎట్లనగా జాగ్రతలో జాగ్రత, జాగ్రతలోస్వప్నము, జాగ్రతలోసుషుప్తి, జాగ్రతలోతుర్యము, స్వప్నములోజాగ్రత, స్వప్నములో స్వప్నము, స్వప్నములోసుషుప్తి, స్వప్నములోతుర్యము, సుషుప్తిలోజాగ్రత, సుషుప్తిలోస్వప్నము, సుషుప్తిలోసుషుప్తి, సుషుప్తిలో తుర్యము, తుర్యములోజాగ్రత, తుర్యములోస్వప్నము, తుర్యములోసుషుప్తి, తుర్యములో తుర్యము. అని ఓంకారము ౧౬ విధములు.

1. జాగ్రతలోజాగ్రత. ఏదైననొక సంగతిని వినునప్పుడుగాని లేక వేదాంతశ్రవణము చేయునప్పుడుగాని అడుగడగిన విషయములన్నియు

తక్కువగా అడిగి తెలుసుకొని మరచిపోకుండాయుండుట. 2. జాగ్రతలో స్వప్నము.—ఏదైన నొక గ్రంథమును చదువునప్పుడు లేక వినునప్పుడు పరాముఖముగానుండుటచేత ఆవిషయములు కొంచెము జ్ఞాపకముండి కొంచెము జ్ఞాపకములేకపోవుటవలన ఇతరులకు చక్కగా చెప్పుటకు వల్లపడక మరచిపోవుట. 3. జాగ్రతలోసుషుప్తి.—ఎవరైనా వేదాంతశాస్త్రమును చెప్పుచుండగా అది వినవలయునని కూర్చుకొనియుండియు, మనస్సును ఆవిషయములయందు నిలుపక వేరే ఎక్కడనో కలవరముగానుండుటవలన విన్నసంగతి ఇట్టిదని జ్ఞప్తిలేక భ్రాన్తిగామరచిపోవుట. 4. జాగ్రతలో తుర్యము.—గురువులవారివద్ద వేదాంతశ్రవణము చేయుటవలన తత్వజ్ఞానముకలిగి ఏకాంతస్థలమునందు కూర్చుకొని గురుడు చెప్పిన విషయములన్నియు చింతించుచుండుట. 5. స్వప్నములో జాగ్రత.—కలగనిలేచి తాను కలలోగన్న విషయములన్నియు మరవకుండాయుండుట. 6. స్వప్నములో స్వప్నము.—కలగనిలేచి కలలోగన్న పదార్థములు కొన్ని జ్ఞాపకముండి కొన్ని జ్ఞాపకములేకపోవుట. 7. స్వప్నములోసుషుప్తి.—కలగనిలేచి ఆకలలోగన్న విషయములన్నియు భ్రాన్తిగామరచిపోవుట. 8. స్వప్నములో తుర్యము. స్వప్నమువలన కలిగిన మేలుకీడులు విచారించి, సంతోషింపక దుఃఖింపక, ఇవియన్నియు మనోవ్యాపారములని నిశ్చయించుకొని బ్రహ్మవిచారమునుండి తొలగకుండుట. 9. సుషుప్తిలో జాగ్రత. నిద్రించిలేచి అనిద్రసుఖమిట్టిదని ఇతరులతో చెప్పుట. 10. సుషుప్తిలోస్వప్నము. సుఖముగా నిద్రించిలేచి అనిద్రసుఖమిట్టిదని తోచియు తోచకుండుట. 11. సుషుప్తిలోసుషుప్తి. నిద్రించిలేచి అనిద్రసుఖమిట్టిదని భ్రాన్తిగా తోచకుండుట. 12. సుషుప్తిలోతుర్యము. సుఖముగానిద్రించిలేచి ఈనిద్రావస్థ అజ్ఞానవిషయమేగాని దీనికి సాక్షినై సత్యజ్ఞానానంద ఆత్మయగు నాకు విషయముగాలేదని తెలిసికొనుట. 13. తుర్యములో జాగ్రత. బ్రహ్మనిష్ఠయందుండునప్పుడు జా

గ్రతావస్థయందలి వ్యాపారములైన ఆకలిదప్పులు తోచి ప్రపంచప్రవృత్తిగలుగుట. 14. తుర్యములోస్వప్నము. బ్రహ్మనిష్ఠయందుండునప్పుడు ఆకలిదప్పులు తోచియు ప్రపంచప్రవృత్తి కలిగియు, కలుగకయుండుట. 15. తుర్యములోసుషుప్తి. బ్రహ్మనిష్ఠయందు వికల్పములు లేక స్థిరముగానుండుట. 16. తుర్యములోతుర్యము. పైజెప్పిన ౧౫ - భేదములు ఏదిన్నిలేక అఖండ సచ్చిదానంద సర్వపరిపూర్ణ పరబ్రహ్మము తానేకాని తనకంటె వేరుగాలేదని నిశ్చయజ్ఞానము గలిగి తానుతానై యుండుట. ఈపదియారవభాగమే అన్నిటికంటెను ఎక్కువైనస్థితి. ఇంతకంటె ఎక్కుడు అనుభవములేదు. ఇట్లు పదియారు భాగములుగానుండు ఓంకారమే ప్రకృతియనియు పరాపర బ్రహ్మమనియు చెప్పబడును-

శ్రుతి॥ ఓంకారప్రభవం-సర్వం-త్రైలోక్యం-సచరాచరం॥ ధ్యానబిందూపనిషత్తు.

శ్రుతి॥ ఓమిత్యేతదక్షర-మిదంసర్వం-సర్వా-మోంకారయేవ॥ మాండూక్యోపనిషత్తు.

తాత్ప॥ ఓ అంజనేయా ఓంకారమునుండియే త్రిలోకములున్ను సచరాచరములు సర్వమున్ను బుట్టెను కాబట్టి ఓంకారమే సర్వము. నీదేహమున్ను జీవుడవగునీవున్ను ఓంకారస్వరూపముగా దలంపుము.

హ ం స భా వ ము.

శ్రుతి॥ ఊర్ధ్వంప్రాణ-మున్నయత్యపానం-ప్రత్యగస్యతి । మధ్యేవామన-మాసీనం-విశ్వేదేవా-ఉపాసతే॥ కఠోపనిషత్తు.

తాత్ప॥ ఓ అంజనేయా! ఓంకారమే సకలజీవజంతువులకున్ను శరీరముగానున్నది. ఇట్టి శరీరములందు ప్రాణవాయువు రేచకరూపంబున ఊర్ధ్వముగా వ్యాపించి సంచరించుచుండును. అపానవాయువు పూరకరూపంబుగా అధోముఖంబుగా వ్యాపించి సంచరించు

చుండును. ఈరెంటికి మధ్యనుండు ఆత్మను, బ్రహ్మరుద్రేంద్రాదిదేవతలు సదా ఉపాసించుచుందురు. ఈ ఆత్మయే హంస అనిచెప్పబడును. ఇతనివల్లనే ప్రాణాపానంబులు సంచరించుచుండును.

శ్రుతి॥ ప్రాణాపాన-వశోజీవో-హ్యధశ్చోర్ధ్వం-ప్రధావతి। వామదక్షిణ-మార్గేణ-సంచలత్వా-న్నదృశ్యతే। ఆక్షిప్త-భుజదండేన-యథోచ్ఛలతి-కందుకః। ప్రాణాపాన-సమాక్షిప్త-స్తద్వజ్జీవో-నవిశ్రమేత్। అపానాత్కర్షతి-ప్రాణో పానః-ప్రాణాచ్చ-కర్షతి। ఖగరజ్జు-వదిత్యేతద్-యోజానాతి-సయోగవిత్। హకారేణ-బహిర్యాతి-సకారేణ-వ సేత్పునః। హంసహంసే-త్యమంత్రం-జీవో-జపతి-సర్వదా॥ ధ్యానబిందూపనిషత్తు.

తాత్ప॥ ఓ అంజనేయా! బిడ్డలు చేతితో ఎగరవేయబడిన చెండు పైకిక్రిందికి ఎరుగుచు పడుచుండునట్లు ప్రాణాపానవాయువులు రెండున్ను ఈదేహమధ్యంబున మూలాధారంబులందు పైకిక్రిందికి ఎక్కుచుదిగుచు ప్రతిదినమున్ను ౨౧౬౦౦ సార్లు రేచకపూరకరూపంబున నాసికాద్వారములుగుండా ద్వాదశాంగుళ అష్టాంగుళములువరకు బయిటికి వచ్చుచు మరల లోపలికి బోవుచు, ఈ ప్రకారముగా ఇడయనెడి సూర్యనాడినుండి పింగళయనెడి చంద్రనాడిమార్గంబుగాను పింగళయనెడి చంద్రనాడినుండి ఇడయనెడిసూర్యనాడి మార్గంబుగాను మారిమారి తిరుగుచుండును. ఒక త్రాటియందు కట్టబడిన పక్షిని అత్రాడు ఏప్రకారము లాగుచుండునో అట్లు ఈరేచకపూరకంబులనెడు ప్రాణాపానంబులు దీనికి నడతమనుండు జీవుని పైకిక్రిందికి ఈడ్చుచుండును. ఈ జీవుడు తద్వారా హంస కీలకంబగు (సోహం) అను పదమును తనకుతానే సదా జపించుచుండును. ఈరహస్యమును దెలిసినవారలే రాజయోగులుగాని తక్కినవారుగాజాలరు.

శ్రుతి॥ జ్ఞానాత్స్వరూపం- పరమహంసమంత్రం - సముచ్చరేత్। ప్రాణినాం-దేహమధ్యేతు - స్థితోహంస - స్సదాచ్యుతః।

హంసఏవ-పరంసత్యం-హంసఏవతు-శక్తికం। హంసయేవ-పరంవాక్యం-హంసయేవతు-వైదికం। హంసయేవ-పరోరుద్రః-హంసయేవ-పరాత్పరః॥ బ్రహ్మవిద్యోపనిషత్తు.

తాత్ప॥ ఆత్మ సకలజంతువుల దేహమధ్యంబున హంసస్వరూపంబున నుండుచు (సోహం) అనుచు, అనగా నేనేబ్రహ్మము బ్రహ్మమే నేను అని సదా తనకుతానే జపించుకొనుచుండును. బ్రహ్మవిష్ణుమహేశ్వరాది దేవతాశరీరంబులందును ఈహంస సంచరించుచుండుటవల్లనే వారు జీవించియుందురుగాని లేకున్న ప్రేతములుగానుందురు. కాబట్టి ఇదియే బ్రహ్మ విష్ణు శివుడు శక్తి అనిచెప్పబడును. ఈ హంసయే సత్యస్వరూపుడు. ఇతడే పరాత్పరుడు. ఇతని పలుకే సోహము. ఇదే మంత్రములలోపల శ్రేష్ఠమైన మంత్రము. దీని రహస్యమే సోహంభావము. ఈసోహంభావమే బ్రహ్మైక్యముగలిగించుటకు కారణమైనది. ఇదే సద్గురుగోప్యము. ఇదియే నాలుగు మహావాక్యములయొక్క సారము. ఇదే అజపగాయత్రి. ఇదే మౌన నిర్గుణ ఆత్మ ధ్యానము. ఇదే ఆత్మారామతారకము. ఈహంస సూత్రమును దెలుసుకొన్నవారే నిజమైన బ్రాహ్మణులు, వీరే బ్రహ్మజ్ఞానులు. నానా దిక్కులందు పరిగెత్తి సంచరించుచుండు కోతిని పరిగెత్తిపోకుండా పట్టి ఒకత్రాటితో కట్టి తీసుకొనివచ్చునట్లు నానావిషయంబులందు విచ్చలవిడిగా వ్యాపించి తిరుగుచు భ్రమించుచుండెడి మనస్సును ఈ హంససూత్రమునందు కట్టవేసినయెడల ఎక్కడికిపారిపోక అక్కడనే నెమ్మదిగా నుండునుగాని వేరే యేయొక్క ఉపాయములచేతను కట్టుపడి కుదురుపడదు.

శ్రుతి॥ నశిఖాం-వపనంకృత్వా-బహిస్సూత్రం-త్యజేద్బుధః। బ్రహ్మసూత్ర-మిదం-జ్ఞేయం-సూత్రంనామ-పరంపదం। తత్సూత్రం-ధారయేద్యోగీ-సవిప్రో - వేదపారగః॥ బ్రహ్మోపనిషత్.

తాత్ప॥ శిరస్సున శిఖబెట్టుకొనుటవల్లను జంధ్యమువేసుకొనుట వల్లను ఫలములేదు. బోడికొట్టుకొనుటవల్లన్ను ఫలములేదు. మానవుల చేచేయబడిన నూలుపోగులు జంధ్యములను వేసుకొనుటవలన బ్రాహ్మణుడుగాజాలడు. అయితే దేవని ర్మితంబగుచు పిపీలికాది బ్రహ్మపర్యంతము సర్వజీవులయందును ఈ హంససూత్రము వ్యాపించియున్నది గాన, ఇదేనిజమైన జంధ్యమనియు బ్రహ్మసూత్రమనియు, జ్ఞానయజ్ఞోపవీతమనియు చెప్పబడును. దీని నెఱింగినవారే నిజమైన బ్రాహ్మణులు.

శ్రుతి॥ హంసహంసేతి-యోబ్రూయాత్ । హంసోనామ-హరిశ్శివః । గురువక్త్రాత్తు-లభ్యేతే-ప్రత్యక్ష - స్సర్వతోముఖం॥ బ్రహ్మవిద్యోపనిషత్తు.

తాత్ప॥ ఓ ఆంజనేయా! బ్రహ్మైక్య కారణంబగు ఈ హంసస్వరూప సంచారరహస్యంబును తెలిసి ధ్యానించు జ్ఞానులు హరిహరాది దేవతలతోడ సమానులగుచున్నారు. ఈ పరమపావనమైన హంసమార్గము సద్గురుకటాక్షముంబొందినవారికే తెలియునుగాని తక్కిన వారికి ఎంతికష్టపడినను తెలియజాలదు. సనకసనందాదులు నారదుడు వసిష్ట పరాశర వ్యాస శుక శౌనక ఋభు నిదాఘ జడభరత జనకమహారాజు మొదలైనవారు దీనిందెలిసినందువల్లనే బ్రహ్మస్వరూపులగుచు ముక్తులైరి. ఇదే నిజమైన తారకయోగము. దీనిందెలియనేరక కొందఱు పంచాక్షరీ అష్టాక్షరీమొదలగు మంత్రంబులం జపించుచు భూచరిఖేచరి మొదలగు పంచముద్రలంబట్టి చిత్కళలుజూచుచు దశవిధనాదంబులను వినుచుండుట తారకయోగమందురు. అదిసరిగాదు. ఎట్లనగా.

శ్రుతి॥ గర్భజన్మ-జరామరణ-సంసార-మహద్భయాత్ । సంతారయతి । తస్మాత్తారకం॥ అద్వయతారకోపనిషత్తు.

తాత్ప॥ జననమరణంబులనెడి మహాదుఃఖసాగరంబునుండి దాటించి మోక్షమునజేర్చునదే తారకమనబడును. తానే(బ్రహ్మము బ్రహ్మ

మే తానను అని ఐక్యంబుగావించు ఈ సోహంభావ ధ్యానమే జన్మసంసరణంబులులేని మోక్షమును బొందజేయునుగాని, పంచాక్షరీ మొదలగు మంత్రములున్ను భ్రూమధ్యంబునందలి చిత్కళాదర్శనములున్ను దశవిధనాదంబులున్ను తనకు అన్యముగా బ్రహ్మమొకటియున్నదనుటకు లక్ష్యములుగాన, అవి (నేనే బ్రహ్మము బ్రహ్మమే నేను) అని ఐక్య ధ్యానంబు గావింపజాలదుగాన అవియన్నియు నిజమైన తారకయోగంబుగాజాలదు. ఈ పరమపావనమైన హంసమార్గమే నిజమైన తారకయోగంబని శ్రీరామచంద్రుండు నిజభక్తుండగు ఆంజనేయునికి హంసస్వరూప సంచారరహస్యంబు ప్రత్యక్షముగా బోధించెను.

మానసలక్షణము.

శ్రుతి॥ చిత్తం-సంజాయతే-జన్మ-జరామరణ-కారణం॥ ముక్తికోపనిషత్తు.

తాత్ప॥ ఆంజనేయా! మనస్సే జననమరణములు కలిగించుచుండును.

శ్రుతి॥ మనఏవ-మనుష్యాణాం-కారణం-బంధమోక్షయోః। బంధాయ-విషయాసక్తం-ముక్త్యై-నిర్విషయ-స్మృతం॥ శాట్యాయనీ ఉపనిషత్తు.

తాత్ప॥ బంధమోక్షములకు మనస్సే కారణము. మనస్సు విషయాదులందు తగులుపడుటవలన బంధము ప్రాప్తించును. అట్లు తగులుపడకుండుటవలన మోక్షము ప్రాప్తించును.

శ్రుతి॥ అతస్సర్వం-జగత్-చిత్తగోచరం॥ మండలబ్రాహ్మణోపనిషత్తు.

తాత్ప॥ మనస్సు తోచుటవల్లనే ప్రపంచము తోచుచుండును.

శ్రుతి॥ యథా-రసాశయే-ఫేనం-మథనాదేవ-జాయతే। మనోనిర్మథనాదేవ-వికల్పా-బహవ-స్తథా॥ త్రిశిఖిబ్రాహ్మణోపనిషత్

తాత్ప॥ మజ్జిగ పాలు మొదలగు రసద్రవ్యములను కవ్వముతో చిలుకుటవలన చలించి అందు నురుగులు పుట్టునట్లు, మనస్సు చలించుచు అల్లాడుచుండుటవల్లనే నానావిధ భేదములతోడ జగత్తు తోచుచు ద్వైతభ్రమ పుట్టుచుండును.

శ్రుతి॥ సహస్రాంకుర-శాఖాత్మా-ఫలపల్లవ-శాలినః । అస్య-సంసారవృక్షస్య-మనోమూల-మిదం-స్థితం । సంకల్ప-ఏవ-తన్మన్యే-సంకల్పోపశమేన-తత్-శోషయాశు । యథా-శోషమేతి-సంసార-పాదపః॥ ముక్తికోపనిషత్తు.

తాత్ప॥ జననమరణములే స్వరూపముగాగల సంసారమనెడు వృక్షమునకు మనస్సే మూలముగానున్నది. (సంకల్పములే) అనగా నానావిధ తలంపులే మనస్సునకు రూపముగానున్నది. కాబట్టి తలంపులు నశించితే మనస్సు నశించి సంసారవృక్షము తనకు తానే నశించును.

శ్రుతి॥ ఉపాయ-ఏకఏవాస్తి-మనస్వస్య-నిగ్రహే । మానసేభ్యుదయే-నాశే-మనో-నాశో-మహోదయః॥ ముక్తికోపనిష

తాత్ప॥ సకల తలంపులను తలయెత్తకుండా చేయుటే మనోనాశమునకు ముఖ్యమైన ఉపాయము.

శ్రుతి॥ మనసోహ్యున్మనీ-భావే-ద్వైతం-నైవోప-లభ్యతే । యదాయాత్యున్మనీ-భావ-స్తదా-తత్పరమం-పదం॥ పైంగలోపనిషత్తు.

తాత్ప॥ ఆంజనేయా మనస్సే మహామాయ అనబడును. దీనివల్లనే నీవు నేను జీవుడు దేవుడు జగత్తు బంధము మోక్షము మొదలగు సకల ద్వైత భేదములు తోచును. ఈ మనస్సే నిత్యముక్త పరబ్రహ్మము తాననుటను మఱపించి దేహమే తానను భ్రమను పుట్టించును. ఈ మనస్సే బుద్ధి చిత్తము అహంకారము కామ క్రోధలోభాది గుణములుగా మారుచు లోకులను బాధించుచుండును. ఇట్టి చండాల

మనస్సు బ్రహ్మనిష్ఠయందు లయించినయెడల ప్రపంచము తోచదు, ద్వైతభ్రాంతి పుట్టజాలదు. తక్షణమే సర్వము తానైన బ్రహ్మానుభవము గలుగును.

శ్రుతి॥ సుషుప్తౌ-సుఖమాత్రాయాం-భేదః-కేనావలోకితః । చిత్తమూలో-వికల్పోయం-చిత్తాభావే-నకశ్చన । అతశ్చిత్తం-సమాధేహి-ప్రత్యగ్రూపే-పరాత్మని॥ అధ్యాత్మోపనిషత్తు.

తాత్ప॥ మనస్సే మహామాయ అనబడును. ఇది నిద్రయందు లయించియుండుటవల్లనే ప్రపంచము తోచుటలేదు. అయితే నిద్ర విడిచి మేలుకొనగానే మనస్సు మరల తోచుటవలన జగత్తు తోచుచుండును. కాబట్టి ఈమనస్సు బ్రహ్మనిష్ఠయందు లయింపజేసితివేని ప్రపంచము తోచక, ద్వైతము నశించి సర్వముతానైనట్టి బ్రహ్మసాక్షాత్కారము గలుగును. ఇట్లు చెప్పగానే ఆంజనేయుండు స్వామీ రామచంద్రా మనస్సు నిద్రయందే లయించి ప్రపంచము తోచకుండా పోవుచుండగా మరల బ్రహ్మనిష్ఠయందు లయించునట్లు ఏల అభ్యాసము చేయవలయును అని అడుగగా శ్రీరామచంద్రుండు చెప్పునదేమనగా.

శ్రుతి॥ సుషుప్తి-సమాధ్యో-ర్మనోలయా-విశేషేపి-మహ - దస్త్యుభయో-ర్భేదః । తమసి-లీనత్వాత్ । ముక్తి-హేతుత్వాభావాచ్చ । సమాధౌ-మృదిత-తమోవికార-తదాకారా-కారిత-అఖండాకార-వృత్త్యాత్మక-సాక్షిచైతన్యే - ప్రపంచలయ-స్సంపద్యతే॥ మండలబ్రాహ్మణోపనిషత్తు.

తాత్ప॥ ఆంజనేయా నిద్రయందు మనస్సు అజ్ఞానమను అంధకారమునందు లయించుటవలన, తడిభూమియందు పూడిన విత్తనము లయించి మరల మొలకలెత్తునట్లు మరల జాగ్రతావస్థయందు మనస్సు తోచుచుండును. మరియు నిద్రయందు ఆమనస్సుతోడ జీవుడు అజ్ఞానమందు అణగి అజ్ఞానియగుచు తానేబ్రహ్మమని తెలియక తన్నుమఱచి

అంధకారిముగు పాడుబావిలో పడిన గ్రుడ్డివానివలె పడియుండును. ఇందువలన జీవుడు ముక్తిపొందజాలడు. అయితే బ్రహ్మనిష్ఠయందు మనస్సు జ్ఞానాగ్నియందు లయించుటవలన అగ్నిలోపడిన విత్తనము వలె మొలకలెత్తక నశించునట్లు ఆమనస్సు నశించును. కాబట్టి బ్రహ్మనిష్ఠజేయునట్టి జ్ఞానికి తాను జీవుడను ద్వైతభ్రాంతి నశించి, ప్రపంచము నశించి, తాను కేవల సాక్షిమాత్ర స్వయంప్రకాశ పరబ్రహ్మముగానుండును. కాబట్టి నిద్ర సమాధి, ఈరెంటికిన్ని మిక్కిలి భేదములున్నది సుమా. అని చెప్పగా ఆంజనేయుండు స్వామీ రామచంద్రా బ్రహ్మనిష్ఠయందు మనస్సు నశించును అని సెలవిచ్చితిరి, అట్లైతే ఆబ్రహ్మనిష్ఠను సాధించు జ్ఞానులు నిష్ఠలోనేయుండక మరల ప్రపంచదృష్టి గలిగి నిష్ఠవిడిచి లేచి, నానావ్యాపారములు, జేయుచును, శిష్యులకు ఆత్మబోధ మొదలైనవి చేయుచున్నారు. మనస్సు ఉండియే కదా ఇవియన్నియు చేయుచున్నారు. వారికి మనస్సు నశించినదని ఎట్లుచెప్పవచ్చును అని అడుగగా అతని సూక్ష్మబుద్ధికి శ్రీరామచంద్రుండు మిక్కిలి సంతోషించి, ఆంజనేయా నీవు మిగుల బుద్ధిశాలివి, ఇట్లు ప్రశ్నచేసి సందేహనివారణ జేసుకొన్నవారే ముక్తులుగాని, తక్కినవారు ముక్తులు గాజాలరు. అయితే ఇక నేజెప్పబోవు విషయములను జాగ్రతగా వినుమని ఇట్లనియే.

శ్రుతి॥ ద్వివిధ-శ్చిత్తనాశో౽స్తి-సరూపో-౽రూప-ఏవచ । జీవన్ముక్తౌ సరూపస్స్యాత్-అరూపో-దేహముక్తిగః॥ ముక్తికోపనిషత్తు.

తాత్ప॥ ఆంజనేయా సరూప మనోనాశమనియు, అరూప మనోనాశమనియు, రెండువిధములుగా గలవు. జీవన్ముక్తునియందు సరూప మనోనాశమున్ను విదేహముక్తునియందు అరూప మనోనాశమున్ను గలుగును.

శ్రుతి॥ చిత్తనాశాభిదానం-హి-యదా-తే-విద్యతే । పునః-మైత్ర్యాదిభి-గ్గుణైర్యుక్తం-శాంతిమేతి - నసంశయః । భూయో-

జన్మ-వినిర్ముక్తం-తస్య-మనః। సరూపోసౌ-మనోనాశో-జీవ న్ముక్తస్య-విద్యతే॥ ముక్తికోపనిషత్తు.

తాత్ప॥ అహంకార మమకారములు సంకల్పవికల్పములున్ను మనోవికారము లనబడును. ఇవియెల్ల నశించి మనస్సు నిర్వికారముగా కర్తృత్వశూన్యమై జీవకారుణ్యము మైత్రి మొదలగు సద్గుణములు గలిగి పరమశాంతిని బొందియుండుటే, సరూపమనోనాశమనబడును. అగ్నియందు కాలిన గుడ్డమడత రూపముతోడ కనబడుచున్నను ఎత్తి కట్టుకొనుటకు ఉపయోగపడనట్లు బ్రహ్మనిష్ఠాపరులైన జ్ఞానులకు మనస్సుతోచుచు వారు సకలకార్యములు చేయుచున్నను వారి మనస్సు జ్ఞానాగ్నియందు దగ్ధమైయుండుటవలన నిర్వికారమై కర్తృత్వశూన్యమైయుండును కాబట్టి అది సరూపమనోనాశమును బొందియుండును. ఇందువలన వారికి పునర్జన్మములు లేకపోవును.

శ్రుతి॥ ప్రపంచస్య-మనఃకల్పితత్వాత్-తతో-భేదా-భావాత్। కదాచిద్బహిర్గతేపి-మిథ్యాత్వభావాత్। సకృద్విభాత-సదానందానుభవైక-గోచరో-బ్రహ్మవిత్తదేవ-భవతి॥ మండలబ్రాహ్మణోపనిషత్తు.

తాత॥ ఒకానొక జారస్త్రీ తనపురుషునితోడ భోగించుచున్నను దానిమనస్సు మాత్రము జారపురుషునియందే నిల్చి అదేధ్యాసగానుండునట్లు బ్రహ్మనిష్ఠను మనోలయముచేసి బ్రహ్మానందముగానుండు వారు మరల నిష్ఠనుండిలేచి మనస్సుతోచి ప్రపంచమున సకల వ్యవహారములు చేయుచున్నను, ఈజగత్తు మనోకల్పితంబగుటవలన స్వప్నమువలె మిథ్యయనియు దృఢనిశ్చయము గలిగి, తామే బ్రహ్మమని తదేకధ్యానముగా నుందురు గాన వారికి జగత్తు తోచుచున్నను దోషములేదు.

శ్రుతి॥ అరూపస్తు-మనోనాశో-వైదేహీ-ముక్తిగో-భవేత్॥ ముక్తికోపనిషత్తు.

తాత్ప॥ అరూపమనో నాశమనగా కాలిన గుడ్డమడత చేతితోనలిపి ఊదినట్లైతే రూపులేక ధూళిగా ఎగిరిపోవునట్లు మనస్సు రూపులేక భ్రాంతిగా నశించిపోవుట. ఇది విదేహముక్తియందు గలుగును. ఎట్లనగా ఘటము పగిలినంతనే ఘటాకాశము మహాకాశమందు కలిసి ఏకమైపోవునట్లు ప్రారబ్ధము నశించినంతనే జ్ఞానికి మనస్సు మొదలగు ౨౪-తత్వములున్ను దేహత్రయమున్ను రూపులేక భ్రాంతిగా నశించి బ్రహ్మైక్యమగుచున్నాడుగాన, ఇదే అరూప మనోనాశ మనబడును

శ్రుతి॥ సర్వం-బ్రహ్మేతి-సంకల్పాత్-సుదృఢా-న్ముచ్యతే-మనః। కృశోహం-దుఃఖ-బద్ధోహం-హస్త- పాదాదివానహం-ఇతిభావనా-రూపేణ-వ్యవహారేణ-బధ్యతే॥ మైత్రేయోపనిషత్తు.

తాత్ప॥ సమస్తము బ్రహ్మమే, ఆబ్రహ్మమే ఆత్మగాన, ఆత్మస్వరూపుడగు నేనే బ్రహ్మము, నాకంటె అన్యముగా ఏదిన్ని లేదు, నేనే సర్వము, అని దృఢనిశ్చయముగలిగి తాను బ్రహ్మాకారముగానుండుటవలన మనస్సు తనకుతానే నశించును. నేను కృశుడను నేనుదుఃఖిని నేను కాళ్లుచేతులు మొదలగు అవయవములు కలవాడను నేనుజీవుడను అను వ్యవహారము గలిగినయెడల మనస్సు నశించదు. అది నశింపకుండిన, జననమరణములు గలుగుట తప్పదు.

శ్రుతి॥ స్వాత్మన్యేవ-సదా-స్థిత్వా-మనో-నశ్యతి-యోగినః॥ అధ్యాత్మోపనిషత్తు.

తాత్ప॥ దేహాది ప్రపంచము సర్వమున్ను వీటినెరుగు చుండెడు జీవుడున్ను (నేతి-నేతి) నేనుకాను నేనుకాను అని విడిచిపెట్టి (ప్రజ్ఞానం-బ్రహ్మ) అను శ్రుతిరీతిని, ఇన్నిటిని ఎరుగుచుండెడు శుద్ధతెలివియే బ్రహ్మముగావున అట్టి తెలివియే తానని తెలిసి, సకలతలంపులు మఱచి, తాను శుద్ధతెలివిమాత్రుడై స్వానుభవానంద నిష్ఠ సాధించుటవలన మనస్సు తనకుతానే నశించును.

శ్రుతి॥ యచ్చిత్తం-తేనైష-ప్రాణమాయాతి - ప్రాణ-స్తేజసాయుక్తః । సహాత్మా-యథా-సంకల్పితం-లోకం-నయతి॥ ప్రశ్నోపనిషత్తు.

తాత్ప॥ మరణకాలమున ఏవి తలంపులు కలుగునో ఆతలంపులకు తగినట్లె జన్మాదులు కలుగును. కాబట్టి జీవించియుండునప్పుడే సదా తానే బ్రహ్మమని బ్రహ్మభావమందున్న యెడల ఇట్టిదృఢాభ్యాసమువలన మరణకాలమునందును తానే బ్రహ్మమను తలంపుగలిగి అంత్యమున బ్రహ్మస్వరూపుడగును.

శ్లో॥ నహిప్రమాణం-జంతూనా-ముత్తరక్షణ-జీవితం । చరమశ్వాస-వేళాయాం-యత్కృతం-తత్-సదా-కురు॥

తాత్ప॥ లోకమునందలి సకలజనులున్ను ఇంక క్షణమునందు స్థిరముగా జీవించియుండగలరని తలచుటకు సాధ్యపడదు. ఎప్పుడో ఏవేళనో తమకు తెలియకనే ఉన్నట్లుండి మరణము ప్రాప్తించి ప్రాణములు లేచిపోవును. కాబట్టి ఈదేహమున ఉచ్ఛ్వాస నిశ్వాసములుండునప్పుడే ప్రతిశ్వాసమున్ను మరణకాలమునందలి అంత్యశ్వాసముగా దలంచి సదా (అహంబ్రహ్మాస్మి) అని బ్రహ్మానుసంధానమే చేయుచుండవలయును.

బ్రహ్మ సాక్షాత్కారము.

శ్రుతి॥ అహంమమేతి-యోభావో-దేహాక్షాదా-వనాత్మని। అభ్యాసోయం-నిరస్తవ్యో-విదుషా-బ్రహ్మనిష్ఠయా॥ అధ్యాత్మోపనిషత్తు.

తాత్ప॥ దేహమేనేను అనెడి అజ్ఞానమున్ను, నాకన్ను, నాముక్కు, నాదేహముఅనెడి దేహాభిమానమున్ను బ్రహ్మజ్ఞాని ముఖ్యముగా విడిచిపెట్టవలయును. దూషణభూషణ తిరస్కారములు కులగోత్రములు జాతినీతులు సుఖదుఃఖంబులు శరీరమునకేగాని ఆత్మస్వరూపుడ

వగు నీవు ఎంతమాత్రమున్ను లేదు. అనగా ఆత్మస్వరూపుడవగు నీవు దేహముకావు, స్త్రీవికావు, పురుషుడవుకావు దేహమునకే కన్ను, ముక్కు, చెవులు, మొదలగు అవయవములుగలవు గాని, ఆత్మస్వరూపుడగు నీవు అవయవములులేనివాడవు సుమా.

శ్రుతి॥ జ్ఞాత్వా-స్వం-ప్రత్యగాత్మానం-బుద్ధి-తద్వృత్తి-సాక్షిణం।
సోహమిత్యేవ-తద్వృత్త్యా-స్వాన్యత్రాత్మ-మతిం-త్యజేత్॥
అధ్యాత్మోపనిషత్తు.

తాత్ప॥ ఈదేహమును మనస్సును బుద్ధిని దానివృత్తులను జీవుని విజ్ఞానము ఎరుగుచున్నదో అదియే సర్వసాక్షియనియు ఆత్మయనియు బ్రహ్మమనియు శుద్ధయెరుకఅనియు శుద్ధచైతన్యమనియు ప్రజ్ఞానమనియు శుద్ధతెలివిఅనియు కూటస్థుడనియు చెప్పబడును. ఆ జ్ఞానమే నీవనుచు తన్మయముగానుండుము. దేహాదిప్రపంచము నీవుగావనుచు దృఢనిశ్చయము గలిగి వానియందలి భ్రాంతిలేక యుండుము.

శ్రుతి॥ దృష్టిం-బ్రహ్మమయీం-కృత్వా-పశ్యేత్-బ్రహ్మమయం-జగత్। సాదృష్టీ-పరమోదారా-ననాసాగ్రావ-లోకినీ॥ ద్రష్టృదర్శన-దృశ్యానాం-విరామో-యత్రవా-భవేత్-దృష్టిస్తత్రైవ-కర్తవ్యా-ననాసాగ్రావ-లోకినీ॥ తేజోబిందూపనిషత్తు.

తాత్ప॥ ఓ ఆంజనేయా దృష్టిని జ్ఞానమయంబుగా జేసి జగద్రూపముగా పరిణమించియుండు కేవల సాక్షియగు బ్రహ్మమును దర్శింపవలయునుగాని (నాసాగ్రమందు) అనగా దృష్టిని భ్రూమధ్యంబునందు నిలుపరాదు. ఈప్రపంచంబును ఎరుగుచుండెడు జీవుడు ద్రష్టయనబడును. ఈ జీవసంబంధమగు చూపులే దర్శనమనబడును. ఈజీవునిచే ఎరుగబడినవన్నియును, వీనిచూపులో కనబడినవన్నియు దృశ్యములనబడును. ఈద్రష్ట దర్శన దృశ్యములు మూడున్ను త్రిపుటి యనబడును. ఈత్రిపుటి ఆత్మకాజాలదు. ఈత్రిపుటి విజ్ఞానస్వరూపమగు పరబ్రహ్మమునందుండి గలిగెనో ఆపరబ్రహ్మమునందే లయించి

తానుతానుగా నుండవలయునుగాని ముక్కుకొనయందు దృష్టిని నిలుపరాదు. అనగా నీదేహాదిప్రపంచము సర్వమును ఎరుగుచుండెడి ప్రజ్ఞానమే బ్రహ్మముగాన నీవు అజ్ఞానమందే నిలిచి, అది నీవేయని తన్మయంబుగానేయుండవలయునని భావము.

శ్రుతి॥ యస్య-వా జ్ఞనసీ-శుద్ధే-సమ్యగ్గుప్తేచ-సర్వదా । సవై-సర్వమవాప్నోతి-వేదాంతోప-గతం-ఫలం॥ నారదపరివ్రాజకోపనిషత్తు.

తాత్ప॥ ఎవనియొక్క మనస్సు [illegible] మానము గాను, ఇంద్రియములు స్వేచ్ఛగా [illegible]రింపక సు_ పరిశుద్ధ[illegible]ండునో వాడే వేదాంతమునయందు చె[illegible]బడిన ఆత్మానుభవమును [illegible]. ఇతరులు పొందజాలరు.

అని ఈప్రకారము శ్రీరామ[illegible]ద్రుండు కరుణాంతరంగుండై ఆంజ[illegible]యునింజూచి ఓ ఆంజనేయా [illegible] సకలసందేహములు మా[illegible] స్వరూపుడగు నీవే బ్రహ్మమని నీని[illegible]స్వరూపంబు దర్శింపుమని [illegible] భినయించి చూపినంతనే సూక్ష్మ[illegible]గల ఆంజనేయుం[illegible]రాగ్యంబుతో సకలతలంపులు మఱచి త[illegible]న [illegible]మాత్ర బ్రహ్మానంద నిష్ఠను చెలంగుచు కొంతసేపటికి ప్రపంచస్మృతిగలిగి లేచి శ్రీరామచంద్రుని పాదకమలములమీద వ్రాలి ఆనంద బాష్పములతో వారిపాదపద్మములకు అభిషేకంబుజేసి లేచి నిలువంబడి చేతులు శిరస్సుమీదికెత్తి దండంబుజేయుచు స్వామీరామచంద్రా సద్గురుండును భగవంతుండునైన దేవరవారికి నమస్కారంబులు. దేవరవారి కృపాకటాక్షమువలన నానిజస్వరూపంబు దర్శించి పావనుండనైతినని పెక్కువిధములు గీర్తింపుచుండగా శ్రీరామచంద్రుండు కరుణాంతరంగుండై ఆంజనేయునిం జేరదీసి దగ్గిర కూర్చుండబెట్టుకొని చెప్పిన దేమనగా ఓ ఆంజనేయా మునుపుబోధించిన హంసధ్యానమే తారకయోగమనియు సవికల్పసమాధియనియు సంచారసమాధియనియు చె

ప్పబడును. ఇప్పుడుజెప్పిన భావమే సహజ అమనస్కయోగమనియు నిర్వికల్పసమాధిఅనియు బ్రహ్మసాక్షాత్కారమనియు జెప్పబడును. నీవు ప్రపంచవ్యవహారములందుండునప్పుడు హంసధ్యానమనెడు సవికల్పసమాధియందును ఏకాంతంబుననుండునప్పుడు సహజామనస్కయోగమనియెడి నిర్వికల్పసమాధి యందును ఉండుచు బ్రహ్మానందమునందెందు మండుమనుచు మరియు చెప్పనదేమనగా,

జ్ఞాన అష్టాంగములు.

శ్రుతి॥ దేహేంద్రియేషు-వైరాగ్యం-యమ-ఇత్యుచ్యతే- బుధైః । అనురక్తిః-పరేతత్త్వే-సతతం-నియమ-స్స్మృతః । సర్వవస్తున్యుదాసీన-భావ-మాసనముత్తమం । జగత్ సర్వ-మిదం-మిథ్యా-ప్రతీతిః - ప్రాణసంయమః । చిత్తస్య-అంతర్ముఖే-భావః-ప్రత్యాహారస్తు-సత్తమః । చిత్తస్య-నిశ్చలీభావో-ధారణాధారణ్గాం-విదుః । సోహం-చిన్మాత్రమేవేతి - చింతనం - ధ్యానముచ్యతే । ధ్యానస్య-విస్మృతిః-సమ్యక్సమాధి-రభిధీయతే॥ త్రిశిఖిబ్రాహ్మణోపనిషత్తు.

తాత్ప॥ ఆంజనేయా! దేహేంద్రియంబులందు వైరాగ్యము అనగా ఇంద్రియంబులను వానివాని యిష్టప్రకారము విడిచిపెట్టక జాగ్రతగానుండుట, ఇదే యమము అనబడును. సదా పరబ్రహ్మమునందు ప్రియముగానుండుట నియమము అనబడును. సకలవస్తువులందును ఆశలేకుండుట ఆసనము అనబడును. జగత్తుసర్వము స్వప్నమువంటిదనియు మిథ్యయనియు దృఢముగా తలంచుట ప్రాణాయామము అనబడును. చిత్తమును బాహ్యవ్యాపారములందు పోనియ్యక సదా అంతర్ముఖమున ద్రిప్పుట ప్రత్యాహారమనబడును. చిత్తమును చలించక నిశ్చలముగా నిలుపుట ధారణ అనబడును. సత్యజ్ఞానానందమయమై సర్వ సాక్షిగానుండు పరబ్రహ్మమే నేను, నేనే అపరబ్రహ్మమనెడు

(సోహంభావమే) ధ్యానము అనబడును. ఆధ్యానమున్ను సకలతలంపులున్ను సకలదృశ్యములున్ను మఱచి తానుతానై కేవలసాక్షిమాత్రముగానుండుట సమాధి అనబడును. ఇవియే జ్ఞాన అష్టాంగములు. వీనివల్లనే సద్యోముక్తిగలదు, అనగా ఈజన్మమందే ముక్తికలదు. యోగాష్టాంగములవలన క్రమేణ జన్మాంతరంబున ముక్తిగలుగుటకు సాధనంబులు సుమా.

జ్ఞా ని పూ జా.

శ్రుతి॥ తస్య-నిశ్చింతా-ధ్యానం । సర్వకర్మ-నిరాకరణ-మావాహనం । నిశ్చయజ్ఞాన-మాసనం । ఉన్మనీభావః-పాద్యం సదామనస్క-మర్ఘ్యం । సదాదీప్తి-రపారామృత-వృత్తిః-స్నానం। సర్వాత్మభావనా-గంధః। దృక్స్వరూపావ-స్థాన-మక్షతాః । చిదాప్తిః-పుష్పం । చిదగ్నిస్వరూపం-ధూపః। చిదాదిత్య-స్వరూపం-దీపః। పరిపూర్ణ-చంద్రామృత- స్యైకీకరణం-నైవేద్యం। నిశ్చలత్వం-ప్రదక్షిణం। సోహంభావో నమస్కారః । మౌనం-స్తుతిః। సర్వసంతోషో-విసర్జనమితి॥ మండలబ్రాహ్మణోపనిషత్తు.

తాత్ప॥ నిశ్చింతగానుండుటే ధ్యానము. సర్వకర్మములను విడిచిపెట్టుటె ఆవాహనము. బ్రహ్మముసత్యము జగత్తుమిథ్య అనెడు నిశ్చయజ్ఞానమే ఆసనము. ఉన్మనీభావమే పాద్యము. సదా అమనస్కభావమందుండుటే అర్ఘ్యము. సదా జ్ఞానాకారముగానుండుటె స్నానము. సర్వము బ్రహ్మమని భావించుటె గంధము. దృష్టి సదా బ్రహ్మమందు చెదరకుండాఉండుటె అక్షతలు. ఆత్మదర్శనము చేయవలయునను తలంపె జ్ఞానాప్తి యనబడును, ఈ జ్ఞానాప్తియే పుష్పము, ఆత్మనిష్ఠయందు బుద్ధి ఇట్టట్టు కదలక స్థిరముగానుండుటె జ్ఞానాగ్నియనబడును. ఈజ్ఞానాగ్నియే ధూపము. (నేతి-నేతి) అని నేనుదేహము

కాదు నేనుమనస్సు జీవుడుకాదు, ప్రపంచముసర్వము నేనుకాదు, ఇన్నిటిని ఎరుగుచుండెడి సర్వసాక్షియగు ఆత్మయే నేనని ఎఱిగెడు తత్త్వవివేకమే జ్ఞానసూర్యుడనబడును, ఈజ్ఞానసూర్యుడే దీపము. నేనే బ్రహ్మము బ్రహ్మమే నేను అని సర్వపరిపూర్ణమగు పరబ్రహ్మమందు ఐక్యభావమే నైవేద్యము. చపలములేక నిస్సంకల్పముగానుండుటె ప్రదక్షిణము. సోహంభావమే నమస్కారము. నిర్వాసనా మౌనమే స్తుతి. సర్వసంతోషమే విసర్జనము. ఇవియే జ్ఞాని చేయునట్టి షోడశోపచార ఆత్మపూజ అనబడును.

సమాధిలక్షణము

శ్రుతి॥ అహమేవ-పరంబ్రహ్మ-బ్రహ్మాహమితి-సంస్థితిః । సమాధిస్స
తువిజ్ఞేయః-స్సర్వవృత్తి వివర్జితః॥ త్రిశిఖిబ్రాహ్మణోపనిషత్తు.

తాత్ప॥ ఆంజనేయా! ఆత్మస్వరూపుడగు నేనే బ్రహ్మము అని ఐక్యభావము దృఢముగాగలిగి సకల మనోవృత్తులు శూన్యమై యేతలంపులు లేక సకల దృశ్యములు మఱచి నెమ్మదిగా తానుతానై సాక్షిమాత్రముగానుండుటే సమాధియనబడును.

శ్రుతి॥ ధ్యాతృ-ధ్యానే-విహాయ-నివాతస్థిత-దీపవత్ । ధ్యేయైక-
గోచరం-చిత్తం-సమాధిర్భవతి॥ పైంగలోపనిషత్తు.

తాత్ప॥ నేనేబ్రహ్మము బ్రహ్మమే నేను అని ధ్యానించువాడు, ధ్యానము, ఈరెంటిని మఱచి గాలిలేనిచోట కదలక మెసలక ఉండుదీపమువలె సకల సంకల్పములు నశించి బ్రహ్మమునందు మనస్సు లయించి తాను బ్రహ్మాకారముగానుండు స్థితియే సమాధి అనబడును.

శ్రుతి॥ సంప్రజ్ఞాత-సమాధి-స్స్యాత్-ధ్యానాభ్యాస-ప్రకర్షతః । ప్ర
శాంత-వృత్తికం-చిత్తం-పరమానంద-దీపకం॥ ముక్తికోప
నిషత్తు.

తాత్ప॥ నేనేబ్రహ్మము బ్రహ్మమే నేను అని ఏకాంతస్థలమునందు కూర్చుండి చిత్తము నానావిధముల పోకుండా తదేకధ్యానముగా

ధ్యానించుచుండుట సంప్రజ్ఞాత సమాధియనియు సవికల్ప సమాధియ నియు చెప్పబడును.

శ్రుతి॥ అసంప్రజ్ఞాత-నామాయం-సమాధి-ర్యోగినాం-ప్రియః । ప్రభాశూన్యం-మనశ్శూన్యం-బుద్ధిశూన్యం-చిదాత్మకం॥ముక్తికోపనిషత్తు.

తాత్ప॥ నేనేబ్రహ్మము బ్రహ్మమే నేను అనెడు ధ్యానమున్ను మఱచి, మనోబుద్ధులు రెండున్ను శూన్యమై, సకల తలంపులు మఱచి, దేహాది ప్రపంచము మొదలగు సకల దృశ్యములు మఱచి, తానుతానై తన్మయంబుగా కేవల చిన్మాత్రుడై సాక్షిగానుండుట అసంప్రజ్ఞాత సమాధియనియు నిర్వికల్ప సమాధియనియు చెప్పబడును.

శ్రుతి॥ అజ్ఞానహృదయ-గ్రంథే-ర్నిశ్శేష-విలయ స్తదా । సమాధినా వికల్పేన-యదా-అద్వైతాత్మ-దర్శనం॥ అధ్యాత్మోపనిషత్

తాత్ప॥ నిర్వికల్ప సమాధి నిష్ఠాభ్యాసముచేత అజ్ఞానమయమగు సమస్త హృదయగ్రంథులు నశించి, అనగా సంకల్పవికల్పములు నశించి కేవల అద్వయ బ్రహ్మమగు ఆత్మ సాక్షాత్కారము కలుగును.

శ్రుతి॥ సమాధి-ర్నిర్గతా మేత్య-నిర్వికల్పో-భవాసదః॥ అధ్యాత్మోపనిషత్తు.

తాత్ప॥ ఆంజనేయా! సదా నిర్వికల్ప సమాధి నిష్ఠాభ్యాసము చేయుచు నిర్వికారముగానుండుటకు ప్రయత్నపడుచుండుము.

శ్రుతి॥ ధర్మమేఘ-మిమం-ప్రాహుర్-సమాధిం-యోగవిత్తమాః ।
వర్షత్యేవ-యధా-ధర్మామృత-ధారా-స్సహస్రశః। అమునా-వాసనా-జాలే-నిశ్శేషం-ప్రవిలాపితే॥ అధ్యాత్మోపనిషత్తు.

తాత్ప॥ ఆంజనేయా! ఈ నిర్వికల్పసమాధిని ధర్మమేఘమని పెద్దలు చెప్పుదురు. దీనివలన స్వానుభవానందామృతము అమితముగా వర్షించి దేహవాసన శాస్త్రవాసన ప్రపంచవాసనలనెడు వాసనాత్రయములనెడి తాపము చల్లారును.

వాసనాత్రయములు.

శ్రుతి॥ వాసనా-ద్వివిధా-ప్రోక్తా-శుద్ధాచ-మలినా-తథా। మలినా-జన్మహేతు-స్స్యాత్ । శుద్ధాచ జన్మ-వినాశినీ॥ ముక్తికోపనిషత్తు.

తాత్ప॥ ఆంజనేయా ! శుద్ధవాసన మలినవాసన అని వాసనలు రెండువిధములు. అందులో మలినవాసన జననమరణములు కలుగుటకు కారణముగానుండును. శుద్ధవాసన జననమరణములు లేక జేయును.

శ్రుతి॥ అజ్ఞాన-ఘనా కారా-ఘనాహంకార-శాలినీ । పునర్జన్మకరీ-ప్రోక్తా-మలినా-వాసనా-బుధైః॥ ముక్తికోపనిషత్తు-

తాత్ప॥ అజ్ఞానమే స్వరూపముగాగలదియు సదా అహంకారమే స్వభావముగాగలదియు అగు, మలినవాసన జననమరణములు కలుగజేయును

శ్రుతి॥ లోక-వాసనయా-జంతో-శ్శాస్త్ర-వాసనయాపిచ-దేహవాసనయా-జ్ఞానం-యథావ-న్నైవ-జాయతే॥ ముక్తికోపనిష.

తాత్ప॥ ఆమలినవాసన, లోకవాసనఅనియు శాస్త్రవాసన అనియు దేహవాసనఅనియు మూడువిధములు. ఈ మూడువాసనలవలన ఆత్మజ్ఞానము కలుగజాలదు. లోకమున తానుచేయు మంచికార్యముల వలన తన్ను ఎల్లవారున్ను పొగడుచుండవలయుననెడు తలంపు, లోకవాసనయనబడును. తామే సకలశాస్త్రములు చదివిన పండితులనియు గర్వించి, శివ విష్ణువులకు భేదముకల్పించి శివుడెగొప్పదైవము శైవమతమే గొప్పమతమనియు, విష్ణువే గొప్ప దేవుడు వైష్ణవమతమే గొప్పమతమనియు, ఒకరితోనొకరు వాదులాడి పోరాడుచుండుట, శాస్త్రవాసన అనబడును. దేహపటుత్వము చెడకుండవలయుననియు తలవెండ్రుకలు నరసి ముసలితనము వ్యాధులు చావు మొదలైనవి

రాకుండవలయునని యము మూలికలు సిద్ధౌషధములు మొదలైనవి భుజిం చి కాయసిద్ధి పొందవలయు ననెడి దేహాభిమాన తలంపే, దేహవాసన అనబడును. ఇవి ఎందాక ఉండునో అందాక ఆత్మజ్ఞానము కలుగజా లదు. సదా ఆత్మధ్యానముచేయుచు ఆత్మానుభవ నిష్ఠయనెడు నిర్వికల్పసమాధినిష్ఠను అభ్యాసముచేయు పెద్దలకు ఈ వాసనాత్రయములు నశించునుగాని తక్కినవారికి నశింపజాలదు.

శ్రుతి॥ లోకానువర్తనం-త్యక్త్వా-త్యక్త్వా-దేహానువర్తనం। శాస్త్రానువర్తనం-త్యక్త్వా-స్వాధ్యాసాప-నయం-కురు॥ అధ్యాత్మోపనిషత్తు.

తాత్ప॥ లోకవాసన దేహవాసన శాస్త్రవాసనలనెడి వాసనాత్రయమును విడిచిపెట్టుము. నేను జీవుడను, సుఖిని దుఃఖిని, బ్రాహ్మణుడను శూద్రుడను అనునివి మొదలగు భ్రాంతులను నాశముచేయుము.

శ్రుతి॥ నానాయోని-శతంగత్వా-శేతేసా-వాసనా-వశాత్॥ త్రిశిఖిబ్రాహ్మణోపనిషత్తు.

తాత్ప॥ ఈవాసనాత్రయమువల్లనే జీవుడు నానాయోనులందు పుట్టుచుండును.

శ్రుతి॥ సర్వత్ర-సర్వతస్సర్వ-బ్రహ్మమాత్రావ-లోకనం। సద్భావవాసనా-దార్ఢ్యాత్-వాసనాలయ-మశ్నుతే॥అధ్యాత్మోపనిష

తాత్ప॥ నీకంటితో చూడబడినది, చెవులతో వినబడినవి, నీచేతులతో అంటిన వస్తువులు మొదలైనవి ప్రపంచము సర్వమున్ను బ్రహ్మమే అని దృఢనిశ్చయము గలుగుటే శుద్ధవాసన అనబడును, దీనివల్లనే మలినమైన వాసనాత్రయములు నశించును.

వైరాగ్యబోధోపరతుల లక్షణము.

శ్రుతి॥ వాసనానుదయో-భోగ్యే-వైరాగ్యస్య-తదావధిః॥ అధ్యాత్మోపనిషత్తు.

తాత్ప॥ వైరాగ్యమనగా నిరాశగానుండుట. పుష్పము చందనము భార్య బిడ్డలు ధనము గృహము మొదలగువానియందలి భ్రాంతిని విడిచిపెట్టుటవలన వైరాగ్యము ప్రాప్తించును.

శ్రుతి॥ అహం-భావోదయాభావో-బోధస్య-పరమావధిః॥ అధ్యాత్మోపనిషత్తు.

తాత్ప॥ బోధ అనగా, ప్రపంచము సర్వము మిథ్య అనియు, ఆత్మస్వరూపుడగు తానే సత్యమైన బ్రహ్మమనియు తత్త్వవిచారణవలన తెలిసి ఆనందించుట. నేనునాది అనియెడు అహంకార మమకారములు, దేహాభిమానములు లేనివారికే ఈబోధ ప్రాప్తించును.

శ్రుతి॥ లీనవృత్తే-రనుత్పత్తి మర్యాదోప-రతేస్తు-సా॥ (అధ్యాత్మోపనిషత్తు.

తాత్ప॥ సకల సంకల్పములు నశించినపిమ్మట మరల ఏసంకల్పమున్ను పుట్టకుండా సదా జాగ్రతగా ఆత్మానుసంధానము చేయుటే ఉపరతి అనబడును.

శ్రుతి॥ స్థితప్రజ్ఞో-యతిరయం-యస్సదానంద-మశ్నుతే॥ అధ్యాత్మోపనిషత్తు.

తాత్ప॥ ఆంజనేయా! ఈ వైరాగ్య బోధ ఉపరతులు గలిగి చంచలములేనట్టి ప్రజ్ఞగలవాడే బ్రహ్మానందమును అనుభవించును.

బంధముక్తులు.

శ్రుతి॥ అనాద్యవిద్యా-వాసనాయా-జాతోఽహమితి-సంకల్పో-బంధః। పితృమాతృ-సహోదర-దారాపత్య-గృహారామ-క్షేత్రాది-మమతా-సంసారావరణ-సంకల్పో-బంధః। కర్తృత్వా-ద్యహంకార-సంకల్పో-బంధః। అణిమా-ద్యష్టైశ్వర్యా-శాసిద్ధ-సంకల్పో-బంధః। దేవమనుష్యాది-ఉపాసనా కామ-సంకల్పో-బంధః। యమాది-అష్టాంగ-యోగాభ్యా

సాది-సంకల్పో-బంధః । వర్ణాశ్రమ-ధర్మ-కర్మ-సంకల్పో
బంధః । అజ్ఞాభయ-సంశయాత్మగుణ-సంకల్పో-బంధః ।
యజ్ఞవ్రత-తపోదాన-విధివిధానజ్ఞాన-సంకల్పో - బంధః ।
కేవల-మోక్షాపేక్షా-సంకల్పో-బంధః । సంకల్పమాత్ర-
సంభవో-బంధః॥——————॥నిత్యానిత్య-వస్తు-విచారాద
నిత్య-సంసార-సుఖదుఃఖవిషయ-సమస్త-క్షేత్రమమతాది-
సమస్తబంధ-సంకల్పక్షయో-మోక్షః॥నిరాలంబోపనిషత్

తాత్ప॥ సత్యజ్ఞానానంద పరబ్రహ్మమే తానని తెలియక, అనాది యగు అజ్ఞానమయుడగు జీవుడే తానను సంకల్పమే బంధము. సర్వ సాక్షియగు బ్రహ్మమే తానని తెలియక, తన తల్లితండ్రులు అన్నద మ్ములు భార్య బిడ్డలు గృహములు కోటలు ఇన్నిగల నా వారిగా తలం చుటె బంధము. శుద్ధసద్గుణ పరబ్రహ్మమే తానని తెలియక, నేనునా అనెడి అహంకార మమకారములుగలిగి, నేనే యజమానుడు నేనే నా భార్య బిడ్డలు మొదలైనవారిని పోషించువాడను అను సంకల్పమే బంధము. చావుపుట్టుకలులేని పరబ్రహ్మమే తానని తెలియక తనకు మర ణము గలదని భయపడి కాయసిద్ధి పొంది చావకుండవలయునని యు అణిమాది అష్టసిద్ధులు పొందవలయుననెడి సంకల్పమే బంధము. తానే సర్వాధారమైన పరబ్రహ్మమని తెలియక, హరిహరాది దేవత లను ధ్యానించి ఇష్టార్థములను పొందవలయునను సంకల్పమే బం ధము. నిత్యముక్త నిర్వికార కేవల అద్వయ పరబ్రహ్మమే తానని తె లిసి సకలముమఱచి సాక్షిమాత్రుడై ఆనందింపక, తనకంటె వేరుగా బ్రహ్మమున్నదని అష్టాంగ యోగముచేసి, భ్రూమధ్యంబున దృష్టినిలిపి, పంచముద్రలంబట్టి దశవిధనాదంబులు చిత్కళలు మండలంబులు కా చుచు అవియే బ్రహ్మమను సంకల్పమే బంధము. నామరూపములు కుల గోత్రములులేని పరబ్రహ్మమే తానని తెలియక తనకు కులగోత్రములు వర్ణాశ్రమ ఆచారములు గలవను సంకల్పమే బంధము. తాపత్రయ

శూన్యుడై సర్వముతానైన పరబ్రహ్మమే తానని తెలియక తనకు అజ్ఞ భయము సంశయము గలదను సంకల్పమే బంధము. తాను కర్మశూన్యుడైన పరబ్రహ్మమని తెలియక, జప తప వ్రత యజ్ఞ దానాదులను కర్మకాండప్రకారము తప్పక చేయుచుండవలయునను సంకల్పమే బంధము. దేహేంద్రియంబులకు వేరైనట్టి నిత్యముక్త అశరీర పరబ్రహ్మమే తానని తెలియక తన్ను దేహేంద్రియములుగల జీవునిగా తలంచి తాను మరణించినతర్వాత మోక్షము పొందవలయునను తలంపె బంధము. నిత్యానిత్యవస్తు వివేకము గలిగి బ్రహ్మమే సత్యమనియు జగత్తు మిథ్య అనియు తెలిసి, అనిత్యమైన భార్య పుత్రులు ఇల్లు ధనము మొదలగు వానియందలి ఆశవిడిచిపెట్టి సుఖదుఃఖములు శరీరమునకేగాని సాక్షియగు నాకులేవని తెలిసి, ఆత్మస్వరూపుడగు తానేబ్రహ్మమని సకలసంకల్పములు నశించి సదా బ్రహ్మానందసాగరంబున మునిగియుండుటె మోక్షము.

శ్రుతి॥ యస్య-సంకల్పనాశ-స్స్యాత్-తస్య-ముక్తిః-కరేస్థితా॥ మండలబ్రాహ్మణోపనిషత్తు.

తాత్ప॥ ఎవనికి సంకల్పములన్నియు అనగా తలంపులన్నియు నశించిపోవునో వానికి మోక్షము అరచేతిలోనుండును.

శ్రుతి॥ తస్మాత్-భావాభావౌ-పరిత్యజ్య-పరమాత్మధ్యానేన-ముక్తో భవతి॥ మండల బ్రాహ్మణోపనిషత్తు.

తాత్ప॥ భావాభావములు అనగా ఒక్కటిని తలచుట మరల మరచుట, ఈ తలపుమఱపులు శూన్యమై సదా ఆత్మధ్యానముచేయుచు, తన్మయముగానుండువాడే ముక్తుడు.

శ్రుతి॥ ద్వేపదే-బంధమోక్షాయ-నిర్మమేతి-మమేతిచ। మమేతి బధ్యతే-జంతుః-నిర్మమేతి-విముచ్యతే॥ పైంగలోపనిషత్తు.

తాత్ప॥ ఇదినాది ఇదినాకు కావలయునను అనుటయే మమకారము. జ్ఞానానంద సర్వపరిపూర్ణ పరబ్రహ్మమే నేనుకాబట్టి, ఈ దేహాదిప్రపం

చము ఏదిన్ని నేనుకాను, ఏదిన్ని నాదికాదు అని తలంచుటే మమ కారములేకపోవుట. ఈరెండుభావములే బంధముక్తులకు కారణములు. మమకారమువలన బంధము. మమకారము లేకపోవుటచే మోక్షము.

శ్రుతి॥ అహంబ్రహ్మేతి-నియతం- మోక్షహేతు - ర్మహాత్మనాం॥
పైంగలోపనిషత్తు.

తాత్ప॥ ఆత్మస్వరూపుడగు నేనే పరబ్రహ్మము, అపర బ్రహ్మమే నేను అని ఐక్యానుసంధానంబుచేయుటే మోక్షమునకు కారణము.

శ్రుతి॥ నాహంబ్రహ్మేతి-జానాతి-తస్య-ముక్తి-ర్నజాయతే॥ పైంగలోపనిషత్తు.

తాత్ప॥ నేనుబ్రహ్మము కాజాలను అనువాడు ముక్తిపొందడు.

శ్రుతి॥ బంధోహి-వాసనాబంధో। మోక్షస్స్యాత్-వాసనాక్షయః ॥
ముక్తికోపనిషత్తు.

తాత్ప॥ లోకవాసన శాస్త్రవాసన దేహవాసన అనెడు వాసనాత్రయమువలన బంధమున్ను నిర్వాసనగానుండుటవలన ముక్తిన్ని కలుగును.

శ్రుతి॥ నాహందుఃఖీ-నమేదేహం-ఇతి-భావానురూపేణ- వ్యవహారేణ-ముచ్యతే॥ మహోపనిషత్తు.

తాత్ప॥ నేనుదుఃఖినిగాను, నాకుదేహములేదు. ఈదేహమునకు వేరై సర్వసాక్షిగానుండు నాకు,దుఃఖము ఎక్కడిది. సమస్త దుఃఖములున్ను ఈశరీరమునకే. నేను జ్ఞానానంద పరబ్రహ్మస్వరూపుడను, అని భావించుటవలన ముక్తి కలుగును.

శ్రుతి॥ యదా-పంచావతిష్ఠంతే-జ్ఞానాని-మనసా-సహ । బుద్ధిశ్చ-నవిచేష్టేత-తామాహుః-పరమాంగతిం॥ కఠోపనిషత్తు.

తాత్ప॥ శ్రోత్రము నేత్రముమొదలగు జ్ఞానేంద్రియంబులైదున్ను మనస్సున్ను ఆత్మయందుంచి ఇతరవ్యాపారములు ఏమిన్నిలేక సకల

తలంపులు మఱచి నిశ్చలముగా తన్మయుంబుగానుండుటే మోక్షమని పెద్దలు చెప్పుదురు.

శ్రుతి॥ యథా-సర్వే-ప్రముచ్యంతే-కామా-యేస్య - హృదిశ్రితాః ।
అథ-మర్త్యోమృతో-భవత్యత్ర-బ్రహ్మ-సమశ్నుతే॥ కఠోప
నిషత్తు.

తాత్ప॥ సకలకోరికలున్ను ఎప్పుడు బొత్తిగా నశించిపోవునో, అప్పుడు అట్టివాడు బ్రహ్మస్వరూపుడగుచు ముక్తి పొందుచున్నాడు.

జీవన్ముక్తి లక్షణము.

శ్రుతి॥ క్రియా-నాశాద్భవేత్-చింతానాశో-స్మాద్వాసనా-క్షయః।
వాసనాప-క్షయో-మోక్ష-స్సజీవన్ముక్తి-రిష్యతే॥ అధ్యాత్మో
పనిషత్తు.

తాత్ప॥ ఓ ఆంజనేయా! సకలవ్యాపారములు నశించినయెడల చింతలేకుండును. చింతలేకుండుటవలన వాసనాత్రయము నశించును, అట్లునశించుటే జీవన్ముక్తియనబడును,

శ్రుతి॥ బ్రహ్మణ్యేవ-విలీనాత్మా-నిర్వికారో-వినిష్క్రియః । బ్రహ్మా
త్మనో-శ్శోధితయో-రేకభావావ-గాహినీ । నిర్వికల్పాచ-
చిన్మాత్రా-వృత్తిః-ప్రజ్ఞేతి-కథ్యతే । సాసర్వదా-భవేద్యస్య-
స-జీవన్ముక్త ఇష్యతే॥--॥దేహేంద్రియే-ష్వహంభావ-ఇదం
భావ-స్తదన్యకే।యస్య-నోభవతః-క్వాపి-సజీవన్ముక్త-ఇష్య
తే॥——॥నప్రత్యగ్బ్రహ్మణో-ర్భేదం-కదాపి-బ్రహ్మసర్గయోః।
ప్రజ్ఞాయా-యో-విజానాతి-సజీవన్ముక్త-ఇష్యతే॥——॥సాధు
భిఃపూజ్య-మానే స్మిన్-పీడ్యమానేపి-దుర్జనైః సమభావో-
భవేద్యస్య-సజీవన్ముక్త-ఇష్యతే॥ అధ్యాత్మోపనిషత్తు.

తాత్ప॥ ఓ ఆంజనేయా! బ్రహ్మమునందు లీనమైన బ్రహ్మవేత్త నిర్వికారుడుగాను నిష్క్రియుడుగాను ఉండును. బ్రహ్మమే ఆత్మయ

నియు ఆత్మయే బ్రహ్మమనియు తత్వవిచారణచేత దెలసి సమరస ఐక్య భావమునొంది సకలసంకల్పములు నశించి సకలము మఱచి, తాను తానై, కేవలసాక్షిమాత్రమై యుండువృత్తియే ప్రజ్ఞయనబడును. ఇట్టి ప్రజ్ఞగలవాడే జీవన్ముక్తుడు. దేహేంద్రియంబులే నేననెడి అహంకారమే అజ్ఞానము, ఈ అజ్ఞానము ఒక్కప్పుడున్ను లేనివాడే జీవన్ముక్తుడు. బ్రహ్మమునకున్ను ఆత్మకున్ను ఒకప్పుడైనను భేదము కలుగ జాలదు, బ్రహ్మమే ఆత్మ, ఆత్మయే బ్రహ్మము అని ఎవడు జ్ఞానముచేత ఎరుగుచున్నాడో వాడే జీవన్ముక్తుడు. సాధువులు తన్ను భూషించి నను, లేక దుర్జనులు తన్ను దూషించినను కోపతాపములు లేనివాడై సర్వత్ర సమభావముగానుండువాడే జీవన్ముక్తుడు.

శ్రుతి॥ పురుషస్య-కర్తృత్వ-సుఖదుఃఖాది-లక్షణః-చిత్తధర్మః। క్లేశ రూపత్వాత్-బంధో-భవతి। తన్నిరోధనం-జీవన్ముక్తిః॥
ముక్తికోపనిషత్తు.

తాత్ప॥ నేను యజమానుడను, సర్వము నావల్లనే జరుగుచున్నది అని అహంకారముగలవాడై ఒకకార్యమునుజేయుట కర్తృత్వమనబడును. అట్లుజేసి దానివలన గలుగు ఫలమును అనుభవించుట భోక్తృత్వమనబడును. మనస్సే నానావిధ కార్యములను చేయుచు సుఖదుఃఖములననుభవించుచున్నది. ఈ మనస్సువల్లనే బంధము గలుగుచున్నది గాని, నేను ఏకార్యములు చేయుటలేదు నేను ఏదిన్ని అనుభవించుటలేదు, నేను కేవలసాక్షిమాత్రుడను, అకర్తను అభోక్తను, అని నిశ్చయజ్ఞానముగలిగి కర్తృత్వభోక్తృములనెడు అహంకార శూన్యమై, మనోవికారములు నాశముచేసి తానుకేవల సాక్షిమాత్రుడై చిన్మాత్ర బ్రహ్మముగానుండుటే జీవన్ముక్తి అనబడును.

శ్రుతి॥ జ్ఞానామృత-తృప్త-యోగినో-నకించిత్-కర్తవ్యమస్తి। తదస్తిచేన్నస-తత్వవిద్భవతి॥ పైంగలోపనిషత్తు.

తాత్ప॥ దేవామృతమును కడుపునిండా త్రాగినవాడు అకలిదప్పి మొదలగు వికారములు లేనివాడై మిక్కిలి సంతోషముగలవాడై ఉం

సకలదుఃఖములు శరీరమునకేగాని తనకులేదనియు, తానే బ్రహ్మమని యు తెలిసి ఆనందించుచున్నాడుగాన, తానుమరణించిన తక్షణమే, ఘటము పగిలినంతనే ఘటాకాశము మహాకాశమున కలిసిపోవునట్లు సత్యముగా సర్వపరిపూర్ణ పరబ్రహ్మమునందే ఐక్యమగుచున్నాడు.

శ్రుతి॥ దగ్ధస్య-దహనంనాస్తి-పక్వస్య-పచనంయథా । జ్ఞానాగ్ని దగ్ధదేహస్య-నచశ్రాద్ధం-నచక్రియా॥ పైంగలోపనిషత్తు.

తాత్ప॥ బ్రహ్మమేతాననెడి జ్ఞానాగ్నివలన, దేహమే తాననెడి భ్రాంతి నశించిపోవునుగాన, జ్ఞాని జ్ఞానాగ్నిదగ్ధశరీరుడనబడును, అగ్నిలో కాలి బూడిదగాపోయిన వస్తువును మరల కాల్చుటలేదు, అట్లు జ్ఞానాగ్నివలన దేహమే తాననెడి భ్రాంతి నశించిన జ్ఞాని, మరణించినతర్వాత అతనిస్థూలశరీరమును మరల శ్మశానాగ్నిలో దహనము చేయరాదు, అతనికి తిలోదానము పిండప్రదానము మొదలగు కర్మక్రియలు శ్రాద్ధము మొదలైనవి చేయరాదు. అయితే అతనిశరీరమును భూమిలోపెట్టి సమాధక్రియలు చేయవలయును.

శ్రుతి॥ తత్రకో-మోహః-కశ్శోకః-ఏకత్వ-మనుపశ్యతః। తరతి-శోకమాత్మవిత్ । భిద్యతే-హృదయగ్రంథి-శ్ఛిద్యంతే-సర్వసంశయాః। క్షీయంతేచాస్య-కర్మాణి-యస్మిన్-దృష్టే-పరావరే॥ కఠోపనిషత్తు.

తాత్ప॥ సర్వముతానైన పరబ్రహ్మమే, తానని తెలిసి, తనకంటె అన్యమైన పదార్థమున్నదని తలంచక సదా సర్వము తానుగానెంచుచు తన్నుతాను జూచుకొనుచుండెడి జ్ఞానికి శోకమోహములు లేవు అతడు జననమరణ దుఃఖసాగరమును దాటి నిత్యానందంబు నొందును, మరియు అతనికి సకలగ్రంథులున్ను సకలసందేహములున్ను సకలకర్మములున్ను నశించి బ్రహ్మస్వరూపుడగుచున్నాడు.

శ్రుతి॥ జీవః పంచవింశకః-స్వకల్పిత-చతుర్వింశతి-తత్త్వం-పరిత్యజ్య! షడ్వింశ-పరమాత్మాహమితి-నిశ్చయాత్-జీవన్ముక్తో-భవతి॥ మండలబ్రాహ్మణోపనిషత్తు.

తాత్ప॥ ఇరువదియైదవ తత్వముగా జీవాత్మగానుండెడు తాను, దేహేంద్రియాది ౨౪ తత్వములు తానుగాదనుచు, వాటియందలి భ్రాంతిని విడిచిపెట్టి, ౨౬-వ తత్వమైన పరబ్రహ్మమే తానని దృఢ నిశ్చయముగలవాడే జీవన్ముక్తుడు.

శ్రుతి॥ నకర్తా-నైవభోక్తా-ప-సప్రోజయితా-తథా ॥ వరాహోప నిషత్తు.

తాత్ప॥ నేను కర్తగాదు, ఏమిన్నిచేయుటలేదు, నేను భోక్తగాను ఏదిన్ని అనుభవించుటలేదు, నేను ఇతరులను అనుభవింప చేయువాడను గాను, కేవలసాక్షిమాత్రుడను అకర్తను అభోక్తను అని నిశ్చయించుకొని కర్తృత్వ అహంకారము లేనివాడే జ్ఞాని అట్టి అహంకారములేని జ్ఞాని ఏకార్యములను చేయడు, ఒకవేళ చేసినను, దోషములేదు, ఇట్టి జ్ఞానులు నాలో స్మృత్త పిశాచాదుల రీతిగానుందురు.

శ్రుతి॥ య-స్సమస్తార్థ-జాతేషు-వ్యవహార్య-అపి శీతలః । పరా-
ప్తివ-పూర్ణాత్మా-సజీవన్ముక్త-ఉచ్యతే॥వరాహోపనిషత్తు

తాత్ప॥ జ్ఞాని లోకులరీతిగా సకలమైనకార్యములు చేయుచున్నను (ఇతరుల కార్యములవలె) అనగా ఇతరులకార్యములందు తనకు పట్టులేనట్లు తానుచేయుకార్యములందును పట్టులేనివాడుగానుండును, చేయుచు, జగత్తు స్వప్నమువలె మిథ్యయనితలంచి భ్రాంతిలేనివాడై నిరాశగానుండును పరమశాంతిని బొంది బ్రహ్మస్వరూపుడైయుండును

శ్రుతి॥ సర్వావస్థాసు-జ్ఞానజ్ఞేయా-ధ్యానధ్యేయా-లక్ష్యాలక్ష్యే-దృ
శ్యాదృశ్యేచ-ఊహాపోహాది-పరిత్యాగ్య - జీవన్ముక్తో- భవతి॥
మండలబ్రాహ్మణోపనిషత్తు.

తాత్ప॥ జాగ్రత స్వప్న సుషుప్తి యనెడు మూడవస్థలందు తోచెడు సకలపదార్థములున్ను జ్ఞానజ్ఞేయములున్ను ధ్యానధ్యేయములున్ను లక్ష్యాలక్ష్యములున్ను దృశ్యాదృశ్యములున్ను ఊహాపోహలున్ను సర్వముమిథ్యయని భ్రాంతిలేనివాడై అహంకారము నశించి సర్వసా

జాలను అన్నపానాదులు విడిచిపెట్టి ఉపవాసము ఉండుచు శరీరమును కష్టపెట్టరాదు.

శ్రుతి॥ అస్తి-బ్రహ్మేతి విజ్ఞానం-పరోక్షజ్ఞాన-ముచ్యతే । అహం బ్రహ్మేతి-విజ్ఞాన-మపరోక్ష-జ్ఞానముచ్యతే॥ తేజోబిందూపనిషత్తు.

తా॥ తనకంటె వేరుగా బ్రహ్మమొకటియున్నదని దాని ఉపాసించుట పరోక్షజ్ఞానమనబడును. దీనివలన జన్మాంతరంబున ముక్తిగలుగును. అయితే బ్రహ్మమే నేను నేనే బ్రహ్మము అని తెలిసి ఐక్యభావమొందుట అపరోక్షజ్ఞానమనబడును. దీనివలన ఈజన్మమందే ఇప్పుడే ముక్తి గలుగును.

శ్లో॥ ఇంద్రియద్వారై సంగ్రాహ్యై-ర్గంధాద్యై-రాత్మదేవతాం। స్వభావం-భక్త్యా-సమారాధ్య-జ్ఞాతుం-సోఽయం-మహామఖః॥

తా॥ ఇంద్రియములను దానిదాని విషయకార్యములందు పోనియ్యక త్రిప్పి ఆత్మనిగ్రహిచేయుటే మహాయాగమనబడునుగాని నల్లమేకలను చంపి అగ్నిగుండములో వేసి కాల్చి ఆమాంసమును తినుట యాగముగానేరదు.

శ్రుతి॥ ప్రాణేంద్రియా-ద్యంతఃకరణ-గుణాదేః-పరతరం। సచ్చిదానందమయ-సర్వసాక్షికం। నిత్యముక్త-బ్రహ్మస్థానం- పరమపదం॥ నిరాలంబోపనిషత్తు.

తా॥ ప్రాణము ఇంద్రియంబులు అంతఃకరణము వీనికన్నిటికిని వేరుగా సచ్చిదానంద సర్వసాక్షి గానుండు ఆత్మయే పరబ్రహ్మమనబడును. అట్టి ఆత్మనిష్ఠయే పరమపదమనియు వైకుంఠమనియు కైలాసమనియు చెప్పబడును.

శ్రుతి॥ అతస్సంసార విషయ-జనన-సంసర్గ ఏవ-నరకః। సత్సంసర్గః-స్వర్గః॥ నిరాలంబోపనిషత్తు.

తా॥ సంసారవిషయమైన వ్యవహారములందు తగులుపడుటయే నరకము. దీనికంటె గొప్ప నరకము ఇకవేరలేదు. సదా సద్రూపమైన

బ్రహ్మమునందు మనస్సు లయించియుండుటె స్వర్గము అనబడును. దీనికంటెగొప్ప స్వర్గము వేరేలేదు.

శ్రుతి॥ సచ్చిదానందానుభవ-స్వరూపజ్ఞాత్వా - ఆనందరూపో-యస్థితి । స్సఏవ-సుఖం॥——॥అతస్సంసారవిషయ-సంకల్ప ఏవ-దుఃఖం॥ నిరాలంబోపనిషత్తు.

తాత్ప॥ సచ్చిదానందపరబ్రహ్మమే ఆత్మయనితెలిసి సకలమును అచి ఆత్మానుభవ నిష్ఠయందుండుటె పరమ సుఖము అనిచెప్పబడును భార్య బిడ్డలుమొదలగు సంసారవిషయ సంకల్పమే మహా దుఃఖము అనబడును.

శ్రుతి॥ దేహోహమితి-సంకల్పో - మహాపాప - మితిస్మృతం ॥ తేజోబిందూపనిషత్తు.

తాత్ప॥ దేహత్రయసాక్షిగానుండు ఆత్మయేతాననితెలియక దేహమేతాననెడి అహంకారమే మహాపాపము, దీనికంటె పాపము వేరలేదు

శ్రుతి॥ దేహోహమితి-యద్‌జ్ఞానం-తదేవ-నరకం-స్మృతం ॥

తాత్ప॥ దేహమే తాననెడి అహంకారమే మహా నరకమన బడును.

శ్రుతి॥ నివృత్తిః పరమా-తృప్తి-రానందోనుపమ-స్స్వతః॥ అధ్యాత్మోపనిషత్తు.

తాత్ప॥ సకలవృత్తులు శూన్యమై బ్రహ్మానుసంధానము చేయుచు, తదాకారము గానుండుటే పరమతృప్తియనియు పరమానందమనియు చెప్పబడును. దీనికంటె గొప్ప పరమానందము వేరలేదు.

బ్రాహ్మణలక్షణము

శ్రుతి॥ జ్ఞానదండా-జ్ఞానయజ్ఞోప-వీతినః । శిఖా-జ్ఞానమయీ-యస్య-ఉపవీతంచ-తన్మయం । బ్రాహ్మణ్యం-సకలంతస్యేతి ॥ శాట్యాయనీ ఉపనిషత్తు.

తాత్ప॥ బ్రహ్మమే నేను, నేనే బ్రహ్మము అను ఐక్య జ్ఞానమే ఏకదండము లేక త్రిదండముగాను, ఆజ్ఞానమే శిఖగాను, ఆజ్ఞానమేయజ్ఞోపవీతముగాను ధరించినవారే బ్రాహ్మణులు. వీరే బ్రహ్మజ్ఞానులుగాని నూలుపోగులు జంధ్యమున్ను, వెంట్రుకలు శిఖ మొదలైనవి ధరించినవారు బ్రాహ్మణులుగాజాలరు.

శ్రుతి॥ నచర్మణో-నరక్తస్య-నమాంసస్య-నచాస్థినః । నజాతి-రాత్మనో। జాతిర్వ్యవహారః-పరికల్పితాః॥ నిరాలంబోపనిష.

తాత్ప॥ పరబ్రహ్మమగు ఆత్మకు జాతిభేదములులేదు. ఐతే శరీరమునకైనను జాతిభేదములు గలదా అని యోచించిచూడగా, లోకమున అందరిశరీరమున్ను చర్మము, రక్తము, మాంసము, ఎముకలు మొదలైనవానితో చేయబడినవేగాని ఎవరికిన్ని బంగారుశరీరము లేదు. కాబట్టి అందరున్ను ఏకజాతియే. బ్రాహ్మణుడు శూద్రుడు మాలవాడు అనుజాతిభేదము ఎంతమాత్రమున్ను లేదు సుమా. లోకవ్యవహారమునందు నానాజాతిభేదములు అజ్ఞానులు కల్పించుకొనిరేగాని సత్యముగా అందరున్ను ఒక్కజాతియే, అందరియందుండు ఆత్మయు ఒక్కడేగాన ఆత్మకున్ను జాతిభేదములులేవు సుమా.

శ్రుతి॥ తతో-బ్రాహ్మణః-సమాహితో-భూత్వా-తత్వంపదైక్య-మేవసదా-కుర్యాత్॥ పైంగలోపనిషత్తు.

తాత్ప॥ శాంతశమదమాది సద్గుణములు గలిగి సదా ఆత్మస్వరూపుడగునేనే పరబ్రహ్మము అపరబ్రహ్మమే నేను, అని అభేదముగాదలంచి, ఆత్మధ్యానముచేయువాడు ఎట్టివాడైనను వాడే బ్రాహ్మణుడుగాని తక్కినవారు బ్రాహ్మణులు గాజాలరు.

శ్రుతి॥ య-ఏవం-వేదాహం-బ్రహ్మాస్మీతి । స-ఇదంసర్వం-భవతి । నతస్యహా-నదేవాశ్చ-నాభూత్యా-ఈశతే । ఆత్మాహ్యేషాం-సభవతి॥ అథయోన్యాం-దేవతా-ముపాసతే-అన్యో।

సోహమస్మీతి । న-స వేద-యథా-పశురేవం-స దేవానామితి॥ శ్వేతాశ్వతరోపనిషత్తు.

తాత్ప॥ ఎవడు ఆత్మస్వరూపుడగు నేనే బ్రహ్మము బ్రహ్మమే నేను అని ఎరిగి ఆత్మధ్యానము చేయుచున్నాడో వానిం జూచి ఇతడే బ్రహ్మజ్ఞాని అని సకలదేవతలు సంతోషించి ఆ జ్ఞాని వెంట నేతిరుగుచు వానికి సకల మర్యాదలు చేయుచుందురు. అయితే ఎవరు అట్టి ఆత్మధ్యానమును విడిచిపెట్టి ఇతరదేవతలను ధ్యానించుచున్నారో వారు ఆ పరబ్రహ్మమును తెలియజాలరు. ఎవడు బ్రహ్మము వేరు ఆత్మ వేరుగా తలంచుచున్నాడో అట్టి భేదబుద్ధిగలవాడు నాలుగుకాళ్ల పశువుతో సమానుడగుచున్నాడు.

శ్రుతి॥ జాతం-మృతమిదం-దేహం-మాతాపిత్రు-మలాత్మకం। సుఖదుఃఖాలయామేధ్యం-స్పృష్ట్వా-స్నానం-విధీయతే ॥ ౧ ॥ ధాతుబద్ధం-మహారోగం-పాపమందిర-మధ్రువం । వికారాకార-విస్తీర్ణం-స్పృష్ట్వా-స్నానం-విధీయతే ॥ ౨ ॥ నవద్వారమలస్రావం-సదాకాలే-స్వభావజం। దుర్గంధం-దుర్మలోపేతం-స్పృష్ట్వా-స్నానం-విధీయతే॥ ౩ ॥ మైత్రేయోపనిషత్తు.

తాత్ప॥ చావుపుట్టుకలుగల ఈదేహము తల్లితండ్రులయొక్క శుక్లశోణితములనెడి మలమువల్ల బుట్టినది. కొంచము సుఖము కొంచము దుఃఖముగలది. గబ్బుకొట్టుచు అసహ్యమైనది, ఇట్టిశరీరమే ఎల్లవారికి నున్నదిగాని ఒక్కరికైనను బంగారుశరీరములేదు పరిమళముగల శరీరములేదు. ఈశరీరమును అంటినమాత్రమున స్నానము చేయవలయునుగాని ఆత్మపరిశుద్ధుడు అతనికి యేదోషమున్ను లేదు జాతిభేదమున్ను లేదు ॥౧॥ కండలు, ఎముకలు, ప్రేగులు, నరములు మొదలైన సప్తధాతుమయమై మహారోగములకు స్థానమై మహాపాపమువలన వచ్చినట్టి వికారముగానుండు ఈ శరీరమును అంటినమాత్రమున స్నానము చేయవలయునుగాని ఆత్మ ఏదోషములున్ను లేనివాడు జాతిభేదములు

లేనివాడు.॥౩॥నవరంధ్రములందు సదా మలముకారుచుదుర్గంధముగా మలమూత్రములకు తొట్టిగానుండు ఈచండాలశరీరము ఎల్లవారికి ఉన్నదిగాని ఒక్కరికైనను బంగారుశరీరము, లేక పరిమళమైన శరీరము లేదు కాబట్టి జాతిభేదము తలచరాదు. ఈశరీరమును అంటినమాత్రమున స్నానముచేయవలయును. ఆత్మ పరిశుద్ధుడై అందరియందును ఒక్కడైయున్నాడుగాన అతనికి జాతిభేదములు కులగోత్రములు లేవు.

శ్లో॥ అంత్యజాతిః-ద్విజాతిశ్చ-ఏకఏవ-సహోదరాః। ఏకయోని
ప్రసూతత్వాత్ । ఏకశాఖేన-జాయతే॥

తాత్ప॥ లోకమున కడపటిజాతియనబడు మాలవాడున్ను మొదటిజాతియనబడు బ్రాహ్మణులున్ను వీరిద్దరున్ను మాత్రయోనియందుండి పుట్టినందువలన వీరిద్దరున్ను సహోదరులే, ఒక్కశాఖవారే జాతిభేదమే లేదు సుమా. (మనోర్జాతాః-మనుజాః-మనుష్యాః) మనుష్యులందరు మనుబ్రహ్మకు పుట్టినందువలన ఒక్కజాతిసహోదరులే.

శ్రుతి॥ సర్వధర్మాన్-పరిత్యజ్య-నిర్మమో-నిరహంకారో - భూత్వా
బ్రహ్మేశం-శరణముపగమ్య। తత్త్వమసి-సర్వంఖల్విదం-బ్ర
హ్మ-నేహనానాస్తి-కించనేత్యాది।మహావాక్యార్థానుభవ-జ్ఞా
నాద్బ్రహ్మైవాహ-మస్మీతి-నిశ్చిత్య। నిర్వికల్పసమాధినా-స్వ
తంత్రో-యతిశ్చరతి । సస్సన్యాసీ-సముక్త-స్సపూజ్య-స్స
యోగీ-సపరమహంస-స్సోవధూత-స్సబ్రాహ్మణ - ఇతిచ ॥
నిరాలంబోపనిషత్తు.

తాత్ప॥ అనిత్యమైన సంసారదుఃఖ విషయములగు పుత్రమిత్ర కళత్రక్షేత్రాది సకలమునకు నేనేయజమానుడను అనెడి అహంకారమున్ను ఇదినాది ఇదినాది అనెడి మమకారమున్ను సకలమనోవ్యాపారములున్ను విడిచిపెట్టి బ్రహ్మమునుధ్యానించుచు, మహావాక్యార్థమును దెలిసి, తర్వాత తత్వవివేకమువలన ఆబ్రహ్మమేనేను నేనేఆబ్రహ్మమని నిశ్చయించికొని సకలముమఱచి, నిర్వికల్పసమాధినిష్ఠను ఆత్మసాక్షి

త్కారముంబొందునట్టివాడే సన్యాసి, ముక్తుడు, వాడే పూజ్యుడు, రాజయోగి, పరమహంస, వాడే అవధూత, వాడే బ్రాహ్మణుడు. కాషాయవస్త్రము కట్టుకొనుటవలన సన్యాసిగాకాలడు, కౌపీనము కట్టకుండా తిరుగుటవలన అవధూతగాజాలడు, నూలుపోగుల జంధ్యమును వేసుకొనుటవలన బ్రాహ్మణుడు గాజాలడు.

అ ఖ ం డ జ్ఞా న ము.

శ్రుతి॥ చిదిహాస్తీతి-చిన్మాత్రమిదం-చిన్మయమేవచ। చిత్త్వం-చిదహమేతే-చ-లోకాశ్చిదితి-భావయ॥ యోగశిఖోపనిషత్.

తాత్ప॥ ఓ ఆంజనేయా జ్ఞానస్వరూపమగు పరబ్రహ్మమే ఇక్కడ నున్నది. ఈప్రపంచము సర్వము ఆచిన్మయబ్రహ్మమే, నీవు నేను మనవి మిత్రులున్ను ఆబ్రహ్మస్వరూపమే. ఈ పదునాలుగు లోకములున్ను సకల చరాచరములున్ను సర్వమ్ముబ్రహ్మమే అని భావింపుము.

శ్రుతి॥ నతు-తద్ద్వితీయ-మస్తి। తతోన్యత్-విభక్తం-యత్పశ్యేత్॥ బృహదారణ్యోపనిషత్తు.

తాత్ప॥ పరబ్రహ్మమునకంటెను వేరుగా చెంపవది ఏవస్తువున్ను లేదు. సర్వము బ్రహ్మమేగనుక, ఏది ఆబ్రహ్మమునకంటెను వేరుగానున్నదని చెప్పవచ్చును.

శ్రుతి॥ యత్రహి-ద్వైతమివ-భవతి। తదితర-ఇతరం-పశ్యతి। తదితర-ఇతరం-జిఘ్రతి-ఇత్యాది। సర్వ-మాత్మైవాభూత్-తత్కేన-కం-పశ్యేదితి॥ బృహదారణ్యోపనిషత్తు.

తాత్ప॥ పరబ్రహ్మమగు ఆత్మ ఒక్కటియే నానావిధ రూపనామములలో సకలచరాచరజగత్తుగా ద్వైతముగా తోచుచు, ఒకటి మరియొకటిని చూచుచున్నది, ఒకటి మరియొకటిని వాసనచూచుచున్నది, ఒకటి మరియొకటి వినుచున్నది, ఒకటి మరియొకటితో మాట్లాడుచున్నది, ఒకటి మరియొకటిని అంటుచున్నది. ఏది దేని చూచెను ఏది

దేనితోమాట్లాడెను, అనగా చూచునది చూడబడినది, వినునది వినబడినది, అంటునది అంటబడినది మొదలగుసర్వము బ్రహ్మమేగాని దానికి రెండవపదార్థము లేదని అభిప్రాయము.

శ్రుతి॥ ఉపాదానం-ప్రపంచస్య-బ్రహ్మణోన్య-న్నవిద్యతే । తస్మాత్సర్వ-ప్రపంచోయం-బ్రహ్మైవా స్తి-నచేతరేత్ । బ్రహ్మణః-స్సర్వభూతాని-జాయంతే-పరమాత్మనః । తస్మాదేతాని-బ్రహ్మైవ-భవంతీతి-విచింతయ ॥ యధాతరంగ-కల్లోలై-ర్జలమేవం-స్ఫురత్యలం। ఘటనామ్నా-యధా-పృధ్వీ । పటనామ్నాహి-తంతవః । జగన్నామ్నా-చిదాభాతి-సర్వం - బ్రహ్మైవ-కేవలం॥ యోగశిఖోపనిషత్తు.

తాత్ప॥ ఆంజనేయా శ్రద్ధతోవినుము. బంకమట్టి, కుమ్మరవాడు, కుమ్మరి చక్రము, ఈమూడు ఉండుటవలన కుండ గలుగుచున్నది. కారణములేకుండా కార్యము జరగదు, అట్లు బంకమట్టివలన కుండగానగుచున్నదిగాన, కుండకు బంకమట్టి ఉపాదానకారణము అనబడును. కుమ్మరవాడు లేకుంటె కుండ గాజాలదుగాన ఆకుండకు కుమ్మరవాడు నిమిత్తకారణము. ఆకుమ్మరవానికి చక్రము సహాయముగా లేకుంటె వాడు కుండను చేయజాలడుగాన ఆకుండకు చక్రము సహకారి కారణమనబడును. ఈమూడుకారణములు లేకుంటె కుండగాజాలదు, అట్లు ఈ జగత్తు గలుగుటకు పైజెప్పిన ఉపాదానకారణము నిమిత్తకారణము సహకారికారణము ఉండవలెనుగదా అవియోచించిచూడగా, అట్లులేదు. (సృష్టేఃపురా-నామరూప-వివర్జితం-జగత్, సదేవ-సోమ్యా-ఇదమగ్రిఆసీత్, ఆత్మైవా-ఇదమగ్ర-ఆసీత్.) అనెడు బృహదారణ్యోపనిషత్తు రీతిగా సృష్టికిమునుపు ఈ ప్రపంచము నామరూపములులేనిదై బ్రహ్మమొక్కటే ఉండెనుకాబట్టి జగత్తునకు నిమిత్తకారణ సహకారికారణములు లేవు. ఉపాదానకారణమగు మట్టియే

కుండగా తోచినట్లున్ను, నూలే వస్త్రముగాతోచినట్లున్ను, సముద్రజలమే అలలుగాతోచినట్లున్ను, ఉపాదాన కారణమగు బ్రహ్మమే నానావిధ నామరూపములుగల దేవ మానవ పశు పక్షి క్రిమి కీటక వృక్షలతాది సకలచరాచర జగత్తుగా తోచుచున్నదిగాన సర్వమున్ను బ్రహ్మమేగాని దానికి రెండవ పదార్థము లేదుసుమా.

శ్రుతి॥ సఏష-బ్రహ్మా-ఏషఇంద్ర-ఏషప్రజాపతి-రేతే- సర్వేదేవా-ఇమానిచ-పంచ-మహాభూతానిచ-పృథ్వీ - వాయురాకాశ-ఆపోజ్యోతీం ష్యేతానీమానిచ-క్షుద్రమిశ్రాణీవ బీజానీతరాణి చేతరాని చాండజానిచ-జారుజానిచ-స్వేదజాని-చోద్భిజ్జాని-చాశ్వా-గావః-పురుషా హస్తినో-యత్కించేదం- ప్రాణి జంగమంచ-పతత్రిచ-యత్ స్థావరం-సర్వం-తత్ ॥ ఐతరేయోపనిషత్.

తాత్ప॥ బ్రహ్మవిష్ణుమహేశ్వరుల ఇంద్రుడు చంద్రుడు సూర్యుడు మొదలగు సకలదేవతలున్ను, ఆకాశాది పంచభూతములు, సకలబీజములు, (జరాయుజములు) అనగా తల్లిగర్భములో సంచిలోనుండి బుట్టెడు మనుష్యులు గుఱ్ఱములు గోవులు ఏనుగులు మొదలైన నాలుగుకాళ్ల మృగములు, (అండజములు) అనగా గ్రుడ్డులోనుండి బుట్టిన పక్షులు చేపలు పాములు మొదలైనజంతువులు, (స్వేదజములు) అనగా చెమట మురికిలోబుట్టిన క్రిమికీటకాదులు, (ఉద్భిజములు) అనగా భూమిలోనుండి మొలచిన చెట్టుతీగలు కొండలు మొదలైన చేతనాచేతనములు సర్వము బ్రహ్మమే సుమా.

శ్రుతి॥ ఆత్మైద-మమృతమిదం-బ్రహ్మేదం-సర్వం॥ బృహదారణ్యోపనిషత్.

తాత్ప॥ సర్వము బ్రహ్మమే, బ్రహ్మమే ఆత్మగాన, సర్వము ఆత్మయే,

శ్రుతి॥ పురుషఏవేదం-విశ్వం । యస్మాత్పరం-నాపరమస్తి । తేనేదంపూర్ణం-పురుషేణసర్వం॥ ముండకోపనిషత్,

తాత్ప॥ ఈప్రపంచంబు సర్వంబు బ్రహ్మమే. ఏపరమాత్మ తనకు అన్యమనియు స్వాంతమనియులేక సర్వము తానుగానున్నాడో వాడే ఈ విశ్వమంతయు నిండియున్నాడు.

శ్రుతి॥ నేహనానాస్తి-కించన । పురుషాన్నపర్మ-కించత్॥ కఠో పనిషత్.

తాత్ప॥. ఈజగత్తు బ్రహ్మమునకంటెను వేరుగాలేదు. బ్రహ్మమునకంటెను అన్యముగా కించిత్ వస్తువైనను లేదు.

శ్రుతి॥ పురుషఏవేదం-సర్వం-యద్భూతం-యచ్చభవ్యం । తదేవాగ్ని-స్తదాదిత్యా-స్తద్వాయు-స్తతు-చంద్రమాః । తదేవశుక్రం-తద్బ్రహ్మ-తదాప-స్తత్ప్రజాపతిః॥ భోక్తా-భోగ్యం-ప్రేరితారంచ-మత్వా-సర్వంప్రోక్తం । త్రివిధం-బ్రహ్మమేతత్॥ శ్వేతాశ్వతరోపనిషత్.

తాత్ప॥ ఈప్రపంచము సర్వము బ్రహ్మమే. ఇదివరకు సృష్టిలోబుట్టినవన్నియు ఇకమీఁద పుట్టబోవునదన్నియు బ్రహ్మమే. అగ్ని, సూర్యుడు, చంద్రుడు, వాయువు, శుక్రుడు ఇవియన్నియు బ్రహ్మమే. జలము, ప్రజాపతి, బ్రహ్మమే. జీవుడు, జీవునిచేత అనుభవింపబడిన వస్తువులు, ఈజీవుని వానికర్మానుసారమగు ఫలములను అనుభవించునట్లు చేయు ఈశ్వరుడు, ఈముగ్గురున్ను బ్రహ్మమే.

శ్రుతి॥ ఏకమేవాద్వితీయం-బ్రహ్మ। సర్వం-ఖల్విదం-బ్రహ్మ । ఇదం సర్వం-యదయమాత్మా । ఆత్మైవేదం-సర్వం॥ ఛాందోగ్యోపనిషత్.

తాత్ప॥ తనకు రెండవపదార్థములేక సర్వము తానుగానుండునదే బ్రహ్మము. ఈప్రపంచము సర్వము బ్రహ్మమే. ఆబ్రహ్మమే ఆత్మగావున, ఆత్మయే సర్వప్రపంచముగా నున్నది.

శ్రుతి॥ సర్వంనారాయణః । పురుషఏవేదం-సర్వం । యద్భూతం-యచ్చభవ్యం॥ సుబాలోపనిషత్.

తాత్ప॥ సర్వము నారాయణపరబ్రహ్మమే. ఇదివరకు పుట్టినవి ఇక మీద పుట్టబోవునవి సర్వము బ్రహ్మమే.

శ్రుతి॥ సర్వం-చిన్మాత్రమేవహి-బ్రహ్మైవసర్వం-చిన్మాత్రం। బ్రహ్మ మాత్రం-జగత్త్రయం॥ తేజోబిందూపనిషత్.

తాత్ప॥ సర్వము చిన్మాత్రమే. సర్వము బ్రహ్మమే. త్రిలోకంబులు న్ను బ్రహ్మమే.

శ్రుతి॥ సబ్రహ్మ-సశ్శివ-స్సేంద్ర-సోక్షరః-పరమస్స్వరాట్॥ కైవల్యోపనిషత్.

తాత్ప॥ బ్రహ్మ విష్ణు మహేశ్వరులు ఇంద్రుడు జీవుడు ఈశ్వరుడు మొదలగు సర్వము బ్రహ్మమే.

శ్రుతి॥ దేవఏకో-నారాయణః। నద్వితీయో స్తి-కశ్చిత్। నారాయణః ఏవేదం-సర్వం॥ నారాయణోపనిషత్.

తాత్ప॥ నారాణపరబ్రహ్మము ఒక్కడే. అతనికి రెండవవస్తువులేదు. జగత్తు సర్వము ఆపరబ్రహ్మమే.

శ్రుతి॥ చైతన్యంవినా-కించిన్నాస్తీతి॥ నిరాలంబోపనిషత్.

తా॥ చైతన్యమే పరబ్రహ్మము, దానికి రెండవపదార్థము ఏదిన్ని లేదు.

శ్రుతి॥ సర్వాణ్యేవైతాని-ప్రజ్ఞానస్య-నామధేయాని-భవంతి॥ ఐతరేయోపనిషత్.

తాత్ప॥ ప్రజ్ఞానమే బ్రహ్మమనియు ఆత్మ అనియు చెప్పబడును. ఆత్మయే నానావిధ నామరూపములతోడ నానావిధ జీవజంతువులు గాను చిజ్జడములు గాను అగుచున్నదిగాన, సకలనామరూపములున్ను ఆత్మకే చెప్పబడుచున్నది. సత్యముగా ఆత్మకంటె జగత్తు వేరుగాలేదు. ఆత్మకు రెండవ పదార్థము లేనేలేదు. ఆత్మస్వరూపుడగు నీవే సర్వము గా అగుచున్నావు. ఎట్లనగా, ఎఱుక అనగా ఒకవస్తువు తోచుచుం డుట్, మఱపు అనగా తోచకుండుట. నీవు మేల్కొనియుండునప్పుడు నానా రూపనామములతోడ జగత్తు తోచుచుండును. ఇదే ఎఱుక

అనబడును. మరల నీవు నిద్రించునప్పుడు ఏదిన్ని తోచుటలేదు. ఇదే మఱపు అనబడును. ఈయెఱుకమఱపులే సంకల్ప వికల్పములనబడును. మనస్సే ఇట్లు ఎఱుకమఱపులుగానగుచున్నది. మనసు తోచుటవలన సకలనామరూపములతోడ జగత్తుతోచుచుండును. నిద్రయందు మనస్సు లయించినంతనే నామరూపములతోడ జగత్తుః తోచకుండును. కాబట్టి (మనఏవ-జగత్-సర్వం, జగత్సర్వం-చిత్తగోచరం, ప్రపంచస్యామనఃకల్పితత్వాత్,) అనెడి మండల బ్రాహ్మణోపనిషత్తు రీతిగా మనస్సే సకలజగత్తుగా తోచుచున్నది. సముద్రమునందు బుట్టిన అలలు ఆసముద్రమునకు వేరుగాలేనట్లు ఆత్మస్వరూపుడగు నీయందు తోచిన మనస్సున్ను ఆ మనోదృశ్యములగు నానా రూపనామములతోడ జగత్తున్ను నీకంటెవేరుగాలేదుసుమా. అయితే సముద్రమునందలి అలలు పుట్టిపుట్టి నశించుచున్నను సముద్రముమాత్రము పుట్టుట నశించుట మొదలగు వికారములులేక సత్యముగానుండునట్లు, నీయందు బుట్టినట్టి మనస్సున్ను ఆ మనోదృశ్యములగు సకల ప్రపంచమున్ను పుట్టిపుట్టి నశించుచున్నను ఆత్మస్వరూపుడగు నీవుమాత్రము పుట్టుట నశించుట మొదలగు వికారములేదిన్నిలేక సదా సర్వసాక్షిగా నాశరహితుడై నిత్యానంద పరబ్రహ్మముగా నున్నావు.

శ్రుతి॥ యస్మిన్-సర్వాణి-భూతాని-ఆత్మైవాభూత్-విజానతః। తత్ర కో-మోహః-కశ్శోక-ఏకత్వమను-పశ్యతః॥ ఈశావాస్యోపనిషత్తు-రీతిగా ఎవడు ఆత్మస్వరూపుడగుతానే సర్వముగానున్నాడని యెఱుగుచున్నాడో వాడు శోకమోహములు సమానముగా తలచుచున్నాడు.

శ్రుతి॥ తతఃపూర్ణం-స్వమాత్మానం-పశ్యేదేకాత్మనా-స్థితం । స్వయంబ్రహ్మ-స్స్వయంవిష్ణు-స్స్వయమింద్ర-స్స్వయం-శివః। స్వయం-విశ్వమిదం-సర్వం-స్వస్మాదన్యం-నకించన॥ స్వాత్మన్యారోపితాశేషాభాస-వస్తు-నిరాసతః। స్వయమేవ-పరం బ్రహ్మ-పూర్ణ-మద్వయ-మక్రియం॥ అధ్యాత్మోపనిషత్.

తాత్ప॥ ఆత్మస్వరూపుడగునీవే సర్వపరిపూర్ణ పరబ్రహ్మమని తెలిసి కొమ్ము. బ్రహ్మవిష్ణుమహేశ్వరులు ఇంద్రుడు చంద్రుడు సూర్యుడు మొదలగునవి ఆత్మస్వరూపుడగు నీవే అగుచున్నావు. (అహమేవ-సక లో-వికలో స్మి)అను శ్రుతిరీతిగా నీకంటె వేరుగా అణుమాత్రమైనవస్తు వైననులేదుగాన నీవే సర్వమనియు పరబ్రహ్మమనియు భావింపుము. త్రాటినిజూచి సర్పమని భ్రమసినట్లు, భ్రమచేత ఆత్మస్వరూపుడగు నీవు, నిన్ను జీవునిగాను, జననమరణములు నామరూపములు కులగోత్రములు గలవానిగాను తలంచుచున్నావు. ఐతే త్రాటిసర్పమును పరీక్షించిచూడగా ఇది త్రాడేగాని సర్పముగాదని తెలిసి ఆనందించు నట్లు (నేతినేతి) అను వేదాంతవాక్యవిచారణవలన దేహేంద్రియాది ప్రపంచము సర్వము నీవుగాదనియు సకలభ్రమలను నాశముచేసి సర్వాధిష్ఠాన సాక్షియగు కేవల నిర్వికార సర్వపరిపూర్ణ బ్రహ్మమే నీవని తెలిసి నీలోనిన్నుజూచి ఆనందించుచుండుము.

మౌ న బో ధ.

శ్రుతి॥ ఘటాకాశ-మహాకాశ-మివాత్మానం-పరాత్మని। విలాప్యా
ఖండ-భావేన-తూష్ణీంభవ-సదామునే ॥౧॥ చిదాత్మని-స
దానందే-దేహారూఢ-మహంధియం।నివేశ్య-లింగముత్సృజ్య-
కేవలోభవ-సర్వదా॥ ౨॥ అధ్యాత్మోపనిషత్.

తాత్ప॥ ఘటాకాశ మహాకాశములు ఏకమైనట్లు, ఆత్మయే పరబ్రహ్మమనియు బ్రహ్మమే ఆత్మయనియు ఐక్యభావమునుబొంది, ఆత్మస్వరూపుడగు నీవేబ్రహ్మమని నిశ్చయించుకొని సకలతలంపులు మఱచి, శిలరీతిగా కేవలజ్ఞప్తిమాత్రుండవై మౌనముగా ఊరకుండుము. ॥ ౧॥ దేహమేనేననెడి అజ్ఞానమును విడిచి, ప్రత్యగాత్మ పరబ్రహ్మమే నేను అనినిశ్చయించుకొని, నేనుస్త్రీని నేను పురుషుడను నేను కులగోత్రములుగలవాడను అనెడి సకల భ్రాంతులను నాశముచేసి సకలముమఱచి కేవల చిన్మాత్రుడుగా మౌనముగా ఊరకుండుము. ॥ ౨॥

శ్రుతి॥ హృదయంనిర్మలం-కృత్వా-చింతయిత్వా-హ్యనామయం।అహమేవ-పరంసర్వమితి-పశ్యేత్పరం-సుఖం॥ పైంగలోపని.

తాత్ప॥ హృదయము నిర్మలముగా జేసుకొని, శుద్ధనిర్గుణ నిర్దోష పరబ్రహ్మామే నేననియు, నేనే సర్వమనియు, అఖండదృష్టితో మౌనముగా ఊరకుండుటే పరమసుఖమనుచు దెలియుము.

శ్రుతి॥ స్వరూపాను-సంధానవ్యతిరిక్త-అన్యశాస్త్రాభ్యాసై-రుష్ట్రకుంకుమ-భారవత్-వ్యర్థతా॥ సన్న్యాసోపనిషత్.

తాత్ప॥ తానేబ్రహ్మామని తెలిసి స్వస్వరూపాను సంధానముచేయుచు ఆనందించుటనుమాని, వేదశాస్త్రపురాణేతిహాసములు చదువుచు కాలమును వ్యర్థపుచ్చువాడు కుంకుమపువ్వును మోసెడి గాడిదెకు సమానుడగుచున్నాడు.

శ్రుతి॥ తస్మాత్సర్వం-పరిత్యజ్య-అతత్వనిష్ఠో-భవానఘ॥ తురీయాతీతావధూతోపనిషత్.

తాత్ప॥ ఆంజనేయా సంకల్పములన్నియు విడిచి సకలముమఱచి కేవలచిన్మాత్ర సాక్షిగానుండుము.

శ్రుతి॥ వాసనాస్త్వం-పరిత్యజ్య-అంతశ్శాంత-సమస్తేహా-భవ-చిన్మాత్రివాసనః। తామప్యన్తః-పరిత్యజ్య-మనోబుద్ధి-సమానతాం-శేషస్థిర-సమాధానో-మయిత్వం-భవమారుతే। అశబ్దమస్పర్శ-మిత్యాది॥ ముక్తికోపనిషత్.

తాత్ప॥ ఆంజనేయా వాసనాత్రయమును విడిచిపెట్టుము, మోక్షమునందలి యిచ్ఛకూడా విడిచిపెట్టుము. జగత్తుసర్వము అనిత్యమనియు పరబ్రహ్మామే సత్యమని బ్రహ్మామును ధ్యానించుము. తర్వాత ఆ ధ్యానమున్నూ విడిచిపెట్టి మనోబుద్ధులు రెంటివిన్ని చంచలములేక సమానముగా స్థిరముగానిల్పి నామరూపక్రియాశూన్యమైన బట్టబయలగు పరబ్రహ్మామే నేనని సకలతలంపులు మఱచి తన్మయముగా కేవల మౌనముగా ఊరకుండుము.

మా యా ల క్ష ణ ము.

(శ్రుతి॥ ఆదిమధ్యావసానేషు-యామా-సామాయా) ఆదిమధ్యాంతములందు ఎదిలేనిదో అదే మాయ అనబడును. ఎట్లనగా (శ్రుతి॥ సదేవ-సౌమ్య-ఇదమగ్ర ఆసీత్, బ్రహ్మణో-రవ్యక్తః) అనునట్లు ప్రపంచ సృష్టికిమునుపు, ఆదిలో బ్రహ్మమొక్కటేయుండెను, అప్పుడు మాయ లేదుగాన, ఆదిలో మాయలేదని అభిప్రాయము. ఐతే సృష్టిలో ఇప్పుడు మధ్యలో ఉన్నట్లు కనబడుచున్నది. ఇట్లు కనబడుట రజ్జుసర్పమువలె భ్రాంతిమాత్రమేగాని సత్యముగాదుగాన, మధ్యలో ఇప్పట్లో కూడా లేదనియే అభిప్రాయము. మరల బ్రహ్మనిష్ఠయందును, అంత్యమునందును, అనగా ప్రళయమునందును గొడ్రాలుబిడ్డవలె భ్రాంత్రిగా కనబడక శూన్యమైపోవుచున్నదిగాన అంత్యములోనున్న మాయలేదనియె అభిప్రాయము. (మాయామయ-మిదమఖిలం-జగత్) ఈ జగత్తు మాయాభ్రాంతివల్లనేతోచుచున్నది. (జాయతే-గచ్ఛతీతి-జగత్) ఇంద్రిజాలమువలె నానావిధ నామరూపములతో తోచి మరల తోచక అసత్యముగాబోవునదే జగత్తు అనబడునుగాన, (శ్రుతి॥ ఇదంప్రపంచం-నాస్త్యేవ-నోత్పన్నం-నోశ్థితం । మాయాకార్యాదికం-నాస్తి-మాయానాస్తి-భయంనహి । వంధ్యాకుమార-వచనే-భీతిశ్చేత్-అస్తివ్విదం-జగత్) అనెడు మహావాక్య రత్నావళిలోని శ్రుతినీతిగా ఈ ప్రపంచము నీకంటెఅన్యముగాలేదు. ఈప్రపంచము పుట్టనేలేదు, ఇంద్రజాలమునందు దోచునట్టి వస్తువులు ఎట్లు అసత్యములో అట్లు మాయయు ఈ మాయవలన దోచిన నామరూప జగత్తున్ను అసత్యములే. గొడ్రాలిబిడ్డ మనలను చంపవచ్చుచున్నాడను మాట నిజముగానుండినయెడల, మాయయు మాయాకార్యమగు జగత్తున్ను కలదని చెప్పవచ్చును. కాబట్టి మాయయు మాయాకార్యమగు జగత్తున్ను అసత్యములే, భ్రాంతివల్లనే జగత్తుతోచుచుండును, భ్రాంతిలేకుండినయెడల జగత్తు లేనేలేదు. నీవు భ్రాంతిపత

షుము, నీవే బ్రహ్మము నీవు ఒక్కడవే యున్నావు గాని నీకన్యము గా ఏదియు లేదని నిర్ణయముగానుందుము. (శ్లో॥ ఏతస్మాత్కి-మి-వేంద్రజాల-మపరం । యద్గర్భవాసే-స్థితం । రేతశ్చేతతి-హస్తమస్తక-పదప్రో ద్భూత-నానాంకురం । పర్యాయేణ-శిశుత్వ-యౌవన-జరా-వేషైరనేకై ర్వృతం । పశ్యత్యత్తి-శృణోతి-జిఘ్రతి-యథాగచ్ఛత్తథా-గచ్ఛతి ॥) ఆంజనేయా మాయావిచిత్రము ఏమని చెప్పవచ్చును. పురుషుని గర్భ మునుండి జడమగు శుక్లము స్త్రీగర్భమునందు శోణితముతోడగలిసి పిం డరూపమై తర్వాత కాళ్లుచేతులు శిరస్సు కన్నులు ముక్కు చెవులు మొదలగు అవయములతోడ స్థూలశరీరముగానగుచు జీవత్వముంబొంది తల్లిగర్భమునుండి శిశువుగాబుట్టి నానాటఃబాల్యయౌవన కౌమార వార్థక్యాది వయోవికారంబులంజెందుచు ఒకటినిఒకటి చూచుచు తినుచు వినుచు వాసనచూచుచు నవ్వుచు ఏడ్చుచు ఆట్లాడుచు మా ట్లాడుచు ఇట్లు వింతవింతలుగా అనేకకార్యములు చేయుచు మరల అకస్మాత్తుగా ఉన్నట్లుండి ఎట్లువచ్చినదోఅట్లు చెప్పకపారిపోవుచు న్నది. అహా జీవములేనట్టి జడపదార్థమగు శుక్లమేగదా ఇట్లు వింతలు వింతలుగా నామరూపములతో తోచి మరల నామరూపములేమియు తోచక శూన్యముగాబోవుచున్నది. ఇంతకంటెను గొప్ప ఇంద్రజాల విద్య వేరేలేదు. ఇంద్రజాలముపంటి ఈమాయా భ్రాంతి వల్లనే జగ త్తుతోచుచున్నదిగాని, భ్రాంతిలేనివారికి జగత్తు లేనేలేదు సుమా! (శ్రుతి॥ నాసదాసీత్-నోసదాసీత్-తదానీం-తమఆసీత్ ॥) అనునట్లు ఈమాయ రజ్జుసర్పమురీతిగా సత్తుగాక అసత్తుగాక(అనిర్వచనీయమై) అనగా ఇట్టిదట్టిదని చెప్పరానిదిగానున్నది. ఎట్లనగా దూరమునం దుండు త్రాడు,సర్పముగా కనబడుచుండును, సమీపమునందుజేరి పరి క్షించిచూచినయెడల అది సర్పముగా కనబడదుగాన, దాని సత్తని చె ప్పరాదు. ఐతే అసత్తని చెప్పదామంటె గొడ్రాలిబిడ్డవలె భ్రాంతి గా కనబడకనేయుండవలయును. అట్లులేదు. దూరముగానుండి చూ

చిన సర్పముగానే కనబడుచున్నదిగాన దాని అసత్తని చెప్పరాదు. పోతే సదసత్తని చెప్పదామంటె (సత్తనగా-ఉన్నదనియు,అసత్తనగా లేదనియు, అర్థము) ఈసదసత్తులు రెండున్ను ఒకటికొకటి విరోధ లక్షణములుగానున్నది. ఒకవస్తువునకే ఇట్లు సదసత్తు లక్షణములు రెండున్ను ఉండజాలదుగాన త్రాటియందుతోచిన సర్పమును సదసత్తని చెప్పరాదు. మొదట త్రాడు, సర్పముగా, సత్తుగా కనబడుచుండును. పరీక్షించిచూచినవెనుక అసత్తుగా కనబడకపోవును. ఇట్లు ఎది సదసత్తుగానుండునో అది వాస్తవముగా అసత్తే అగును, మరియు సత్తుగాక అసత్తుగాకనుండువస్తువును (అనిర్వచనీయము) అని అనగా ఇట్టిదట్టిదని చెప్పరానిదనియు, భ్రాంతిరూపకమైనదనియు, చెప్పబడును. రజ్జుసర్పభ్రాంతిరీతిగా బ్రహ్మమునందు మాయయు దానికార్యమగు జగత్తున్ను ఉన్నట్లుతోచుట భ్రాంతిమాత్రమేగాని (శ్రుతి॥ బ్రహ్మమాత్ర-మసన్నహి, నేహనానాస్తి-కించన, అతోన్యత్-సకలం-మృషా, జ్ఞాతే-ద్వైతం-నవిద్యతే,॥) ఇత్యాది శ్రుతులురీతిగా బ్రహ్మమొక్కటే యున్నదిగాని సత్యముగా మాయలేనేలేదు, మాయాకార్యమగు జగత్తున్నులేదు. ఇట్లు భ్రాంతిరూపకమైన అసత్తగు మాయయున్నదని చెప్పుటవలన (ఏకమేవాద్వితీయం-బ్రహ్మ) అనునట్లు సత్యమగు బ్రహ్మమొక్కటే దానికిరెండవదిలేదని చెప్పు అద్వైతవాక్యమునకు హానిరాజాలదు. ద్వైతము కలుగజాలదుసుమా. పోతేనానా విధరూపనామ క్రియలతోడ ప్రత్యక్షముగా కన్నులకు జగత్తు కనబడుచున్నదే ఎట్లులేదనవచ్చును అని సందేహించినయెడల, జగత్తు మిథ్యయనుటకుగాను రజ్జుసర్పదృష్టాంతమేగాని, అట్లు మిథ్యఅని యెరిగియు (అసత్-మృగతృష్ణవత్, గంధర్వనగరం-యథా) అనునట్లు ఎండమావులరీతిగా కనబడుచుండును. పోతే ఎండమావులందు తోచెడు జలమును ఎవరున్ను త్రాగినదిలేదు, దప్పితీరినట్లున్ను అనుభవములేదు గాని,/ ఈజగత్తునందు జలముత్రాగి దాహముతీరినట్లు అనుభవమున్న

దిగాన ఈజగత్తును ఎండమావులవలె ఎట్లు చెప్పవచ్చునని సందేహిం చినయెడల, స్వప్నమునందు దోచినవస్తువులు అనుభవించినను జాగ్ర తావస్థయందు ఆవస్తువులున్ను దానిఅనుభవమున్ను అసత్యములే అగు నట్లు జాగ్రతావస్థయందలి జగత్తున్ను దానిఅనుభవమున్ను స్వప్నా వస్థయందు కనబడక అసత్యములే అగుచున్నది. ఇట్లు ఒక అవస్థయం దలి జగత్తున్ను దానిఅనుభవమున్ను మరియొక్క అవస్థయందు తోచు టలేదు. మరియు ఈజాగ్రత స్వప్నములందు దోచు జగత్తులున్ను దాని అనుభవములున్ను నిద్రయందు బొత్తిగా తోచుటలేదుగాన, జగత్తు అసత్యమే. బ్రహ్మమొక్కటె సత్యము. జగత్ పుట్టనేలేదు. (మాయామాత్ర-మిదంద్వైతం, అద్వైతం-పరమార్థతః॥) అనెడు మాండూక్యోపనిషద్రీతిగా మాయాభ్రాంతివల్లనే జగము తోచుచున్నదేగాని, సత్యముగా జగత్ లేనేలేదు సుమా.

ప రి పూ ర్ణ బో ధ.

శ్రుతి॥ బ్రహ్మైవేద-మమృతం-పురస్తాత్ । పశ్చాద్బ్రహ్మ-దక్షిణత
శ్చోత్తరేణ । అధశ్చోర్ధ్వంచ-ప్రసృతం-బ్రహ్మైవేదం-వి
శ్వమిదం-వరిష్ఠం॥ ముండకోపనిషత్.

తాత్ప॥ ఆంజనేయా సర్వము బ్రహ్మమేగాని వేరే ఏమిలేదు. ముందు వెనుక కుడిప్రక్కన ఎడమప్రక్కన క్రింద మీద సకలదిక్కులందును సర్వపరిపూర్ణమగు పరబ్రహ్మము ఒక్కటేయున్నదేగాని వేరేఏమిలేదు. భ్రాంతిరూపకమైన ఈజగత్ లేనేలేదు. ఆపరబ్రహ్మమే నీవని తెలిసికొమ్ము. (శ్రుతి॥ దేహఇతి-శంకావతో-జడాజ్ఞ-సమాధాతుం-బాహ్యదృష్ట్యా-ప్రారబ్ధం-వదతి- శ్రుతిః । నతు-దేహాది-సత్యత్వ-బోధనాయ-విపశ్చితాం॥ అనుశ్రుతిరీతిగా దేహాభిమానము గలవానికే ప్రారబ్ధముకలదుగాని దేహాదిప్రపంచము లేదన్నవారికి ప్రారబ్ధములేదు.

శ్రుతి॥ పూర్ణ-మదః-పూర్ణమిదం-పూర్ణాత్పూర్ణ-ముదచ్యతే । పూర్ణ

స్యపూర్ణమాదాయ-పూర్ణమేవావశిష్యతే॥ బృహదారణ్యా.

తాత్ప॥ అక్కడ ఇక్కడ ఎక్కడన్ను పరిపూర్ణమే. లోకమున చంద్రుడు సూర్యుడు మొదలగునవి ఏదేది పరిపూర్ణమని చెప్పబడుచున్నదో దానికన్నిటికంటె ఈపరిపూర్ణమే శ్రేష్ఠమైనది. లోకములో ఎది ఎది పూర్ణవస్తువులో వానియందంతట ఈసర్వపరిపూర్ణబ్రహ్మమే నిండియున్నది. ఆబ్రహ్మమే నీవని భావింపుము. (యద్దృశ్యం-తన్నశ్యం) నీకంటికి కనబడువస్తువులన్నియు రూపులేక నశించిపోవునట్టివే. (దృశ్యం-సర్వమనాత్మేతి, దృగేవ-పరమాత్మా-తథా) నీకంటికి కనుబడు వస్తువులన్నియు జడములుగాను అనాత్మగాను అసత్యములగుచున్నవి, ఇన్నిటిని ఎరుగుచుండెడి సర్వసాక్షియగునీవు ఒక్కడే సత్యముగా నాశములేని పరబ్రహ్మము. నీకంటె వేరుగా ఏమిన్నిలేదు. నీవే సర్వపరిపూర్ణబ్రహ్మము అని ఎఱిగి నీలోనిన్ను జూచి ఆనందింపుము. అని శ్రీరామచంద్రుడు బోధింపగా ఆంజనేయుండు పరమానందంబునుం బొంది స్వానుభవానందములోమునిగి, కొంతసేపటికి ప్రపంచదృష్టికలిగి, శ్రీరాములవారితో తన స్వానుభవము ఇట్టిదని చెప్పుచున్నాడు.

స్వానుభవానందము.

శ్రుతి॥ క్వగతం-కేనవానీతం-కుత్రలీనమిదంజగత్ । అధునైవ-మయాదృష్టం-నాస్తికిం-మహదద్భుతం । కింహేయం-కిము పాదేయం-కిమన్యత్-కింవిలక్షణం ।అఖండానంద-పీయూష-పూర్ణబ్రహ్మ-మహార్ణవే । నకించిదత్ర-పశ్యామి-నశ్రుణోమి-ననే ద్మ్యహం । స్వాత్మనైవ-సదానంద-రూపేణాస్మి-స్వలక్షణః । అసంగోహ-మసంగోహ-మలింగోహ-మహం హరిః। ప్రశాంతోహ-మనంతోహం-పరిపూర్ణ-శ్చిరంతనః। అకర్తాహ-మభోక్తాహ-మవికారోహ-మవ్యయః। శుద్ధ-బోధస్వరూపోహం-కేవలోహం-సదాశివః॥ అధ్యాత్మోపనిష.

తాత్ప॥ ఈకనబడుచుండెడి నామరూపజగత్ సృష్టికిమునుపు ఎక్కడపోయియుండెను, ఇప్పుడుఎట్లువచ్చెను, మరల ప్రళయమున

ఎక్కడలయించును, అనగా సృష్టికిముసుపు బ్రహ్మమొక్కటే యుండె
నుగాని జగత్ లేదనియు ఇప్పట్లో భ్రాంతివల్లనే ఉన్నట్లుతోచుచు
న్నదనియు ...ము. ఇప్పుడే ఈజాగ్రతావస్థయందే కనబడు
చున్న ...గాని ...ద్వైత... బా త్తిగాతోచుటలేదు. అహో ఇదిమి
క్కిలి ఆశ్చర్యము ఇంతకన్న ...దు ఆశ్చర్యమేమియునులేదు. ఇట్లు
కనబడుట మాయాభ్రాంతివల్లనే. ...స్నే భ్రాంతిరూపముగానున్నది.
భ్రాంతిలేదన్న ... ...తో ... తాపత్రయపూర్ణబ్రహ్మమే. గనుక
ఎది ...హేయము, ఎదిఅన్యము, ఎది...క్షణము, ఎదివిధి ఎదినిషేధము,
ఎదిశుద్ధము, ఎది అశుద్ధము, ఇవి...యు హెూక్కడగెూ, అసత్యమే.
పరిపూర్ణబ్రహ్మానందభరితుడ... నాకంటె ఉన్యముగా ఎదిన్ని వినుట
లేదు, ..., నేను ఎదిన్ని గురుటలేదు, పరిపూర్ణబ్ర
హ్మమగు నాయందే నేను ఆనందించుచున్నాను. సత్యముగా జగత్తు లేదు

(శ్రుతి॥ ఉభే-విద్వాహ-పుణ్యపాపే విధూయ నిరంజనః । పరమం
సామ్యముపైతి॥) అనునట్లు నాకంటె అన్యముగా ఏదిన్ని లేదు, నాకు
విధినిషేధములులేవు, నాకుపుణ్యమెక్కడిది పాపమెక్కడిది అనగా
సత్యముగా మనోవాక్కాయములనైకి త్రికరణశుద్ధిగా నేనుపుణ్యపాప
ములు చేయుటలేదని అభిప్రాయము. నేనుఅసంగుడను నేనుఅసంగుం
డను నేనుగుణములేనివాడను నేను స్త్రీనిగాను పురుషుడనుగాను నపుం
సకుడనుగాను,నాకుదేహమేలేదు, నేను అశరీరుడను అచలుడను, నేనే
శాంతిని, నేను ప్రశాంతుడను, నేనుఅంతములేనివాడను, నేనేపరిపూర్ణ
పరబ్రహ్మము. నేను అకర్తను అభోక్తను అనగా, నేనుఏకార్యములు
చేయుటలేదు, ఏదిన్ని అనుభవించుటలేదు. నేను చావుపుట్టుకలు లేని
వాడను నేను నాశములేనివాడను నేను శుద్ధబోధస్వరూపుడను నేను
కేవలాత్ముండను నేను నిత్యమంగళస్వరూపుడను అని భావము.

శ్రీరామార్పణమస్తు. ఉపనిషత్సార రత్నావళి సంపూర్ణము.